హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక
ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్




www.peoplesnews.in తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 220 సోమవారం, ఏప్రిల్ 21, 2025 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad



# హైదరాబాద్‌లో ఎకో టౌన్

**● జపాన్ సంస్థలతో తెలంగాణ ఒప్పందం ● ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి**

హైదరాబాద్,ఏప్రిల్ 20:జపాన్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం పర్యావరణహిత కిటాక్యూషు నగరాన్ని సంద ర్శించింది. హైదరాబాద్‌లో ఎకో టౌన్ ఏర్పాటుకు జపా న్‌కు చెందిన ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. ఇందులో భాగంగా పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణ, రీసైక్లింగ్ రంగాల్లో భాగస్వామ్యం పంచుకుంటుంది.కిటాక్యూషు సిటీ మేయర్ కజుహిసా టేకుచితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో పాటు అధికారులు భేటీ అయ్యారు. పర్యావరణ అనుకూల సాంకేతికతలు, పరిశుభ్రమైన నగర మోడల్స్, నదుల పునరుజ్జీవన విధానాలపై చర్చలు జరిపారు.ఈ సందర్భంగా ఈఎక్స్‌రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, పీ9 ఎల్ఎల్పీ , నిప్పాన్ స్టీల్ ఇంజినీరింగ్, న్యూ కెమికల్ ట్రేడింగ్, అమితా హెూల్డింగ్స్ సంస్థలతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సమక్షంలో లెటర్స్ ఆఫ్ ఇంటెంట్ పై రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, కంపెనీల ప్రతినిధులు సంతకాలు చేశారు. కిటాక్యూషు మాదిరిగా హైదరాబాద్‌ను శుభ్రమైన, సుస్థిర నగరంగా తీర్చిదిద్దే దిశగా ఈ ఒప్పందాలు జరిగాయి. ఒకప్పుడు వివరాలు 2లో

## చంద్ర బాబుకు మోడీ,రేవంత్,జగన్ శుభాకాంక్షలు



హైదరాబాద్,ఏప్రిల్ 20:టిడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆదివారం నాటికి 75వ సంవత్సరంలోకి అడుగుపెట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, విభజిత రాష్ట్రానికి సీఎంగా ఆయన పని చేశారు.ప్రస్తుతం నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రజలకు సేవలు అందిస్తున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు సందర్భంగా రాజకీయ ప్రముఖులు, సినీ నటులు, అధికారులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్నారు. చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు తనకు మంచి స్నేహితుడని భవిష్యత్ రంగాలపై దృష్టి సారించి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చంద్రబాబు చేస్తున్న కృషి ప్రశంసనీయమంటూ ఎక్స్‌లో మోదీ పోస్ట్ చేశారు. రేవంత్ రెడ్డి.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, మాజీ సీఎం జగన్, మంత్రులు, టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## సీఎంకు రేవంత్‌కు రైతు గోడు పట్టదా? : బండి సంజయ్



/పెద్దపల్లి,ఏప్రిల్ 20: రాష్ట్రంలో రైతులంతా అల్లాడుతుంటే సీఎం రేవంత్ రెడ్డి జపాన్ పర్యటన పేరుతో విదేశాలకు వెళ్లడమే ంటని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. ఆదివారం పెద్దపల్లిలోని ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ అకాల వర్షాలు కారణంగా నష్టపోయినరైతులను ఆదుకోవాలని మంత్రులకైనా ఆదేశాలివ్వాలని సూచించారు. వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా దారుస్సలాంలో జరిగిన బహిరంగ సభ ముమ్మాటికీ కాంగ్రెస్ స్పాన్సర్డ్ కార్యక్రమమేనన్నారు. వక్ఫ్ ఆస్తులను దోచుకున్న బడా చోర్లంతా కలిసి మీటింగ్లో పాల్గొని బీజేపీపై విషం చిమ్ముతున్నారని, మజ్లిస్ నేతలు విష సర్పాల కంటే డేంజర్ అన్నారు. ముస్లిం ఓట్లను దండుకుని ముస్లింలను ఆదుకోకుండా వక్ఫ్ ఆస్తులను దోచుకుతిం టున్నారని మండిపడుతున్నారు.అది కాంగ్రెస్ సౌజన్యంతో జరిగిన సమావేశందారుస్సలాంలో వివరాలు 2లో



## హిందువులకు ఒకే ఆలయం, ఒకే బావి ఉండాలి: మోహన్ భగవత్

/అలీఘఢ్, ఏప్రిల్ 20: దేశంలోని హిందువులకు ఒకే ఆలయం , ఒకే బావి ఉండాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్ ) అధినేత మోహన్ భగవత్ పిలుపు నిచ్చారు. హిందువులంతా కలిసికట్టుగా ఉండాలి. మతపం మైన సామరస్యాన్ని పెంపొందింపచేయాలని వివరాలు 2లో

## ఆర్టీసీలో త్వరలోనే 3038 ఉద్యోగాలకు నోటిఫికేషన్ !



/హైదరాబాద్,ఏప్రిల్ 20: తెలంగాణ లోని నిరుద్యోగులకు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుభవార్త అందించారు. టీజీఎస్ఆర్టీసీలో ఖాళీలను త్వరలో భర్తీ చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీలో 3038 ఉద్యోగాల భర్తీకి ఇప్పటికే ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని త్వరలోనే వివరాలు 2లో



2లో.


## నా ప్రయాణంలో తోడుగా నిలిచినందుకు కృతజ్ఞతలు

## దొతమిళనాడుపై హిందీని 'రుద్దడమే' త్రిభాషా విధానం, నీట్ లక్ష్యం

- ఉదయనిధి స్టాలిన్ ఆరోపణ



2లో.




## ఆదివాసుల అభివృద్ధి పునరంకింతం అయిన ప్రజా ప్రభుత్వం మాది : సీతక్క

ఆదిలాబాద్,ఏప్రిల్ 20: జల్, జంగల్, జమీన్ నినాదంతో తమ ప్రభుత్వం ఆదివాసుల అభివృద్ధికి పాటుపడుతుందని, పోలీస్ కాల్పుల్లో మృతి చెందిన కుటుంబాలను ఆదుకునే బాధ్యత తమపై ఉందని పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క) అన్నారు. 44 ఏళ్ల కింద ట ఇంద్రవెల్లి కాల్పుల్లో మృతి చెందిన



గిరిజనులను స్మరించేందుకు వివరాలు 2లో

## బిసి రిజర్వేషన్ బిల్లుపై కేంద్రం తక్షణమే స్పందించాలి

- బత్తుల సిద్దేశ్వర్‌కు ప్రాణ హాని జరిగితే కేంద్రమే బాధ్యత వహించాలి
- బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్



/హైదరాబాద్,ఏప్రిల్ 20:బిసిలకు విద్యా, ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్ లను 42 శాతానికి పెంచుతూ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్లో చేర్చి బిసి రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. వివరాలు 2లో

## హిందువులకు ఒకే ఆలయం, ఒకే బావి ఉండాలి: మోహన్ భగవత్

(మొదటి పేజీ తరువాయి)

ఆయన కోరారు. అంతా కలిసి ఒకే గుడికి వెళ్లాలి. ఒకే జలాశయానికి వెళ్లి మంచినీరు తీసుకోవాలని, అప్పుడే వారి మధ్య ఉండాల్సిన సోదర బంధం ఇనుమడిస్తుందని తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లోని అలీఘఢ్‌లో ఆయన ఐదు రోజుల పర్యటనకు ఆదివారం వచ్చారు. ఐక్యతకు ప్రతీక దేవుడు, జలం, మరణానంతర అంత్యక్రియలు ఇవన్నీ కూడా సామూహికంగా జరగాల్సి ఉంది.హిందూ సమాజానికి విలువలు, సంస్కారం కీలకం, సాంప్రదాయం, సాంస్కృతిక విలువుల , నైతిక సూత్రాల మూలాలు ఉన్న సామాజిక వ్యవస్థ నిర్మాణంలో అంతా పాలుపం చుకోవల్సి ఉంటుందని స్పష్టం చేశారు. స్వయం సేవకులను ఉద్దేశించి ఆయన భావోద్వేగంతో మాట్లాడారు. సమైక్యత , సామరస్య మూల సిద్ధాంతాలను ఇంటిలోనూ బయట ఎప్పటి కప్పుడు తమ సందేశం వెలువరిస్తూ ఉండాలి, ఆచరిస్తూ ఉండా లని కోరారు. సమాజానికి నిర్మాణాత్మక శక్తిగా స్వయం సేవక్‌ల బృందం ఉంటుందని తెలిపారు. పండుగలు వస్తే సామూహికత ఉట్టిపడాల్సి ఉంటుంది. జాతీయవాదం, సామాజిక సహజీవన లక్షణాలు అణువణువునా ద్యోతకం కావల్సి ఉందని చెప్పారు.

## బిసి రిజర్వేషన్ బిల్లుపై కేంద్రం తక్షణమే స్పందించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఇదే ప్రధాన డిమాండ్ తో బిసి హిందూ మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్ గత 20 రోజులుగా ఢిల్లీలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారని, తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఆయనతో చర్చించి దీక్షను విరమింప చేయాలని జాజుల కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ఆమోదించిన బిల్లును, రాష్ట్ర గవర్నర్ కూడా ఆమోదించి రాష్ట్రపతికి పంపించి వారం రోజులు గడుస్తోందని ఈ బిల్లుపై ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమని ఆయనన్నారు.రాష్ట్ర అసెంబ్లీలో చేసిన బిల్లుకు రాష్ట్ర బిజెపి మద్దతు తెలిపిందని, కాని కేంద్ర బిజెపి మాత్రం రాష్ట్ర బిజెపి నిర్ణయానికి విరుద్ధంగా బిసి బిల్లును ఆమోదించకపోవడంలో అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. బిజెపి పార్టీ ఒకే పార్టీ ఒకే విధానం ఉన్నట్లయితే ఇప్పటికైనా స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. బిసి ఉద్యమకారుడు, బిసిల డిమాండ్ల సాధన కోసం గత 20 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నా కనీసం నిరాహార దీక్ష చేస్తున్న నాయకులతో చర్చించకపోవడం అత్యంత బాధాకరమన్నారు . ఇప్పటికే నిరాహార దీక్ష చేస్తున్న బత్తుల సిద్దేశ్వర ఆరోగ్యం క్షీణించిందని, తక్షణమే కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు సిద్దేశ్వర తో మాట్లాడి దీక్ష విరమింప చేసేలా చర్యలు తీసుకోవాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ కోరారు.బత్తుల సిద్దేశ్వర ఆరోగ్యం రోజురోజుకు క్షీణిస్తుందని, ఈ దశలో కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే ఆయనకు ప్రాణ అని కలిగే ప్రమాదం ఉందని శ్రీనివాస్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. బిసి ఉద్యమకారుని ప్రాణాలకు హాని జరిగితే కేంద్ర ప్రభుత్వం రాజకీయంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. రెండు రోజుల్లోనే సిద్దేశ్వరకు మద్దతుగా హైదరాబాదులో అఖిలపక్ష పార్టీలు, బిసి సంఘాలు, కుల సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి దేశవ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుడుతామని జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు.

## తమిళనాడుపై హిందీని 'రుద్దడమే' త్రిభాషా విధానం, నీట్ లక్ష్యం

### - ఉదయనిధి స్టాలిన్ ఆరోపణ



చెన్నై,ఏప్రిల్ 20: కేంద్రంలో బిజెపి నాయకత్వంలోని ఎన్‌డిఎ త్రిభాషా విధానం, నీట్, కొత్త విద్యా విధానం (ఎన్‌ఇపి) అమలు చేయడం వెనుక అసలు ఉద్దేశం ఏదో విధంగా తమిళనాడుపై హిందీని 'రుద్దడమే' అని తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ ఆదివారం ఆరోపించారు. చెన్నైలోని నందనం ఆర్ట్ కళాశాలలో ఒక ఆడిటోరియంను ప్రారంభించిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన ఉదయనిధి కేంద్రం 'కుట్ర' పట్ల అప్రమత్తంగా ఉండవలసిందని వారిని కోరారు. నీట్, త్రిభాషా విధానం ద్వారా తమిళనాడులోని విద్యా వ్యవస్థకు ముప్పు కలిగిస్తున్నందుకు కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన నిశితంగా విమర్శించారు.'విద్యపై కేంద్రం కుట్రలు, అది కలిగిస్తున్న ముప్పులను మీరు అర్థం చేసుకోవాలి. మీ వైఖరిపై మీరు

## హైదరాబాద్‌లో ఎకో టౌన్

(మొదటి పేజీ తరువాయి)

పారిశ్రా మిక కాలుష్యంతో ఇబ్బందులు పడ్డ కిటాక్యూషు నగరం ఇప్పుడు ప్రపంచంలోని పరిశుభ్రమైన నగరాల్లో ఒకటిగా ఎలా మారిందో మేయర్ టేకుచి వివరిం చారు. తమ అనుభవాలు, పర్యావరణ పరిరక్షణకు చేపట్టిన ఆవిష్కరణలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలంగాణతో పంచుకునేందుకు ఆసక్తి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, సుస్థిరత ఇకపై ఐచ్ఛికం కాదు అవసరం అని అభిప్రాయపడ్డారు. ఉపాధి కల్పన, అభివృద్ధి, సంపద సృష్టితో పాటు పర్యావరణ పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. హైదరాబాద్‌లో ఎకో టౌన్ అభివృద్ధి చేయటం ద్వారా భవిష్యత్తు తరాలకు ఆహ్లాద కరమై పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించగలమనే విశ్వాసాన్ని వ్యక్తపరిచారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, పరిశ్రమల అభివృద్ధికి తెలంగాణ అత్యంత అనుకూలమైన రాష్ట్రంగా వృద్ధి చెందిందని అన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తితో పాటు తమ ప్రభుత్వం అందిస్తున్న పారదర్శక పాలన జపాన్ కంపెనీల పెట్టుబడులకు అనువైన వాతావరణాన్ని కల్పిస్తున్నాయని అన్నారు. హైదరాబాద్ కిటాక్యూషు రెండు నగరాల మధ్య విమాన ప్రయాణ ఏర్పాటు చేయాలనే అంశం ఈ సందర్భంగా చర్చకు వచ్చింది. హైదరాబాద్‌లో జపనీస్ భాషా పాఠశాల ఏర్పాటు చేసే ప్రతిపాదనను ముఖ్యమంత్రి ప్రస్తావించారు. జపాన్‌లో యువ శక్తి అవసరం ఎక్కువగా ఉందని, మన యువతకు జపనీస్ భాషపై నైపుణ్యం కలిగిస్తే, అంతర్జాతీయంగా వారికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని అన్నారు.ఈ పర్యటనలో భాగంగా తెలంగాణ ప్రతినిధి బృందం మురాసాకి పునరుజ్జీవన ప్రాజెక్టును సందర్శించింది. గతంలో కాలుష్య కాసారంగా ఉన్న ఈ నది, పరిశుభ్రమైన నదీతీరంగా మారిన తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు.

## సీఎంకు రేవంత్‌కు రైతు గోడు పట్టదా? : బండి సంజయ్

(మొదటి పేజీ తరువాయి)


శనివారం మజ్లిస్ ఏర్పాటు చేసిన బహిరంగ సభ ముమ్మాటికీ కాంగ్రెస్ పార్టీ సౌజన్యంతోనే జరిగిందని, వాటికి నిధులు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం సమకూర్చిందని బండి అన్నారు. అంబేద్కర్ పెట్టిన భిక్షవల్లే ప్రధాని కాగలిగానని నిండు పార్లమెంట్ లో ప్రకటించిన మహానేత నరేంద్రమోదీ అని, ఆయన ఆలోచనలను, ఆశయాలను సాధించేందుకు మోడీ నిరంతరం కృషి చేస్తున్న నాయకుడన్నారు.ఏటా లక్షా 25 వేల మంది దళితులను పారిశ్రామికవేత్తలుగా మారుస్తున్న నేత అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో దళిత, బడుగు, బలహీనవర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన గొప్ప పార్టీ బీజేపీ అని, అంబేద్కర్ పేరును ఉచ్ఛరించే అర్హత కూడా ఒవైసీకి లేదన్నారు.పది లక్షల కోట్ల వక్ఫ్ ఆస్తులను కొల్లగొట్టారు!దేశంలో ఎనిమిది లక్షల ఎకరాలకు పైగా వక్ఫ్ ఆస్తులున్నాయని, వీటి విలువ 10 లక్షల కోట్ల రూపాయలకు పైమాటే అని, వీటిని సగానికిపైగా వక్ఫ్ బోర్డు ముసుగులో కొల్లగొట్టారని సంజయ్‌కుమార్ ఆరోపించారు.ఒక్క తమిళనాడులోనే రూ.2 వేల కోట్ల విలువైన వక్ఫ్ ఆస్తులను ఆక్రమించుకున్నారన్నారు. తెలంగాణలో 77 వేల ఎకరాల వక్ఫ్ లాండ్స్ ఉంటే అందులో 80 శాతం భూములు ఈ దొంగలే స్వాధీనం చేసుకున్నారన్నారు. ఒవైసీ కుటుంబంతోపాటు మజ్లిస్ నాయకులు, సోకాల్డ్ వక్ఫ్ బోర్డు సభ్యులంతా వక్ఫ్ ఆస్తులను దోచుకుని ఆసుపత్రులు, విద్యా సంస్థలు, వ్యాపార సంస్థలు నిర్మించి కోట్ల రూపాయల వ్యాపారం చేస్తోంది నిజం కాదా అని ప్రశ్నించారు.ఈ 77వేల ఎకరాల్లో ఒక్క గజం అయినా పేద ముస్లింలకు ఇవ్వలేదని, వక్ఫ్ ఆస్తులపై వచ్చే ఆదాయంలో ఒక్క రూపాయి అయినా పేద ముస్లింలకు ఖర్చు చేయడం లేదన్నారు. ఐదు లక్షల కోట్ల రూపాయల విలువైన వక్ఫ్ ఆస్తుల్లో పేద ముస్లింలకు కేటాయించిందెంత అని, ఆ ఆస్తులపై వచ్చే ఆదాయంలో వాళ్ల కోసం ఖర్చు చేసిందెంత లెక్కలు చెప్పాలని నిలదీశారు. హైడ్రాను ఏర్పాటు చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వక్ఫ్ ఆస్తులపై విచారణ జరిపించే దమ్ముందా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ వెంకటేష్ నేత, మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల రామకృష్ణారెడ్డి, రామచంద్రారెడ్డి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణకు దశ, దిశ.. గులాబీ జెండానే : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

చేయలేకపోయిందని విమర్శించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోలేక కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందన్నారు. ఓఆర్ఆర్ లోపల.. ఆ రెండు పార్టీలను నమ్మలేదుకాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఎన్ని కథలు చెప్పినా ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రజలు వారి మాటలను నమ్మలేదని కేటీఆర్ అన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఓఆర్ఆర్‌లో కాంగ్రెస్ కు ఒక్క సీటు రాలేదని గోషామహల్‌లో మన అభ్యర్థి ఆగమాగం చేయడంతోనే అక్కడ బీజేపీ గెలిచిందన్నారు. తెలంగాణకు బీజేపీ, కాంగ్రెస్ రెండూ శత్రువులేనన్నారు. గులాబీ జెండానే తెలంగాణకు గుండె ధైర్యం అన్నారు. చేవెళ్ల, రాజేంద్రనగర్‌లో తప్పకుండా ఉప ఎన్నికలు వస్తాయని అక్కడ కాంగ్రెస్‌కు దిమ్మతిరేగేలా పార్టీ గెలవాలన్నారు.పదకొండేళ్లుగా హిందూ, ముస్లిలను మతం పేరుతో విభజించడం తప్ప ప్రధాని మోదీ చేసిందేమి లేదన్నారు. తెలంగాణకు మోదీ చేసిందేమిటి?మోదీ ప్రభుత్వం తెలంగాణ సమాజానికి చేసిందేమిటి అని కేటీఆర్ ప్రశ్నించారు. మోదీ వచ్చాక తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వలేదన్నారు. ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదన్నారు. మోదీ, రేవంత్ నెగిటివ్ పాలిటిక్స్ తప్ప చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు.కాంగ్రెస్ ముఖ్యనేతలు రాహుల్, సోనియా గాంధీపై నేషనల్ హెరాల్డ్ కేసులు పెడితే ఇప్పటి వరకు రేవంత్ రెడ్డి మాట్లాడలేదని, ఇది రాబోయే రోజుల్లో బీజేపీ, కాంగ్రెస్ ఒకరినొకరు కాపాడుకునేందుకు సంకేతమా అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో దాదాగిరీ లేదు..కేసీఆర్ హయాంలోని పదేళ్లలో ఒక్క ప్లాట్, వెంచర్, బిల్డింగ్ వద్దకు వెళ్లి దాదాగిరీ చేసే దమ్మున్నోడు లేడని, కానీ కాంగ్రెస్ హాయంలో ఎవరికివారే దోచుకున్నంత దోచుకుంటున్నారని కేటీఆర్ ఆరోపించారు.ఈ ప్రభుత్వానికి అన్ని నెగిటివ్ పనులే తప్ప పాజిటివ్ పనులు లేవన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేసేందుకు డబ్బులు లేవని చెబుతున్న ప్రభుత్వం మూసీకి మాత్రం లక్షన్నర కోట్లా అని ప్రశ్నించారు. మూసీతో మురిసే రైతులు ఎంతమంది? దాంతో వచ్చే ఆయకట్టు ఎంతా అని ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళన వద్దనడం లేదని, సంక్షేమ పథకాలు నిధులు లేకుండా మూసీకి సోకులు ఎందుకు అని ప్రశ్నించారు.ఇందిరమ్మ ఇండ్లకు రెండు బడ్జెట్ లలో నిధులు ఇచ్చారు కానీ ఇప్పటి వరకు ఒక్క ఇటుక పెట్టలేదన్నారు. దేశ జనాభాలో మూడు శాతం కంటే తక్కువ ఉన్న తెలంగాణ రాష్ట్రం కేంద్రం ఇచ్చే 30ఉత్తమ పంచాయతీ అవార్డులు గెలుచుకుందన్నారు. కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమాన్ని రెండింటిని సమానంగా తీసుకువెళ్లారని గుర్తు చేశారు.

## నా ప్రయాణంలో తోడుగా నిలిచినందుకు కృతజ్ఞతలు



/హైదరాబాద్,ఏప్రిల్ 20:సీఎం చంద్రబాబు తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలు చూపిన అభిమానం, ఆప్యాయతతో మనసు ఉప్పొంగిందంటూ ట్వీట్ చేశారు."నా పుట్టినరోజున మీరు అందించిన శు భాకాంక్షలు, మీరు చూపించిన అభిమానం, ఆప్యాయ తతో నా మనసు ఉప్పొంగింది. ఇప్పటివరకు నా ప్రయాణంలో నాకు తోడుగా నిలిచినందుకు మీ అందరికీ కృతజ్ఞతలు.75 ఏళ్ల నా జీవన ప్రయాణంలో, 47 ఏళ్ల నా రాజకీయ ప్రస్థానంలో నాకు ఎల్లప్పుడూ తోడునీడగా ఉండి, నన్ను ముందుకు నడిపించిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. ప్రజాసేవ చేసేందుకు నాలుగోసారి ముఖ్యమంత్రిగా అవకాశమిచ్చిన తెలుగు ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఇది ఎవరికీ దక్కని అరుదైన గౌరవం అపురూప అవకాశం.మీ ఆదరాభిమానాలు, నాపై మీరు ఉంచిన నమ్మకం నాలో బాధ్యతను, నిబద్ధతను మరింత పెంచాయి. తెలుగు సమాజ పురోగతి కోసం అలుపులేకుండా పనిచేసేలా మీరంతా నాలో ఉత్సాహం నింపారు. మీ భవిష్యత్ కలలు, ఆకాంక్షలను సాకారం చేయాడానికి నిరంతరం కష్టపడి పనిచేస్తానని మాటిస్తు న్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధి కోసం, తెలుగు ప్రజల అభ్యున్నతి కోసం పునరంకితమవు తానని నా జన్మదినం రోజున వినమ్రంగా తెలియజేస్తున్నాను.స్వర్ణాంధ్ర-2047 విజన్ మీ అందరి ఆకాంక్షల సమాహారం. మీ మద్దతుతో, మీ సహకారంతో, సమిష్టి కృషితో ఆ కలను నిజం చేస్తాను. నా ప్రతీ అడుగు, నా ప్రతీ ఆలోచన, ప్రతీ కార్యక్రమం మీ ఉజ్వల భవిష్యత్తు కోసమే. అందరికీ అవకాశాలు కల్పించేలా, ప్రతి పౌరుడి భవిష్యత్తుకు భరోసా నిచ్చేలా పాలన అందిస్తాను.ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ ఆవిష్కరణలకు , అవకాశాలకు కేంద్రంగా మలచాలనేది నా తపన. 'థింక్ గ్లోబల్లీ-యాక్ట్ గ్లోబల్లీ' విధానంతో రాష్ట్రాన్ని నాలెడ్జ్ ఎకానమీగా తీర్చిదిద్దుకుందాం . ఈసారి తీసుకువచ్చిన 'పీ4'తో రాష్ట్రంలో పేద కుటుంబాలను స్వర్ణ కుటుంబాలుగా చేయాలనేది నా ప్రయత్నం. ప్రతి సంపన్న వ్యక్తి పేదవాడి శ్రేయస్సు కోసం పాటుపడాలి. వ్యక్తి శ్రేయస్సే సమాజ శ్రేయస్సుగా నేను విశ్వసిస్తాను. జనం మన బలం జనాభా సమర్థ నిర్వహణ ద్వారా సమగ్ర అభివృద్ధి సాధించవచ్చు.మనం కలిసికట్టుగా పనిచేస్తే మరిన్ని తిరుగులేని విజయాలు సాధించగలం. 2047 నాటికి ప్రపంచంలోనే శక్తివంతమైన జాతిగా తెలుగు జాతిని నిలపాలన్నదే నా అభిలాష, ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం తెలుగు ప్రజల రక్తంలోనే ఉంది. దేశభక్తి చాటేలా వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు చేయిచేయి కలుపుదాం. నాతో పాటు, అందరూ ఇందులో భాగస్వాములు

## ఆర్టీసీలో త్వరలోనే 3038 ఉద్యోగాలకు నోటిఫికేషన్ !

(మొదటి పేజీ తరువాయి)

నోటిఫికేషన్ వేసి సాధ్యమైనంత త్వరలోనే ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి చేస్తామని వెల్లడించారు. వీటిలో 2 వేల డ్రైవర్ పోస్టులు, 743 శ్రామిక్ ఉద్యోగాలతోపాటు పలు పోస్టులు ఉంటాయని వెల్లడించారు.మొత్తం 3038 ఉద్యోగాల్లో డ్రైవర్ -2000 శ్రామిక్ -743 డిప్యూటీ సూపరిండెంట్ (ట్రాఫిక్) - 84 డిప్యూటీ సూపరిండెంట్ (మెకానికల్) - 114 డిపో మేనేజర్/ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ - 25 అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ - 18 అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) - 23 సెక్షన్ ఆఫీసర్ ( సివిల్) -11 అకౌంట్ ఆఫీసర్స్ - 6 మెడికల్ ఆఫీసర్స్ జనరల్ - 7 మెడికల్ ఆఫీసర్స్ స్పెషలిస్ట్ - 7 ఇప్పటికే ప్రజా పాలన ప్రభుత్వం లో నిరుద్యోగులకు పెద్ద పీఠ వేస్తూ దాదాపు 60 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. ఇప్పుడు మరోసారి భారీస్థాయిలో ఉద్యోగాల నోటిఫికేషన్లు క్యాలండర్ ప్రకారం విడుదల చేయనుందని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకొని బాగా ప్రిపేర్ కావాలని సూచించారు. ఆర్టీసీలో సుదీర్ఘ కాలం తర్వాత ఉద్యోగాల భర్తీ జరుగుతుండడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు.

## ఆదివాసుల అభివృద్ధి పునరంకింతం అయిన ప్రజా ప్రభుత్వం మాది : సీతక్క

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా ఆదివారం సంస్మరణ సభ నిర్వహించింది. ఈ సందర్భంగా అమరవీరుల స్తూపం వద్ద మంత్రి సీతక్క ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాల్పుల్లో మృతి చెందిన 15 కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించారు. ట్రైకార్ పథకం కింద ట్రాక్టర్లు వ్యవసాయ పనిముట్లు స్వయం ఉపాధి యూనిట్లను మంజూరు చేశారు.**పోడు భూములకు పట్టాలు కల్పిస్తాం.. సీతక్క...** భూమి కోసం భుక్తి కోసం పోరాడిన ఆదివాసులకు హక్కులతో పాటు వారి ఆశయాల సాధన కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క అన్నారు. సంస్మరణ సభలో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంద్రవెల్లి నుండే సమర శంఖం పూరించి అధికారంలోకి రావడం జరిగింది అన్నారు. పోలీసుల కాల్పుల్లో మృతి చెందిన కుటుంబాలను ఆదుకోవడంతోపాటు మారుమూల గిరి గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తామన్నారు. ఇంద్రవెల్లి సంస్కరణ సభకు గతంలో పాలకులు నిషేధజ్ఞలు విధించి కనీసం నివాళులు అర్పించకుండా అడ్డుకున్నారని అన్నారు. పలు గ్రామాలకు రోడ్ల విషయంలో కేంద్రంతో మాట్లాడి అనుమతులు సాధిస్తామని అన్నారు.గిరిజనుల బతుకులు మార్చేది ఎప్పుడు..?అడవులను నమ్ముకొని జీవిస్తున్న ఆదివాసుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని గిరిజన సంఘాల నేతలు అన్నారు. గిరిజన అమరవీరుల ఆశయాలు సాధించాలంటే కుటుంబానికి 5 ఎకరాల భూమి, ప్రభుత్వ ఉద్యోగం, సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాలకులు మారిన తమ బతుకులు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అడవుల నుండి ఆదివాసులను వెలగొట్టేందుకు పాలక ప్రభుత్వాలు కుట్ర పన్ను తున్నాయని ఆరోపించారు. కనీసం చేనులో బోర్ వెయ్యాలన్న అటవీ అధికారులు అనుమతి ఇవ్వడం లేదని, రోడ్ల సౌకర్యం లేక అనేక అవస్థలు పడుతున్నామని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీ గోడెం నగేష్, ఎమ్మెల్యేలు వెడమ బొజ్జు, ప్రేమ్ సాగర్ రావు, ఎమ్మెల్సీ దండెవిటల్, మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి, గిరిజన కార్పొరేషన్ చైర్మన్ తిరుపతి, మాజీ ఎంపీ సోయంబాపు రావ్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు,ఆదివాసీ సంఘాల నేతలు జగ్గారావు, దుర్గ మేడి , కనకతు కారం, బొంత ఆశా రెడ్డి, ప్రభాకర్, ఐటీడీఏ పీఓ కుష్బూ గుప్తా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఏఎస్పీ కాజల్ పాల్గొన్నారు.

## జెడి (యు), బిజెపిలది 'అవకాశవాద' పొత్తు

- 'అధికారం' కోసం నితీశ్ పక్షాలు మారుస్తుంటారు: కాంగ్రెస్ చీఫ్ ఖర్గే ఆరోపణ

బక్సార్ (బీహార్),ఏప్రిల్ 20: బీహార్‌లో అధికార జెడి (యు), బిజెపి మధ్య పొత్తు 'అవకాశవాదంతో కూడుకున్నది' అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆదివారం ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ 'అధికారం' కోసమే పక్షాలు మారుస్తుంటారని కూడా ఖర్గే ఆరోపించారు. బక్సార్‌లో దాల్సాగర్ స్టేడియంలో పార్టీ 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' ర్యాలీలో ఖర్గే ప్రసంగిస్తూ, ఈ ఏడాది ద్వితీయార్ధంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డిఎ ప్రభుత్వానికి అధికార చ్యుతి కలిగించవలసిందిగా రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 'నితీశ్ కుమార్, బిజెపి మధ్య పొత్తు అవకాశవాదంతో కూడుకున్నది. రాష్ట్ర ప్రజలకు అది మంచిది కాదు. నితీశ్ కుమార్ కేవలం పదవి కోసం పక్షాలు మారుస్తుంటారు.మహాత్మా గాంధీని హత్య చేసిన సిద్ధాంతంతో జెడి (యు) చీఫ్ చేతులు కలిపారు' అని ఖర్గే ఆరోపించారు. బీహార్ కోసం రూ. 1.25 లక్షల కోట్ల ప్యాకేజీపై ప్రధాని నరేంద్ర మోడీ చేసిన వాగ్దానం సంగతి ఏమిటని కూడా ఆయన అడిగారు. ప్రధాని 'అబద్ధాల కర్మాగారాన్ని'

## భక్తి, శక్తి, ముక్తి మానవ జీవితానికి పరమపద సోపానాలు

**-నవాబుపేటలో వెల్లి విరుస్తున్న ఆధ్యాత్మిక భావన**

**-శివాలయ పునర్నిర్మాణానికి కంకణ బద్ధుడైన కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి**

**-శివాలయ పునర్నిర్మాణానికి కాల్వ రాజారెడ్డి రూ: 1,11,116 రూపాయల విరాళం అందజేత**



**మొగుళ్ళ పల్లి ఏప్రిల్ 20(పీపుల్స్ న్యూస్) :** భక్తి, శక్తి, ముక్తి మానవ జీవితంలో పరమపద సోపానాల్లాంటివని శివాలయ కమిటీ అధ్యక్షుడు కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని నవాబుపేట గ్రామంలో పురాతన శివాలయం శిథిలావస్థకు చేరడంతో..ఆ శివాలయాన్ని కూల్చివేసి..నూతన శివాలయ పునర్నిర్మాణానికి కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి కంకణ బద్ధుడయ్యాడు. గ్రామస్తులనంతా ఏకం చేసి..విరాళాలు సేకరిస్తూ..శివాలయం పునర్నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో నవాబుపేట గ్రామానికి చెందిన కాల్వ రాజారెడ్డి రూ: 1,11,116 లక్షల రూపాయల విరాళం అందించి భక్తి భావాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా రత్నాకర్ రెడ్డి మాట్లాడారు. భక్తి భావం వలన ప్రజల మధ్య సాన్నిహిత్యం పెరుగుతుందని, ఈర్ష్య, ద్వేషం, అసూయ లాంటి దుర్గుణాలు తొలగిపోయి, భగవత్ సాహిత్యం వలన మనిషి మనసులో ప్రశాంతత పెరిగి సద్గుణాలు కలుగుతాయని, తద్వారా గ్రామస్తులందరి మధ్యన మంచి సంబంధాలు ఏర్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో శివాలయం అర్చకుడు రఘునందన్, గ్రామ ప్రముఖులు మోత్కూరి నరేష్, బిళ్ళ సత్యనారాయణరెడ్డి, కాల్వ సమ్మిరెడ్డి, బొమ్మ శంకర్ గౌడ్, కొక్కుల సారంగం, మోత్కూరి రాజు, తీగల నాగరాజు, సర్వ శరత్ కుమార్, అనగాని రాజయ్య, మందల రాఘవరెడ్డి, చెక్క నర్సయ్య, తిప్పణవేణి రవి, చింతనిప్పుల మధు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు మనందరి బాధ్యత

**-డ్యాగ రమేష్ యాదవ్**

**మొగుళ్ళ పల్లి ఏప్రిల్ 20 (పీపుల్స్ న్యూస్):** విద్యార్థుల భవిష్యత్తును మనమందరం బాధ్యతగా తీసుకోవాలని, అలాంటప్పుడే వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దవచ్చని యాదవ సంఘం అధ్యక్షులు డ్యాగ రమేష్ యాదవ్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మొట్లపల్లి గ్రామంలో గల ఎంపీపీఎస్ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఆట, పాటలు, జానపద నృత్యాలు, దేశభక్తి నాటికలు, విద్యా విషయక నాటికలు, ఏకపాత్రాభినయాలు, వెస్ట్రన్ డ్యాన్సులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పైన ఆంగ్ల ప్రసంగాలు, ఆధునిక విద్యా విధానం పైన ప్రసంగాలు ఇలా అనేక కార్యక్రమాలతో పాఠశాల ప్రాంగణమంతా ఉర్రూతలూగింది. విద్యార్థుల ఆట, పాటలతో పాఠశాల ప్రాంగణమంతా మారుమోగింది. అనంతరం జరిగిన సమావేశంలో డ్యాగ రమేష్ యాదవ్ మాట్లాడారు. ప్రభుత్వ బడి



అమ్మ ఒడి లాంటిదని, మన పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తు కోసం చాలా కష్టపడి పని చేస్తున్నారని, మన పిల్లలను మన బడిలో చేర్పించి..నేటి భావి భారత భవిష్యత్తుకు పునాదులు వేయాలన్నారు. దాంతోపాటు విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు కూడా వారి సమయాన్ని కేటాయించి విద్యార్థుల నడవడికను గమనించాలన్నారు. పాఠశాల ప్రగతి కోసం ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. అదేవిధంగా 2004-2005 గురుకుల ప్రవేశ పోటీ పరీక్షల్లో పాఠశాల నుంచి 10 మంది విద్యార్థులు పోటీ పరీక్షలకు హాజరై..10 మంది విద్యార్థులు సీట్లు సాధించుకున్నారంటే..ఉపాధ్యాయుల పాత్ర ఏనలేనిదని కొనియాడారు. కాగా పదిమంది గురుకుల సీట్లు సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి టెంపుల్ చైర్మన్ గూడూరి రఘుపతి రెడ్డి రూ. 1,116 రూపాయలను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మొట్లపల్లి ఎంపీపీఎస్ పాఠశాల హెడ్మాస్టర్ తోటపల్లి మహేష్, అమ్మ ఆదర్శ కమిటీ పాఠశాల చైర్మన్ ఆళ్ల వనమాల, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కలాస ప్రతాప్, ఎంపీపీఎస్ తాడిచెర్ల ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్ బత్తుల సదానందం, ఎంపీపీఎస్ రామారావు పల్లి ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్ బండారి పద్మ, ఎంపీపీఎస్ మెట్టుపల్లి హెడ్మాస్టర్ కొత్తూరి అంకూస్, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు డి నాగేందర్, ఉయ్యాల సురేందర్, పి శ్రీధర్, లత, సునీత, రమేష్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, పుర ప్రముఖులు, విద్యాభిమానులు, పాఠశాల బాగును కోరే దాతలు, యువకులు, వృద్ధులు అనేకమంది ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి వచ్చారు. కాగా పాఠశాల హెడ్మాస్టర్ తోటపల్లి మహేష్ పాఠశాల వార్షిక నివేదిక చదివి వినిపిస్తున్నంత సేపు పిల్లలు వారి తల్లిదండ్రుల కరతాళ ధ్వనులతో ఆయనను అభినందించారు.

## విద్యుత్ వైర్లు ఉయ్యాలలూగుతున్న పట్టించుకోని ఏఈని సస్పెండ్ చేయాలి

**-జిల్లా కలెక్టర్ బాధిత మహిళా రైతు కుటుంబాన్ని సందర్శించి.. ఆదుకోవాలి**

**-సీపీఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్, విముక్త చిరుతల పార్టీ స్టేట్ యూత్ అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్**

**చిట్యాల ఏప్రిల్ 20 (పీపుల్స్ న్యూస్):**జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని గుంటూరు పల్లి గ్రామానికి చెందిన మహిళా రైతు పాలెపు మాధవి-రాంబాబుకు చెందిన భూమిలో ఉన్న స్థంభం వైర్లు ఉయ్యాలలూగుతున్న తరుణంలో ట్రాన్స్ కో ఏఈ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ స్పందించకపోవడంతో..ఇటీవల ఈదురు గాలులతో కురిసిన వడగండ్ల వానకు షార్ట్ సర్క్యూట్ తో ఆ వైర్లు తెగి పడడంతో గత ఆరు సంవత్సరాల క్రితం 1:20



ఎకరాల భూమిలో వేసుకున్న పంటలు శ్రీ చందనం, ఎర్రచందనం, జామ, మామిడి చెట్లతో పాటు డ్రిప్స్, పట్టా పైపులు, ప్లాస్టిక్ పైపులు పూర్తిగా కాలిపోయి బూడిదయ్యాయని, దీనికి కారణమైన ఏఈని వెంటనే సస్పెండ్ చేయాలని సీపీఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్, విముక్త చిరుతల పార్టీ యూత్ రాష్ట్ర అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్ లు డిమాండ్ చేశారు. ఆదివారం రోజున షార్ట్ సర్క్యూట్ తో దహనమైన తోటలను వారు పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ఆరు సంవత్సరాల కాలం నుంచి ఎంతో అలారం ముద్దుగా పెంచుకున్న తోటలు విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి చేతికొచ్చే సమయానికి ఇలా అగ్నికి ఆహుతైపోవడంతో ఆ మహిళా రైతు కన్నీరు పర్యంతమయ్యారన్నారు. ఇట్టి విషయంలో ట్రాన్స్ కో ఏఈని వివరణ అడగగా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నాడన్నారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి తోటలను కోల్పోయి..20 లక్షల రూపాయల నష్టానికి గురైన బాధిత మహిళా రైతు కుటుంబాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి..వారికి భరోసాను కల్పించి..నష్టపరిహారాన్ని ఇప్పించేలా కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల మహిళా రైతు కుటుంబానికి అండగా నిలబడి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## ఎలక్ట్రిక్ మీటర్ల దుర్వినియోగం పాల్పడ్డ నిందితుడి అరెస్ట్





**సైబరాబాద్ : క్రైమ్ బ్యూరో, ఏప్రిల్ 20, (పీపుల్స్ న్యూస్ )** ఎలక్ట్రిక్ మీటర్ల దుర్వినియోగానికి పాల్పడిన నింధితుడిని దుండిగల్ పోలీసులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సర్వేనెంబర్ 454 , పల్లవి ఆశ్రమం దగ్గరలో గల ప్రభుత్వ భూమి వద్ద నమ్మదగిన సమాచారం మేరకు శనివారం మధ్యాహ్నం ఎలక్ట్రికల్ ఏఈ శ్రీ సాయి ఫిర్యాదు మేరకు ఎలక్ట్రికల్ సిబ్బంది , పోలీస్ సిబ్బంది ఉమ్మడిగా జరిపిన దాడిలో నిందితుడు వేణుగోపాల్ కి చెందిన ఒక రూములో 30 ఎలక్ట్రిక్ మీటర్లు లభించినవి. అట్టి ఎలక్ట్రిక్ మీటర్లకు దాదాపు రెండు సంవత్సరాల నుంచి బిల్లులు చెల్లిస్తూ ఒకే రూమ్లో పెట్టుకోవడం జరిగినది. అట్టి ఎలక్ట్రిక్ మీటర్లకు ఎటువంటి ఇంటి నెంబర్లు లేకుండా ఎటువంటి పర్మిషన్లు సరైనవి పొందుపరచకుండా అట్టి రూమ్ లో భద్రపరిచి నెల నెల బిల్లులు చెల్లిస్తున్నట్టు తెలిసినది. అట్టి ఎలక్ట్రిక్ మీటర్లను ప్రభుత్వ స్థలాలను అక్రమంగా ఆక్రమించి అట్టి మీటర్ల సహాయంతో రెగ్యులరైజేషన్ ప్రక్రియ చేసుకొనడంలో కుట్ర దాగి ఉన్నదని తెలిసి అట్టి మీటర్లను ఎలక్ట్రికల్ ఏఈ , పోలీస్ సిబ్బంది దాడి చేసి స్వాధీనపర చుకొని ఎలక్ట్రికల్ ఏ ఈ వారు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు ఆదివారం మధ్యాహ్నం నిందితుడు వేణుగోపాలు ను అదుపులోకి తీసుకొని విచారించారు. ప్రాథమిక విచారణలో ఎలక్ట్రికల్ సిబ్బంది కూడా ఇట్టి నేరంలో పాలుపంచుకున్నట్టు తెలిసినది. నిందితుడిని కోర్టులో ప్రవేశపెట్టారు. తదుపరి విచారణలో తెలిసిన విషయాల కి అనుగుణంగా దర్యాప్తు చేపట్టారు.

## రాజకీయ జ్యోతులు మనసులో ఒకటి..


**అమరావతి:**రాజకీయాలంటే.. రాజకీయాలే! మనసులో ఒకటి ఉంటుంది.. బయటకు ఒకటి చెబుతారు. ఈ విషయంలో సీనియర్లను మించి న నాయకులు లేరు. ఇటీవల టీడీపీ సీనియర్ నాయకుడు యనమలరా మకృ ష్ణుడు అయినా.. జేసీ ప్రభాకర్‌రెడ్డి అయి నా.. ఇప్పుడు జ్యోతుల నెహ్రూ అయినా.. అందరిదీ ఒకే దారి. అందరిదీ ఒకటే కోరిక. అదే పదవులు! తన 42 ఏళ్ల రాజకీయ ప్రస్థానాన్ని ప్రస్తావిస్తూనే.. తమ మనసులో కోరికను బయట పెట్టారు యనమల. తనకు రాజ్యసభ తప్ప.. ఇతర పదవులపై ఆసక్తిలేదని కొంత బలంగానే చెప్పుకొచ్చారు.ఇక, జేసీ ప్రభాకర్‌రెడ్డికూడా దాదాపు ఇదే పాట పాడారు. బీజేపీ నాయకుడు

## ఘనంగా స్వర్గీయ కొమర గౌని శంకర్ గౌడ్ దశదినకర్మ




**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 20, (పీపుల్స్ న్యూస్ ):** శేరిలింగంపల్లి ప్రముఖ బిసి నాయకులు ఆరాధ్యులు కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి స్వర్గీయ కొమర గౌని శంకర్ గౌడ్ దశదినకర్మ కార్యక్రమం ఆదివారం శేరిలింగంపల్లి లోని ఆయన నివాసవ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ , బిసి ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ మిత్ర బృందం పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా కాంగ్రెస్, బిజెపి , బిఆర్ఎస్, కమ్యూనిస్టు , బి ఎస్ పి, ఆయన సహచరుడు రాములు నాయక్ , కపిల్, ఉద్యమకారులు, మిగతా అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు హాజరై పూలతో శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం స్వర్గీయ కొమరగౌని శంకర్ గౌడ్ కుమారులు వెంకటేష్ గౌడ్, సురేష్ గౌడ్, గణేష్ , శ్రీనివాస్ గౌడ్ లను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. శంకర్ గౌడ్ కుమారులు మాట్లాడుతూ తన తండ్రితో పనిచేసిన ప్రతి ఒక్కరికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ ఇతర జిల్లాల నుండి చుట్టుప్రక్కల గ్రామాల నుండి వచ్చిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. బేరి రామచంద్ర యాదవ్ విలేకరుల తో మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఉద్దేశించి శంకరన్న గొప్ప అమర వీరుడని కుస్తీ పోటీల్లో రాష్ట్రంలో ప్రథముడిగా నిలిచిన సందర్భంగా రాష్ట్ర కేసరి పైల్వాన్ అని అని ప్రజల్లో చిరస్థాయిగా నిలిచాడని ఆ మహనీయుని జ్ఞాపకం చేసుకోవడం మన కనీస ధర్మమని అని ఎమ్మెల్యే పోటీ చేయడమే కాకుండా పేదలకు ఎంతో మందికి సహాయం కూడా చేయడం జరిగిందని ఆయన ద్వారా ఎంతోమంది లబ్ధి పొందడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు పెద్ద శ్రీశైలం యాదవ్, మహేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్ , రాములు నాయక్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం, సుధాకర్, నవీన్ ,ఈశ్వర్ గౌడ్, ఆర్కే సాయన్న, అందెల కుమార్ యాదవ్, మల్కయ్య, రాంబాబు నాయక్, శ్రీను నాయక్, అభిమానులు, మిత్రులు, బంధువులు, పెద్దలు, మహిళలు యువత తదితరులు పాల్గొన్నారు.

## బీసు వెంకటేశం గౌడ్ కు 2025 సేవా రత్న అవార్డు




**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 20, (పీపుల్స్ న్యూస్ ) :**గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్ భగత్సింగ్ నగర్కు చెందిన మదర్ థెరిస్సా వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బీసు వెంకటేశం గౌడ్ కు 2025 సేవా రత్న అవార్డు లభించింది. ఆదివారం నగరంలోని రవీంద్రభారతిలో హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురికి 2025 సేవా రత్న అవార్డులు ప్రకటించారు. ఇందులో భాగంగా పలు సేవలు చేసే వారిని గుర్తించి 2025 సేవా రత్న అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ మాజీ చైర్మన్ , హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస గుప్తా హాజరై బీసు వెంకటేశం గౌడ్ కు అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ నేషనల్ ప్రెసిడెంట్ కొంపెల్లి సత్యనారాయణ గుప్తా , వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా ఇంచార్జ్ , చింతల్ డివిజన్ ఎన్ఎల్బీ నగర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల ప్రభాకర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## కారు అదుపుతప్పి డివైడర్ ను ఢీ కొట్టడంతో ఇద్దరు వ్యక్తులు మృతి







**సైబరాబాద్ : క్రైమ్ బ్యూరో, ఏప్రిల్ 20, (పీపుల్స్ న్యూస్ ) :** కారు అదుపుతప్పి డివైడర్ ను ఢీ కొట్టడంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... రాజేంద్రనగర్ మంచిరేవుల కు చెందిన భాను ప్రకాష్ (36), అదే ప్రాంతానికి చెందిన అతని స్నేహితుడు నళినికంత బిస్వాల్ (37) ఇద్దరు ఐటి ఉద్యోగులు. వీరు ఓడి10టీ1947 గల కారులో మేడ్చల్ నుండి పటాన్ చెరు వైపుకు ఆదివారం ఉదయం తెల్లవారుజామున వెళుతుండగా ఎగ్జిట్ ఫోర్ మల్లంపేట దగ్గరకు చేరుకోగానే కారు అదుపుతప్పి డివైడర్ ను ఢీ కొట్టాడు. దీంతో వారిరువురూ అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న దుండిగల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వారిరువురూ కుటుంబాలకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న భాను ప్రకాష్ భార్య సాయి లక్ష్మి ఘటనా స్థలానికి చేరుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## తెలంగాణాలో పెన్షన్ దారులకు శుభవార్త చెప్పిన రేవంత్ సర్కార్

**హైదరాబాద్ :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలోని పెన్షన్ దారులకు శుభవార్త చెప్పింది. తెలంగాణ రాష్ట్రంలో సామాజిక భద్రత పెన్షన్ పథకం కింద లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందిస్తున్న విషయం తెలిసిందే. ఈ పెన్షన్ పథకం ద్వారా వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, హెచ్ఐవి బాధితులు, నేతన్నలు నెలవారి పెన్షన్ ను అందుకుంటున్నారు. అయితే గత ఐదు సంవత్సరాలలో 2.24 లక్షల మంది పెన్షన్ దారులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినట్టు సెర్ప్ గుర్తించింది. పెన్షన్ విషయంలో వాళ్లకు ఊరటఇక వలస వెళ్లిన వారు వరుసగా మూడు నెలల పాటు పెన్షన్ తీసుకోకపోవడంతో వారి పేర్లను పెన్షన్ లబ్ధిదారుల జాబితా నుండి తొలగించింది. అయితే ఎవరైతే తిరిగి తమ సొంత ఊరికి వచ్చి ఉంటారో మళ్ళీ వాళ్లకు పెన్షన్ పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇక ఇది వలస వెళ్లడం వల్ల పెన్షన్ కోల్పోయిన వారికి కాస్త ఊరట కలిగిస్తుంది. చాలామంది పెన్షన్ లబ్ధిదారులు మూడు నెలల పాటు పెన్షన్ తీసుకోకపోవడంతో లబ్ధిదారుల జాబితా నుంచి తమ పేరు తొలగించారని తీవ్ర ఆవేదన చెందుతున్నారు. పెన్షన్ కోసం పడరాని పాట్లు పడుతూ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు. అయితే ఈ మేరకు వీరి ఇబ్బందిని గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం మళ్లీ వీరికి మే 1వ తేదీ నుంచి పెన్షన్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. ప్రభుత్వ తాజా నిర్ణయంతో లబ్దిదారుల హర్షంరాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగులకు 4016 రూపాయలు, ఇతర లబ్దిదారులకు 2016 రూపాయలు పెన్షన్ అందుతుంది. ఈ మొత్తాలను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన విషయం తెలిసిందే. అయితే లబ్ధిదారులు ఎవరైతే మూడు నెలల పాటు పెన్షన్ తీసుకోలేదో వారి పెన్షన్ను నిలుపుదల చేస్తూ ప్రభుత్వ నిర్ణయం తీసుకోవడంతో కాస్త ఆందోళన పడ్డారు. ఇక ఇప్పుడు మళ్లీ వారి పెన్షన్ వారికి ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## తెలంగాణాలో పెన్షన్ దారులకు శుభవార్త చెప్పిన రేవంత్ సర్కార్




**హైదరాబాద్ :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలోని పెన్షన్ దారులకు శుభవార్త చెప్పింది. తెలంగాణ రాష్ట్రంలో సామాజిక భద్రత పెన్షన్ పథకం కింద లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందిస్తున్న విషయం తెలిసిందే. ఈ పెన్షన్ పథకం ద్వారా వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, హెచ్ఐవి బాధితులు, నేతన్నలు నెలవారి పెన్షన్ ను అందుకుంటున్నారు. అయితే గత ఐదు సంవత్సరాలలో 2.24 లక్షల మంది పెన్షన్ దారులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినట్టు సెర్ప్ గుర్తించింది.పెన్షన్ విషయంలో వాళ్లకు ఊరటఇక వలస వెళ్లిన వారు వరుసగా మూడు నెలల పాటు పెన్షన్ తీసుకోకపోవడంతో వారి పేర్లను పెన్షన్ లబ్ధిదారుల జాబితా నుండి తొలగించింది. అయితే ఎవరైతే తిరిగి తమ సొంత ఊరికి వచ్చి ఉంటారో మళ్ళీ వాళ్లకు పెన్షన్ పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇక ఇది వలస వెళ్లడం వల్ల పెన్షన్ కోల్పోయిన వారికి కాస్త ఊరట కలిగిస్తుంది.చాలామంది పెన్షన్ లబ్ధిదారులు మూడు నెలల పాటు పెన్షన్ తీసుకోకపోవడంతో లబ్ధిదారుల జాబితా నుంచి తమ పేరు తొలగించారని తీవ్ర ఆవేదన చెందుతున్నారు. పెన్షన్ కోసం పడరాని పాట్లు పడుతూ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు. అయితే ఈ మేరకు వీరి ఇబ్బందిని గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం మళ్లీ వీరికి మే 1వ తేదీ నుంచి పెన్షన్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం.ప్రభుత్వ తాజా నిర్ణయంతో లబ్దిదారుల హర్షంరాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగులకు 4016 రూపాయలు, ఇతర లబ్దిదారులకు 2016 రూపాయలు పెన్షన్ అందుతుంది. ఈ మొత్తాలను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన విషయం తెలిసిందే. అయితే లబ్ధిదారులు ఎవరైతే మూడు నెలల పాటు పెన్షన్ తీసుకోలేదో వారి పెన్షన్ను నిలుపుదల చేస్తూ ప్రభుత్వ నిర్ణయం తీసుకోవడంతో కాస్త ఆందోళన పడ్డారు. ఇక ఇప్పుడు మళ్లీ వారి పెన్షన్ వారికి ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రాజకీయ జ్యోతులు మనసులో ఒకటి..



**అమరావతి:**రాజకీయాలంటే.. రాజకీయాలే! మనసులో ఒకటి ఉంటుంది.. బయటకు ఒకటి చెబుతారు. ఈ విషయంలో సీనియర్లను మించి న నాయకులు లేరు. ఇటీవల టీడీపీ సీనియర్ నాయకుడు యనమలరా మకృ ష్ణుడు అయినా.. జేసీ ప్రభాకర్‌రెడ్డి అయి నా.. ఇప్పుడు జ్యోతుల నెహ్రూ అయినా.. అందరిదీ ఒకే దారి. అందరిదీ ఒకటే కోరిక. అదే పదవులు! తన 42 ఏళ్ల రాజకీయ ప్రస్థానాన్ని ప్రస్తావిస్తూనే.. తమ మనసులో కోరికను బయట పెట్టారు యనమల. తనకు రాజ్యసభ తప్ప.. ఇతర పదవులపై ఆసక్తిలేదని కొంత బలంగానే చెప్పుకొచ్చారు.ఇక, జేసీ ప్రభాకర్‌రెడ్డికూడా దాదాపు ఇదే పాట పాడారు. బీజేపీ నాయకుడు, ఎమ్మెల్యే ఆది నారాయణరెడ్డితో ఏర్పడిన వైరం నేపథ్యంలో చంద్రబాబును ప్రసన్నం చేసుకునేందుకు ఆయనపై పొగడ్తల జల్లు కురిపించారు. ప్రస్తుతం తాడిపత్రి మునిపల్ చైర్మన్‌గా ఉన్న జేసీ.. ఫ్లైయాష్ విషయంలో ఆదితో ఘర్షణకు దిగిన విషయం తెలిసిందే. ఇదిలావుంటే.. తాజాగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మనసులో ఉన్నది బయట పెట్టుకుండా.. పరోక్షంగా ప్రతిపక్ష పాత్రపోషించారు. ఈ క్రమంలోనే ఉచిత బియ్యాన్ని ఆయన ప్రస్తావించారు. అదేవిధంగా ఇతర అంశాలను కూడా ప్రస్తావించారు.కాకినాడ పోర్టులో రేషన్ బియ్యం అక్రమ రవాణా వ్యవహారం.. గత ఏడాది డిసెంబరులో పెద్ద ఎత్తున హైలెట్ అయింది. దీనిని ప్రస్తావిస్తూ.. ఆ కేసులు ఏమయ్యాయో.. ఆ ఏడుకొండలవాడికే తెలుసునని వ్యాఖ్యానించారు. అంతేకాదు.. అసలు ఒక్క రూపాయికేరేషన్ బియ్యం ఇవ్వమనిఎవరు అడిగారని.. 30 రూపాయలకు ప్రభుత్వం కొని.. ఒక్క రూపాయికి ఇవ్వడం పెద్ద సమస్యగా మారిందన్నారు. ఇవన్నీ.. సర్కారుకు ఇబ్బందికర పరిణామాలేనని ఆయనకు కూడా తెలుసు. పైగా.. ఇప్పుడు ప్రభుత్వంపై పాజిటివిటీ అంతో ఇంతో పెరుగుతున్న క్రమంలో ఇలాంటివి రేపడం వెనుక వుద్దేశం వేరుగా ఉంది.గతంలో అసెంబ్లీలోనూ.. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజుతో జ్యోతుల వాగ్వాదానికి దిగారు. తనను మాట్లాడమంటే మాట్లాడతానని లేకపోతే.. వెళ్లిపోతానని భీష్మించారు. తనకంటే సీనియర్లు అన్నారు.

## పెళ్లికూతురుకు బదులు ఆమె తల్లి..



**ఉత్తరప్రదేశ్:**త్తరప్రదేశ్‌లోని మేరఠ్ జిల్లాలో ఓ వివాహం ఊహించని మలుపు తిరిగి అందరిని షాక్‌కు గురిచేసింది. పెళ్లిపీటల వద్ద వరుడు ఎదురుచూస్తుండగా వధువు స్థానంలో ఆమె తల్లి వధువు వేషంలో కూర్చుని ఉండటం స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటన నేరుగా పోలీస్ స్టేషన్ దాకా వెళ్ళింది.మేరఠ్‌కు చెందిన 22 ఏళ్ల మొహమ్మద్ అజీంకు, శామలీ జిల్లాకు చెందిన 21 ఏళ్ల మంతశా అనే యువతితో వివాహం నిశ్చయమైంది. వివాహ వేడుకలు సంప్రదాయబద్ధంగా సాగుతుండగా, నిఖా సమయంలో వధువు పేరును 'తాహిరా'గా ప్రకటించారు. ఈ విషయం గమనించిన వరుడు అజీంకు అనుమానం వచ్చి, వెంటనే వధువు ముసుగు తొలగించి చూసాడు. అయితే మంతశా స్థానంలో ఆమె 45 ఏళ్ల తల్లి కూర్చుని ఉండటాన్ని చూసి అజీం అవాక్కయ్యాడు.–మోసపోయిన వరుడు.. బెదిరింపులుఈ మోసం వెనుక తన అన్నా–వదినలు ఉన్నారని అజీం ఆరోపించాడు. వారే వధువు కుటుంబంతో కలసి తనను ఈ వివాహ మాయాజాలంలో నెట్టినట్టు తెలిపాడు. అంతే కాకుండా ఈ వివాహానికి అభ్యంతరం తెలుపితే తనపై లైంగిక ఆరోపణలతో కేసు పెడతామని బెదిరించినట్టు చెప్పాడు.అజీం తన వేదనను వెల్లడిస్తూ, ఈ వివాహం కోసం ఇప్పటికే రూ.5 లక్షల వరకు ఖర్చు చేశానని పేర్కొన్నాడు. మోసానికి గురైన తాను న్యాయం కోరుతూ గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

## 48 గంటలే గడువు.. ఎంఐఎం దూకుడు



**హైదరాబాద్ :**మరో 48 గంటల్లో హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమ ల్లో ఉన్న విషయం తెలిసిందే. ఇక, ఈ రోజు సాయంత్రంతో ఎన్నికల విందులు.. చర్చలకు కూడా ఫుల్ స్టాప్ పడనుంది. ఈ నెల 23న హైదరాబాద్ లోకల్ బాడీ స్థాయిలోని ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ జరగ నుంది. దీనిలో గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు పాల్గొని ఓటు హక్కు వినియోగిం చుకుంటారు.అదేవిధంగా ఎక్స్ అఫిషియో సభ్యులుగా కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యేలు(హైదరాబాద్ పరిధిలోని) తమ ఓట్ల ను వేయనున్నారు. ఇక, ఈ ఎన్నికల్లో బీఆర్ ఎస్, కాంగ్రెస్ తప్పుకొన్న విషయం తెలిసిందే. చిత్రంగా ఈ రెండు పార్టీలు.. తెరవెనుక ఎంఐఎంకు మద్దతు ఇస్తున్నాయన్నది పెద్ద ఎత్తున జరుగుతున్న ప్రచారం.

## విడదల రజనీ హంగామా.. ఏం చేశారంటే



**గుంటూరు:**వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి విడదల రజనీ మరోసారి హంగామా సృష్టించారు. వక్ఫ్ సవరణ చట్టం -2025కు వ్యతిరేకంగా గుంటూరు జిల్లా చిలకలూరి పేటలో ముస్లింలు నిర్వహించిన ర్యాలీలో ఆమె పాల్గొ న్నారు. వాస్తవానికి ముస్లింలు.. అందునా పురుషులు మాత్రమే ఈ ర్యాలీలో పాల్గొన్నారు. కానీ, మాజీ మం త్రి రజనీ ఈ ర్యాలీలో పాల్గొని హంగామా సృష్టించారు. వక్ఫ్ చట్టం ముస్లింలకు అన్యాయం చేస్తోందని వ్యాఖ్యానించారు. అయితే.. కొందరు ముస్లింలు ఆమె రాకను వ్యతిరేకించారు.మాజీ మంత్రి రజనీ వెళ్లిపోవాలని యువ నాయకులు సహా పలువురు ముస్లింలు కోరారు. అయినప్పటికీ.. ఆమె తగుదునమ్మా.. అంటూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ వ్యవహారం పోలీసులకు తెలియడంతో మధ్యలోనే విడదల రజనీనివారు అడ్డంగించారు. వెనక్కి వెళ్లిపోవాలని.. ఏదైనా దాడులు జరిగే అవకాశం ఉందని అభ్యర్థించారు. అయినప్పటికీ.. రజనీ ఎవరి మాటా వినకపోగా.. పోలీసులతోనూ వాగ్వాదానికి దిగారు. కేసులు పెట్టుకుంటే ఎన్నయినా పెట్టుకోండి. అని వ్యాఖ్యానించారు.అప్పటికీ సీఐ పలుమార్లు ఆమెకు చెప్పి చూశారు.


# నవభారత్ నగర్ లో అక్రమ నిర్మాణం !

## అక్రమ నిర్మాణం వెనుక ఉన్నదెవరు..?

**మాదాపూర్ : ఏప్రిల్ 20 (పీపుల్స్ న్యూస్)**
మాదాపూర్ డివిజన్ నవభారత్ నగర్ లో అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. 60 గజాలలో ఆరు అంతస్తుల సైతం నిర్మించేందుకు యజమానులు వెనక్కి తగ్గడం లేదు. బోరబండ సెట్ 3 కు సమీపంలో ఉండే నవభారత్ నగర్ లో ఓ నిర్మాణదారుడు అక్రమ నిర్మాణం చేసుకుంటూ తమను టచ్ చేసే వాళ్ళు లేరు అంటూ రాత్రింబవళ్లు నిర్మాణ పనులు చేస్తున్నారు. గత తాలూకా చేదు అనుభవాలను పాఠాలుగా నేర్చుకోకుండా టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలను తనిఖీలు నిర్వహించకుండా గాలి వదిలేస్తున్నారు. దీనివలన అక్రమ నిర్మాణాలు దగ్గర ప్రమాదాలు జరగడంతో పాటు, ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు ఉన్నాయి. అధికారుల క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తే అక్రమ నిర్మాణదారులను కట్టడి చేసి ప్రభుత్వ ఆదాయానికి అడ్డుకట్ట వేసిన వారవుతారు .

**అక్రమ నిర్మాణపై హైడ్రా చర్యలు తీసుకోవాలి.**

అక్రమ కట్టడాలను, ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా ఈ అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని స్థానికల నుండి ఒత్తిడి పెరుగుతుంది. సదరు నిర్మాణాదారుడు నిర్మిస్తున్న స్థలం పై విమర్శలు ఉన్నాయి. ఈ స్థలం ప్రభుత్వ స్థలమని కొందరు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో ఇక్కడ జరుగుతున్న అక్రమ నిర్మాణాన్ని పరిశీలించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



**టౌన్ ప్లానింగ్ అమ్ముడు పోతుందా..?**

అక్రమ నిర్మాణాలు విచ్చలవిడిగా జరుగుతున్న చందానగర్ టౌన్ ప్లానింగ్ కానీ, శేర్లింగంపల్లి జోనల్ గాని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారులు అక్రమ నిర్మాణాలు దగ్గర నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. ఈ కారణంతోనే అధికారులు అక్రమ నిర్మాణాలు వద్దకు వెళ్లేందుకు వెనకడుగు వేస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వ ఉద్యోగులుగా అక్రమ నిర్మాణాలను కట్టడి చేసి ప్రభుత్వ అధికారులుగా మంచి పేరు చెప్పుకుంటూ ప్రభుత్వ ఖజానాను నింపాలని ప్రజల కోరుతున్నారు.


పీపుల్స్ న్యూస్
www.peoplesnews.in
19 Apr 2025 - Page 5

నవభారత్ నగర్ లో
అక్రమ నిర్మాణం

- 50, 60 గజాలలో ఆకాశాన్ని వందుతున్న అంతస్తులు.!
అక్రమ నిర్మాణంపై హైడ్రా దిష్టి పెట్టాలని డిమాండ్.

## తిరుమలలో వీఐపీ సిఫార్సు లేఖలు రిజెక్టు అవుతాయెందుకు



**తిరుమల:**కలియుగ వైకుంఠంగా పేర్కొనే తిరుమల తిరుపతికి వెళ్లేందుకు ప్రతి ఒక్కరు ఆసక్తిని చూపుతుంటారు. వేసవి సెలవుల్లో అయితే రద్దీ ఏ స్థాయిలో ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరమే ఉండదు. అయితే.. తిరుమలకు వెళ్లే ప్రతి పది మందిలో ఐదుగురు ఏదో ఒక సిఫార్సు లేఖతో కొండ మీదకు చేరుకుంటారు. కానీ.. కొంతమంది మినహా మిగిలిన చాలామంది తాము తెచ్చే సిఫార్సు లేఖల్ని టీటీడీ అధికారులు తిరస్కరిస్తున్నట్లుగా ఆరోపిస్తుంటారు. టీటీడీ తీరును విమర్శిస్తూ ఉంటారు.ఎందుకిలా జరుగుతుంది? తిరుమలలో వీఐపీలు జారీ చేసే సిఫార్సు లేఖల్ని ఎందుకు తిరస్కరిస్తూ ఉంటారు? దానికి కారణం ఏమిటి? తిరస్కరణకు గురైన లేఖల్లో చాలావరకు సరైన ఫార్మాట్ లో లేకపోవటం.. ప్రొసీజర్ కు అనుగుణంగా జారీ కాకపోవటం కూడా దీనికి కారణంగా చెప్పాలి. కేంద్రమంత్రులు.. ఎంపీలు.. రాష్ట్ర మంత్రులు.. ఎమ్మెల్యేలు.. టీటీడీ బోర్డు మెంబర్లు పోలీసు ఉన్నతాధికారులు.. ఐఏఎస్ లు .. మీడియా సంస్థలు ఇలా ఒకటి కాదు రెండు కాదు.. చాలా మంది ఈ సిఫార్సు లేఖల్ని జారీ చేస్తుంటారు.అయితే.. మర్చిపోకూడని అంశం ఏమంటే.. సిఫార్సు లేఖల్ని టీటీడీ జారీ చేసిన ఫార్మాట్ లో జారీ చేయాల్సి ఉంటుంది. ఉదాహరణకు ఒక మంత్రి కానీ ఎమ్మెల్యే కానీ సిఫార్సు లేఖల్ని జారీ చేసే విషయాన్నే తీసుకుంటే.. సదరు మంత్రి.. ఎమ్మెల్యేకు రోజువారీగా ఒక కోటాను టీటీడీ జారీ చేసి ఉంటుంది.ఆ కోటాను మాత్రమే వాడుకోవాలే తప్పించి.. అంతకు మించి సిఫార్సు లేఖల్ని జారీ చేస్తే ఎలాంటి ప్రయోజనం ఉండదన్నది మర్చిపోకూడదు.ఒక మంత్రి ఎవరికైనా వీఐపీ బ్రేక్ దర్శనం కోసం సిపార్సు లేఖ ఇవ్వటానికి ముందు.. దానిని తనవైపు నుంచి టీటీడీ కార్యాలయానికి సమాచారాన్ని అందించాల్సి ఉంటుంది. అది కూడా వారు పేర్కొన్న విధానంలో మాత్రమే. ఇలా జారీ చేసిన లేఖలకు అరుదైన సందర్భాల్లో తప్పించి.. మామూలుగా ఆ లేఖలకు తగ్గట్లుగా సేవల్ని కేటాయిస్తారు. అయితే.. ఎక్కడ తప్పు జరుగుతుందంటే.. తిరుమలకు సిఫార్సు లేఖల కోసం డిమాండ్ భారీగా ఉంటుంది.దీంతో.. తమకు అత్యంత సన్నిహితులు.. బాగా కావాల్సిన వారి విషయంలో ప్రొసీజర్ ప్రకారం ఫాలో అయ్యే నేతలు.. మిగిలిన వారికి తమ పేరుతో ఉన్న లెటర్ హెడ్ మీద తమ విన్నపాన్ని మన్నించాలన్నట్లుగా లెటర్ ఇస్తారు. మరి.. ఈ లేఖలు పని చేయవా? అంటే.. కొండ మీద రద్దీ ఎక్కువగా ఉంటే ఇలాంటి వాటిని అస్సలు పరిగణలోకి తీసుకోరు. రద్దీ లేని వేళలో మాత్రమే.. ఈ లేఖలకు అంతో ఇంతో స్పందించే పరిస్థితి.మొత్తంగా చూస్తే.. తిరుమలకు వీఐపీ సిఫార్సు లేఖ చేతిలో ఉండగానే సరిపోదు.. అది ప్రొసీజర్ కు అనుగుణంగా ఉందా? లేదా? అన్నది చాలా ముఖ్యం. అప్పుడు మాత్రమే.. చేదు అనుభవాల బారిన పడకుండా ఉంటారు. కోరుకున్నట్లుగా శ్రీవారి దర్శనం ఇబ్బందులు ఎదురు కాకుండా పూర్తవుతుంది. వేసవి వేళలో రద్దీ ఎక్కువగా ఉండే ఏప్రిల్ 15 నుంచి మూడు నెలల పాటు సిఫార్సు లేఖల్ని స్వీకరించరు. స్వయంగా వచ్చే వీఐపీ ప్రొటోకాల్ పరిధిలోని భక్తులకు.. ప్రొసీజర్ ప్రకారం అప్లికేషన్లు చేసుకునే వారికి మాత్రమే బ్రేక్ దర్శనాన్ని కల్పిస్తారు. మిగిలిన లేఖల్ని రిజెక్టు చేస్తారు.

## టీడీపీకి మేయర్ పీఠం 26న డిప్యూటీ మేయర్ అవిశ్వాసంపై ఓటింగ్

**విశాఖపట్నం:**గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ ను కైవసం చేసుకున్న కూటమి పార్టీలు.. ఇప్పుడు పదవుల పంపకంపై దృష్టి పెట్టా యి. మేయర్ గొలగాని హరి వెంకట కుమారిపై అవిశ్వాస తీర్మానం పెట్టిన కూటమి పార్టీలు విజయం దక్కించుకున్నాయి. ఈ నేపథ్యంలో కూటమి పార్టీల హవా పెరిగింది. దీంతో ఇప్పుడు మేయర్, డిప్యూటీ మేయర్ పదవులను పంచుకునేందుకు పార్టీలు సిద్ధమయ్యాయి. ప్రస్తుతం మేయర్ పీఠానికి మాత్రమే అవిశ్వాస తీర్మానం జరిగినందున ఈ సీటు మాత్రమే ఖాళీ అవుతుంది. కానీ, డిప్యూటీ మేయర్ విషయం మరోసారి తీర్మానం చేసి అవిశ్వాసం ప్రవేశ పెట్టాల్సి ఉంటుంది.దీనికి వారం రోజులు సమయం పడుతుంది. ఈ క్రమంలో ఈ నెల 26న డిప్యూటీ మేయర్ అవిశ్వాసంపై ఓటింగ్ జరగనుంది. దీనికి కూడా కోరం పూర్తిగా సహకరించాలి. ఒక్కొక్కసారి మేయర్ విషయంలో అవిశ్వాసం నెగ్గినా.. డిప్యూటీ మేయర్ విషయం లో మాత్రం అవిశ్వాసం ఓడిపోయిన సందర్భాలు ఉన్నాయి. దీంతో కూటమి




పార్టీలు ఈ నెల 26న జరగనున్న డిప్యూటీ మేయర్ అవిశ్వాస పరీక్ష వరకు కూడా.. కార్పొరేటర్లను అప్రమత్తంగా చూసుకోవాల్సిన అవసరం ఉంది. దీంతో భీమిలిలో నిర్వహిస్తున్న క్యాంపును ఈ నెల 26వ తేదీ వరకు కొనసాగించనున్నట్టు టీడీపీ నాయకులు ప్రకటించారు.

ఇక, మేయర్ , డిప్యూటీమేయర్ విషయాలకు వస్తే.. కూటమి పార్టీలైన టీడీపీ, జనసేనలు ఈ రెండు పదవులు పంచు కునేందు కు సిద్ధమయ్యాయి. వివాదాలకు అతీతంగా ఈ పద వులపై ఇప్పటికే ఒక క్లారిటీ వచ్చాయి. మేయర్ పీఠాన్ని టీడీపీ తీసుకుం టుందని, డిప్యూటీ మేయర్ పదవిని జనసేనకు కేటాయించనున్నట్టు టీడీపీరాష్ట్ర చీఫ్ పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఇక, ఈ రెండు పదవుల విషయంలో నాయకులు పోటీ పడుతున్నారు.అయితే.. మేయర్, డిప్యూటీ మేయర్ పదవులను ఆశిస్తున్నవారి పేర్లను ఎంపిక చేసి.. అధిష్టానానికి సమర్పించనున్నారు. ఇదిలావుంటే.. వైసీపీ బీసీ మహిళను మేయర్‌ను చేసిన నేపథ్యంలో ఇప్పుడు బీసీనికాదని ఓసీ లేదా.. మైనారిటీ వర్గాలకు ఇచ్చే అవకాశం లేదని పార్టీ వర్గాలు చెబు తున్నాయి. ఈ క్రమంలో కూటమి కూడా.. బీసీ నాయకులకే మేయర్, డిప్యూటీ మేయర్ పదవులు ఇచ్చే అవకాశం ఉంది. కాగా.. ఈ ప్రక్రియ పూర్తి అయ్యేందుకు రెండు నుంచి మూడు వారాల సమయం పడుతుందని తెలుస్తోంది.

## బెజవాడ పోలీసుల అదిరిపోయే ఐడియా



**ఎన్టీఆర్ జిల్లా :**మన దేశంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ కూడా ఒకటి. ఏటా రోడ్లపై జరిగే ప్రమాదాల్లో వేలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారు. వీటి నివారణకు పోలీసులు, ప్రభుత్వాలు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా పూర్తి స్ధాయిలో ఫలితం ఉండటం లేదు. దీంతో ఎన్టీఆరి జిల్లా పోలీసులు మరో కొత్త విధానం అమలు చేస్తున్నారు. ఇది సత్ఫలితాలు ఇస్తోందని వారు చెప్తున్నారు.రాత్రి సమయాల్లో రోడ్ల ప్రమాదాల నివారణకు ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషనరేట్ సరికొత్త విధానం అమలు చేస్తోంది. రాత్రి సమయాలలో రోడ్డు ప్రమాదాలను నివారించాలన్న ఉద్దేశంతో తిరువూరు హైవే సమీపంలో స్టాప్, వాష్, రిఫ్రెష్ అండ్ గో కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రిపూట రోడ్డుపై వెళ్తున్న వాహనాల్ని పోలీసులు ఆపుతారు. డ్రైవర్ ను కిందకు దించి మొహం కడిగిస్తారు. అనంతరం స్నాక్స్ ఇస్తారు. అనంతరం తిరిగి పంపించేస్తారు.. తద్వారా అలసిపోయిన డ్రైవర్లు అలర్ట్ అవుతారని పోలీసులు చెప్తున్నారు.రాత్రి సమయాలలో ప్రధాన రహదారుల గుండా ప్రయాణించే వాహన డ్రైవర్లు నిద్రలేకుండా ఎక్కువ దూరాలకు ప్రయాణించడం వలన తెల్లవారు జామున 3 గంటల నుండి 5 గంటల ప్రాంతాలలో నిద్రలోకి చెప్తున్నారు.

## బీఆర్ఎస్ నేతల మధ్య రజతోత్సవ సభ చిచ్చు

**మహబూబాబాద్ :** బీఆర్ఎస్ నేతల మధ్య రజతోత్సవ సభ చిచ్చు పెట్టింది. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు జనాన్ని తరలించే సన్నాహక ప్రక్రియలో భాగంగా నేతల మధ్య ఐక్యత లోపించడంతో వివాదం రాజుకుంది. ఇంతకు ఆ నేతలేవరంటే.. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు. రజతోత్సవ సభ జిల్లా సమన్వయ కర్తగా వ్యవహరిస్తున్న.. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌పై




సొంత పార్టీ ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు తీవ్ర విమర్శలు చేశారు.మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ సమన్వయం చేయడంలో విఫలమవుతున్నారని ఎమ్మెల్సీ రవీందర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరికి వారే యమునా తీరుగా వ్యవహరించడం సరైంది కాదని అన్నారు. సమన్వయ కర్తగా సత్యవతి రాథోడ్ పార్టీ శ్రేణులను అందరిని కలుపుకొని పోవాలని ఈ సందర్భంగా సూచించారు.

# అక్రమ నిర్మాణం.. అడ్డుకోని అధికారులు. !

## తనకు పలువురు అండదండలు ఉన్నాయంటూ ప్రచారం.!

## H A L కాలనీలో అక్రమ నిర్మాణం పై వస్తున్న విమర్శలు.!



OFFICE OF THE GREATER HYDERABAD MUNICIPAL CORPORATION    TG-bPASS

TG-bPASS - BUILDING PERMIT ORDER

To,

Sri. KALLURI SUBRAMANYAM
S/o KALLURI SITA RAMA MURTHY
H.No. 7-1-276/40/1, SUBRABATH NAGAR COLONY, BALKAMPET, AMEERPET, HYDERABAD

| | |
|---|---|
| Application No / Permit No | 472743/GHMC/0773/2025 |
| Permit No. | 472743/0674/GHMC/2025 |
| Date | 27-01-2025 |

Sir/Madam,

Sub: Greater Hyderabad Municipal Corporation - Construction of Individual Residential Building consisting of Stilt for Parking + 2 Upper Floor to an extent of 167.2 Sq.Meters (199.97 Sq.Yds)situated at Plot No: 663/PART, 664/PART AND 665/PART, Locality: GAJULARAMARAM, Survey No: 219, Gajularamaram(V), Gajularamaram Circle 26, Kukatpally Zone, Quthbullapur(M), GHMC, Medchal - Malkajgiri(Dist) - Building Permission-Instant Approval issued - Reg

Ref:
1. Your Application dated: 27-01-2025
2. G.O.Ms.No.168, MA&UD, dt.07-04-2012 and its time to time amendments.

Your application for individual Residential building permission submitted in the reference cited has been sanctioned based on the Self Certification given by you as detailed below and subject to conditions mentioned therein:

| | | | | |
|---|---|---|---|---|
| A | APPLICANT DETAILS | | | |
| 1 | Name | Sri KALLURI SUBRAMANYAM | | |
| B | SITE DETAILS | | | |
| 1 | Survey No | 219 | Plot No | 663/PART, 664/PART AND 665/PART |
| 2 | Unapproved Layout | N/A | | |
| 3 | Street/Road | N/A | Locality | GAJULARAMARAM |
| 4 | Village Name | Gajularamaram | | |
| 5 | Circle Name | Gajularamaram Circle 26 | | |
| 6 | Mandal Name | Quthbullapur | | |
| 7 | Zone Name | Kukatpally Zone | | |

**కుత్బుల్లాపూర్ : ఏప్రిల్ 20 (పీపుల్స్ న్యూస్)**

గాజులరామారం సర్కిల్ 26 పరిధిలో అక్రమ నిర్మాణాలు కళ్ళకు కట్టినట్లు కనిపిస్తున్నప్పటికీ అధికారులు మాత్రం వాటిపై చర్యలు తీసుకున్నందుకు ఆసక్తి చూపడం లేదు. అక్రమ సంపాదన అలవాటు పడిన అధికారులు అక్రమ నిర్మాణాలు దగ్గర పెద్ద మొత్తంలో డబ్బులను వసూలు చేస్తూ వేతనం కంటే మరో ఐదు రెట్లు సంపాదిస్తున్నట్లు ప్రజల విమర్శిస్తున్నారు. H A L కాలనీలో ఓ యజమాని టౌన్ ప్లానింగ్ నుండి G+2 నిర్మాణ అనుమతులు తీసుకొని అనంతరం G+4 నిర్మిస్తున్నారు. అదనంగా రెండు అంతస్తులు నిర్మించినప్పటికీ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు తప్ప, అక్రమ నిర్మాణానికి కనీసం నోటీసులు కూడా ఇవ్వలేదని ప్రజల మండిపడుతున్నారు. ఇది ఎలా ఉండగా అక్రమ నిర్మాణం అంతటితో ఆగకుండా మరో అంతస్తును పెంచే పనిలో ఉన్నట్లు స్పష్టమవుతుంది.

**సెక్షన్ అధికారులు ఉన్నట్టా లేనట్టా..!?**

పట్టణ ప్రణాళిక విభాగపు అధికారులు అక్రమ నిర్మాణాలను ఎప్పటికప్పుడు తనిఖీలు చేసి వాటిపై చర్యలు తీసుకోవాల్సిన వారు, క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించకుండా కేవలం ధనార్జన లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ప్రజలు విమర్శిస్తున్నారు. ఒక పేదవాడు రేకుల గుడిసె వేసుకుంటే ఉరుకులు పరుగులతో కూలగొట్టే అధికారులు మరి అక్రమంగా అంతస్తులు పెంచి నిర్మిస్తుంటే మరి అధికారుల్లో కదలిక ఎందుకు రావడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**తనకొచ్చే ఇబ్బందేం లేదంటున్న నిర్మాణదారుడు..?**

గాజులరామారం సర్కిల్ 26 పరిధిలోని H A L కాలనీలో సదరు నిర్మాణదారుడు అక్రమ నిర్మాణం చేపడుతూ తను అధికారులను స్థానిక పెద్దలను ప్రసన్నం చేసుకున్నానని తనకు ఇప్పుడు వచ్చే ప్రమాదం ఏమీ లేదంటూ సన్నిహితుల వద్ద ప్రగల్భాలు పలుకుతున్నట్లు తెలుస్తుంది. సదరు అక్రమ నిర్మాణదారుడు ఇంత బహిరంగంగా తాను అందరిని మేనేజ్ చేశానని అర్థంతో ప్రచారం చేసుకున్నప్పటికీ దీనిపై టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు కౌంటర్ ఇవ్వడం లేదు, ఎందుకు అక్రమ నిర్మాణపై చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఒకవేళ నిజంగా టౌన్ ప్లానింగ్ అధికారులకు ఎలాంటి పాత్ర లేకపోతే మరి అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకున్నందుకు వెనకడుగు ఎందుకు వేస్తున్నారో .. తెలపాలంటూ ప్రజలు నిలదీస్తున్నారు.


పీపుల్స్ న్యూస్
www.peoplesnews.in
20 Apr 2025 - Page 4

H A L కాలనీలో
అక్రమ నిర్మాణం
- అనుమతి G+2 నిర్మాణం G+5.
- అధికారులను కలిశానంటున్న నిర్మాణదారుడు..!



## బాలినేని ఆపరేషన్ ఆకర్ష్ జనసేనలోకి కీలక వైసీపీ నేత



**అమరావతి:**వైసీపీ నుంచి జనసేనలోకి వెళ్లిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి.. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఆపరేషన్ ఆకర్ష్ వేగవంతం చేశారు. వైసీపీలో అసంతృప్త నేతలపై ఫోకస్ చేస్తున్న బాలినేని.. జనసేన బలోపేతమే లక్ష్యంగా వారిని పార్టీలోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. దీంతో వైసీపీలోని ఓ కీలక నేతతో మంతనాలు సాగిస్తున్నారని, ఆయన కూడా జనసేనలోకి వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారని అంటున్నారు. గత ఎన్నికల్లో టికెట్ ఇవ్వకపోవడంతోపాటు పార్టీకి భవిష్యత్తు లేదన్న అంచనాతో కందుకూరు మాజీ ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి వైసీపీకి బైబై చెప్పేస్తారని టాక్ వినిపిస్తోంది.అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీ పరిస్థితి మరింత అగమ్యగోచరంగా తయారవుతోంది. కీలక నేతలు ఒక్కొక్కరుగా వైదొలగుతుండటంతో పరిస్థితి మరింత దిగజారుతోందని అంటున్నారు. ప్రధానంగా వైసీపీ నుంచి ఇతర పార్టీల్లోకి వెళ్లిన నేతలు.. అక్కడ తమ ప్రాబల్యం పెంచుకునేందుకు ఇతర నేతలను పార్టీ ఫిరాయింపులకు ప్రోత్సహిస్తున్నారు. గతంలో వైసీపీలో కీలకంగా పనిచేసిన మాజీ మంత్రి బాలినేని ఈ కోవలో అందరికంటే ముందున్నట్లు ప్రచారం జరుగుతోంది. జనసేనలో చేరినప్పుడే ఉమ్మడి ప్రకాశం జిల్లాలో వైసీపీని ఖాళీ చేస్తానని ఆయన ప్రకటన చేశారు.ఇప్పుడు ఆ దిశగా అడుగులేస్తూ కందుకూరు మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డిని జనసేనలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు చెబుతున్నారు.ప్రకాశం జిల్లాకు చెందిన మహీధర్ రెడ్డి సీనియర్ నేత. 1989లో రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన ఆయన 2014 వరకు కాంగ్రెస్ లో కొనసాగారు. 2014లో వైసీపీలో చేరిన ఆయన కందుకూరు ఎమ్మెల్యేగా పనిచేశారు. 2019లో వైసీపీ టికెట్ ఇవ్వకపోవడంతో పోటీకి దూరంగా ఉండిపోయారు. 2009 నుంచి 2014 వరకు రాష్ట్రమంత్రిగా పనిచేసిన మహీధర్ రెడ్డి శాసనసభ్యుడిగా సేవలందించారు.

## టీజీఎస్ఆర్టీసీలో 3వేలకుపైగా ఉద్యోగాలు



**హైదరాబాద్ :**తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ భారీగా ఉద్యోగాలు భర్తీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. త్వరలోనే ఆర్టీసీలో 3,038 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. 3,038 ఉద్యోగాల భర్తీకి ఇప్పటికే ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని.. త్వరలోనే నోటిఫికేషన్ వేయడంతోపాటు సాధ్యమైనంత త్వరలోనే ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తున్నామని మంత్రి పొన్నం ఈ సందర్భంగా గుర్తు చేశారు. తద్వారా ఆర్టీసీలో మహిళా ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిందని, ఇప్పటి వరకు ఆర్టీసీలో 165 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని మంత్రి పొన్నం తెలిపారు. అంతేగాక, మహాలక్ష్మి కోసం కొత్త బస్సులు కొనుగోలు చేశామన్నారు.ఇప్పుడు ఉద్యోగాల భర్తీకి ఆర్టీసీ సన్నద్ధమైందని మంత్రి పొన్నం తెలిపారు. మొత్తం 3,038 ఉద్యోగాల్లో 2,000 డ్రైవర్ పోస్టులు, 743 శ్రామిక్ పోస్టులు, 84 డిప్యూటీ సూపరింటెండెంట్ (ట్రాఫిక్) పోస్టులు, 114 డిప్యూటీ సూపరింటెండెంట్ (మెకానికల్) పోస్టులు, 25 డిపో మేనేజర్, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ పోస్టులు, 18 అసిస్టెంట్ మెకానికల్ ఇంజినీర్ పోస్టులు, 23 అసిస్టెంట్ ఇంజినీర్ (సివిల్) పోస్టులు, 11 సెక్షన్ ఆఫీసర్ ( సివిల్) పోస్టులు, 6 అకౌంట్ ఆఫీసర్స్ పోస్టులు, 7 మెడికల్ ఆఫీసర్స్ జనరల్ పోస్టులు, 7 మెడికల్ ఆఫీసర్స్ స్పెషలిస్ట్ పోస్టులు ఉన్నాయని వివరించారు.ఈ పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేసి భర్తీ చేయనున్నట్లు మంత్రి పొన్నం పునరుద్ఘాటించారు.

## ఇండియాకు వచ్చేస్తానంటున్న ఎలన్ మస్క్



**అమెరికా:**టెస్లా , స్పేస్ ఎక్స్ సీఈవో ఎలోన్ మస్క్ భారతదేశాన్ని సందర్శించడానికి తన ఆసక్తిని వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో టెక్నాలజీ , ఆవిష్కరణలలో సహకారం గురించి చర్చించారు. ఈ ఫోన్ సంభాషణ భారతదేశంలో మస్క్ యొక్క వ్యాపార సామర్థ్యంతోపాటు పెట్టుబడుల గురించి ఊహాగానాలకు దారితీసింది.మస్క్ తన ఖాతాలో భారతదేశాన్ని సందర్శించడానికి ఎదురు చూస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది దేశం పట్ల ఆయన ఆసక్తిని సూచిస్తుంది. మోదీతో మస్క్ యొక్క చర్చలు సాంకేతికత ఆవిష్కరణలపై దృష్టి సారించాయి. ఇది కొత్త వ్యాపార భాగస్వామ్యాలను సూచిస్తుంది. మోదీ కూడా ప్రతిస్పందించారు. సాంకేతికత, ఆవిష్కరణలలో అమెరికాతో భారతదేశం యొక్క భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లడానికి నిబద్ధతను నొక్కి చెప్పారు.డోనాల్డ్ ట్రంప్ పరిపాలనలో మస్క్ యొక్క ప్రభావవంతమైన పాత్ర ఈ చర్చలకు రాజకీయ ప్రాముఖ్యతను జోడిస్తుంది. భారతదేశంలో టెస్లా కార్ల తయారీ కేంద్రం ఏర్పాటు చేయడం ద్వారా భారీ పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.

## ట్రంప్ నువ్వేమైనా రాజువా 3 నెలల్లో రెండోసారి వీధుల్లోకి ప్రజలు




**అమెరికా:**సరిగ్గా మూడు నెలల కిందట మొదలైంది ట్రంప్ ఈ కాలంలో ప్రపంచమంతా వణికి పోతోంది.. అమెరికా మాత్రం భగ్గుమంటోంది. స్వేచ్ఛకు ప్రాధాన్యం ఇచ్చే అమెరికన్లు మళ్లీ వీధుల్లోకి వచ్చారు.. గత నెలలో ఇలానే ఒకసారి ఆర్థిక రాజధాని న్యూయార్క్ నుంచి ఆ చివరన ఉండే అలాస్కా వరకు అమెరికన్లు ట్రంప్ నకు వ్యతిరేకంగా ఆందోళనలు చేశారు. మళ్లీ అదే తీరున నిరసనలు చేపట్టారు.చీటికీమాటికీ టారిఫ్ లు.. అదే పనిగా తీవ్ర వ్యాఖ్యలు.. ప్రత్యర్థులపై ఆగ్రహం.. వివిధ దేశాలతో తగాదాలు.. ఇదీ ట్రంప్ మూడు నెలల పాలన.. ఏదో దేశాన్ని ఉద్ధరిస్తాడని అనుకుని మళ్లీ పట్టం కడితే ట్రంప్ గొడవలు తేవడం తప్ప చేసిందేమీ లేదనే అభిప్రాయంతో ఉన్నారు అమెరికన్లు.మరో హ్యాండ్సాఫ్..ఇటీవల ట్రంప్ నకు వ్యతిరేకంగా అమెరికన్లు చేపట్టిన నిరసనల్లో'హ్యాండ్సాఫ్' అంటూ నినదించారు. ఒకవిధంగా చెప్పాలంటే అమెరికాలో రిపబ్లికన్ల పాలనలో జరిగిన అతి పెద్ద నిరసన ఇదే అంటారు. ఇప్పుడు మరో హ్యాండ్సాఫ్ కు దిగారు ప్రజలు. అప్పటిలాగానే వీధుల్లోకి వచ్చి ప్లకార్డులు ప్రదర్శిస్తూ ట్రంప్ నకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు.ఇప్పుడు రాజులు ఎవరూ లేరు..ట్రంప్ నకు వ్యతిరేకంగా కొంతకాలం కిందట హ్యాండ్సాఫ్ అంటూ నినదించిన అమెరికన్లు ఇప్పుడు 'అమెరికా రాజులు ఎవరూ లేరు' అంటూ న్యూయార్క్ సెంట్రల్ లైబ్రరీ ఎదుట గుమిగూడారు. అంతేకాదు.. 'ఈ దౌర్జన్యాన్ని ఎదిరించండి' అంటూ నినాదాలు చేశారు.


## బెంగళూరు ఎయిర్‌పోర్ట్‌లో విమానాన్ని ఢీ కొన్న టెంపో..



**బెంగళూరు:**బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆగి ఉన్న ఇండిగో విమానాన్ని టెంపో ట్రావెలర్‌ను ఢీకొట్టింది. శుక్రవారం మధ్యాహ్నం ఈ ఘటన జరిగింది. బెంగళూరు విమా నాశ్రయ ప్రతినిధి మాట్లాడుతూ, గ్రౌండ్ హ్యాండ్లింగ్ ఏజెన్సీకి చెందిన టెంపో ట్రావెలర్ నియంత్రణ కోల్పోయి విమానాన్ని ఢీకొట్టిందని తెలిపారు. ఈ ప్రమాదంలో టెంపో ట్రావెలర్ డ్రైవర్ గాయాలపాలవడంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు అధికారులు. ఇంజిన్ తనిఖీ కోసం విమానాన్ని ఆల్ఫా పార్కింగ్ బే 71 వద్ద నిలిపి ఉండగా ఈ ప్రమాదం జరిగింది.డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని.. దీనిపై దర్యాప్తు ప్రారంభించామని ఇండిగో ఒక ప్రకటనలో తెలిపింది. శుక్రవారం మధ్యాహ్నం 12:15 గంటల ప్రాంతంలో టెంపో ట్రావెలర్ ఆగి ఉన్న ఇండిగో విమానం కింద భాగాన్ని ఢీకొట్టింది. సిబ్బందిని దించుతున్నప్పుడు ప్రయాణికుడు నియంత్రణ కోల్పోవడంతో ఈ ప్రమాదం జరిగింది. ఇంజిన్ నిర్వహణ కోసం విమానాన్ని ఆల్ఫా పార్కింగ్ బే 71 వద్ద నిలిపి ఉంచారు.

# ఆరితేరిన అక్రమ నిర్మాణదారులు..!

### - అనుమతులు కంటే.. అధిక అంతస్తులు నిర్మాణం.!
### - పేరు గొప్ప ఊరు దిబ్బన్నట్లు తయారైన టౌన్ ప్లానింగ్.!



TS-bPASS

OFFICE OF THE DUNDIGAL MUNICIPALITY
MEDCHAL - MALKAJGIRI DISTRICT

TS-bPASS - BUILDING PERMIT ORDER U/S.174(2) OF TELANGANA MUNICIPALITIES ACT 2019
(WITHOUT MORTGAGE)

To
Sri. BONDALAPATI RAJESH
S/o SRI.B.VENKATESWARA RAO
PLOT NO.352,GOKUL PLOTS,VENKATA RAMANA COLONY,KUKATPALLY,
HYDERABAD -500085,TELANGANA STATE.

| | |
|---|---|
| Application No / Permit No | 235583/DUND/1003/2022 |
| DATE | 02-12-2022 |

Sir/Madam,
**Sub:** **Dundigal Municipality, Medchal - Malkajgiri** District - Permission for construction of Individual Residential Building consisting of **Ground Floor + 1 Upper Floor** situated at **Plot No: 49/PART(SOUTHERN SIDE PORTION), Street/Road: AKASH MEADOWS, Colony: AKASH MEADOWS, Survey No: 525,733,734,737,739,739/PART,740,741/PART & 741, Dundigal(V), Dundigal-Gandimaisamma(M), Dundigal, Medchal - Malkajgiri(Dist)** in an extent of **125.42 Sq.Mtrs (150 Sq.Yds).** Building Permit Order- Issued - Reg

**Ref:**
1. Your Application 235583/DUND/1003/2022, dated: 02-12-2022
2. G.O.Ms.No.168, MA & UD, dt.07-04-2012.
3. G.O.Ms.No.7, MA & UD, dt.05-01-2016.
4. G.O.Ms.No. 62 MA & UD, dt. 21.03.2020.

Your application for individual residential building permission submitted in the reference cited has been sanctioned based on the self-certification given by you as detailed below and subject to conditions mentioned therein

| | | |
|---|---|---|
| A | APPLICANT DETAILS | |
| 1 | Name | Sri. BONDALAPATI RAJESH |
| B | PLOT DETAILS | |
| 1 | Plot No | 49/PART(SOUTHERN SIDE PORTION) |
| 2 | Survey No | 525,733,734,737,739,739/PART,740,741/PART & 741 |
| 3 | Approved LRS | 2622/LPS/HMDA/Plg./2008 |
| 4 | Street/Road | AKASH MEADOWS |
| 5 | Village Name | Dundigal |
| 6 | Town / City | Dundigal |
| 7 | Mandal | Dundigal-Gandimaisamma |
| 8 | District | Medchal - Malkajgiri |
| C | DETAILS OF PERMISSION SANCTIONED | |
| 1 | Extent of Plot | 125.42 Sq.Mtrs (150 Sq.Yds) |
| 2 | Road affected area | 0 Sq. Yards |
| 3 | Net Plot Area | 150.0 Sq. Yards |
| 4 | Height (Mts) | 6 |
| 5 | Setbacks | |
| | a. Front setback (Mts) | 1.5 |

**కుత్బుల్లాపూర్ : ఏప్రిల్ 20 (పీపుల్స్ న్యూస్)**
క్షేత్రస్థాయిలో అక్రమ నిర్మాణాలను గుర్తించి ఎప్పటికప్పుడు వాటిపై చర్యలు తీసుకోవలసిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వలన రోజు రోజుకు అంతస్తులు పెరుగుతున్నాయి. దుండిగల్ గండి మైసమ్మ మున్సిపాలిటీ పరిధిలోని ఆకాశమెడోస్ లోని ప్లాట్ నెంబర్ 49 లో అక్రమ నిర్మాణం జరుగుతున్న అధికారులు మాత్రం తూతూ మంత్రంగా నోటీసులు అందజేసి చేతులు దులుపుకుంటున్నట్లు తెలుస్తోంది. బాధ్యత కలిగిన అధికారులే బద్ధకస్తులుగా మారి అక్రమ




నిర్మాణాలకు అండగా నిలుస్తున్నట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు.

**నోటీసు ఇస్తే.. నిర్మాణం కొనసాగవచ్చా..!**
దుండిగల్ గండి మైసమ్మ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణానికి టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు అందజేసిన తర్వాత కూడా నిర్మాణదారులు పనులు నిలిపివేయకుండా కొనసాగిస్తున్నారంటే, టౌన్ ప్లానింగ్ అధికారులు ఇస్తున్న నోటీసులకు అర్థం ఏందో తెలపాలని సామాన్య ప్రజలు కోరుతున్నారు. నిర్మాణదారుడు అక్రమంగా నిర్మిస్తున్నాడని గుర్తించి నోటీసులు అందజేసిన తర్వాత కూడా పనులు శరవేగంగా జరుగుతున్నాయి అంటే అందుకు కారణం నిర్మాణ యజమాని, ఆ ప్రాంతంలో పనిచేసే టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారదే బాధ్యత ని ప్రజలు గుర్తు చేస్తున్నారు.

**అక్రమ నిర్మాణాన్ని సీజ్ చేసే హక్కు లేదా..!**
ఏదైనా అక్రమ నిర్మాణం జరిగితే దానిని క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకోవలసిన శాఖ తమకేం తెలియదు అన్నట్లు



వ్యవహరిస్తోంది. అక్రమ నిర్మాణాలను తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాల్సిన వారు అక్రమ సంపాదనకు అలవాటు పడి పెద్ద మొత్తంలో సంపాదిస్తున్నట్లు ప్రజలు పేర్కొంటున్నారు. అక్రమ నిర్మాణానికి నోటీసులు ఇచ్చినా కూడా సదరు నిర్మాణదారుడు నుండి ఎలాంటి స్పందన లేకుండా యదొచ్చుగా నిర్మాణాన్ని కొనసాగించడం వెనుక రహస్యం ఉన్నట్లు ప్రజలు పేర్కొంటున్నారు. అసలు అక్రమ నిర్మాణానికి నోటీసులు అందజేసిన తర్వాత నిర్మాణ పనులు ఆపవలసిన ఆవశ్యకత ఉంది. అలా కాకుండా నిర్మాణదారుడు మొండికేసి నిర్మాణం కొనసాగిస్తూ ఉంటే ఆ భవనాన్ని అధికారులు సీజ్ చేసే హక్కు ఉందా లేదా ప్రజలు అడుగుతున్నారు. ఇప్పటికైనా దుండిగల్ గండి మైసమ్మ మున్సిపాలిటీ అధికారులు తక్షణమే స్పందించి అక్రమ నిర్మాణాన్ని సీజ్ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఏపీలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల




**అమరావతి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం.. నిరుద్యోగులకు శుభవార్త తెలియజేసింది. ఎప్పుడెప్పుడా అంటూ ఎదురు చూస్తూ వస్తోన్న మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను కొద్దిసేపటి కిందటే విడుదల చేసింది.దరఖాస్తులను దాఖలు చేయడానికి అభ్యర్థులు ఆయా వెబ్‌సైట్‌లను సందర్శించాలి. కొత్త యూజర్లు తప్పనిసరిగా యూజర్ ఐడీని క్రియేట్ చేసుకోవాల్సి ఉంటుంది. దీనికోసం అందులో సూచించిన ఫామ్‌ను నింపాలి. అది భర్తీ చేసిన తరువాత వారి రిజిస్టర్డ్ మొబైల్ నంబర్లకు యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ అందుతుంది.యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ అందిన తరువాత 2025 అప్లికేషన్ ఫామ్‌లో సూచించిన ప్రొఫైల్‌లో తమ పూర్తి వివరాలను పొందుపరచాలి. ఫొటో తప్పనిసరి. దీనితో సెక్షన్ 1 పూర్తి అయినట్టవుతుంది. ఆ తరువాత సెక్షన్ 2లోకి వెళ్లాలి. సెక్షన్ 2లో అభ్యర్థులు తమ అకడమిక్, విద్యార్హతలను పొందుపరచాలి. 4 నుంచి 10వ తరగతి వరకు ఏ జిల్లాల్లో చదివారో అందులో క్షుణ్ణంగా వివరించాలి. అండర్ గ్రాడ్యుయేట్ అయితే- అక్కడ చూపించిన యూజీ అనే బటన్ ప్రెస్ చేయాలి. దీని తరువాత వివరాలను అందులో మెన్షన్ చేయాలి. దరఖాస్తు ప్రక్రియ పూర్తి కావడానికి ఇది అవసరం. అదనపు అర్హతలు ఏవైనా ఉంటే ఇందులో స్పష్టంగా వెల్లడించాల్సి ఉంటుంది. దీనితో దరఖాస్తు ఫామ్ పూర్తిగా నింపినట్టవుతుంది. సబ్మిట్ బటన్ నొక్కడానికి ముందు తాము అందజేసిన వివరాలన్నింటినీ అభ్యర్థులు సరి చూసుకోవాలి. ఏవైనా తప్పులు ఉంటే అక్కడే ఎడిట్ చేసుకోవచ్చు. అనంతరం చెక్ బాక్సులను టిక్ చేయాలి.ఆ తరువాత సెక్షన్ 3 ఓపెన్ అవుతుంది. ఇందులో- అభ్యర్థులు తమ జిల్లా, జోన్‌ను ఎంపిక చేసుకోవాలి. ఏ జిల్లాల్లో, ఏ సబ్జెక్టుల్లో ఎన్ని డీఎస్సీ పోస్టులు ఉన్నాయనేది ఇక్కడ చూడొచ్చు. పరీక్షా కేంద్రాన్ని ఇక్కడే సెలెక్ట్ చేసుకోవచ్చు.

## దారుణంగా హింసించారు జగన్ ప్రభుత్వం వెయ్యిరెట్లు బెటర్

**గోదావరి జిల్లా :**పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతి.. రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించింది. ఆయన మరణంపై అన్ని కోణాల్లోనూ దర్యాప్తు జరిపించాలనే డిమాండ్ ఊపందు కుంటోంది. ఆయన హత్యకు గురై ఉండొచ్చనే అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి.తూర్పు గోదావరి జిల్లా చాగల్లులో క్రైస్తవ మహాసభలకు హాజరు కావడానికి బుల్లెట్‌పై రాజమండ్రికి బయలుదేరిన ఆయన అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయం తెలిసిందే. సోమవారం రాత్రి రాజమండ్రి సమీపంలోని కొంతమూరు వద్ద రోడ్డు పక్కన ఆయన మృతదేహాన్ని గుర్తించారు.ప్రవీణ్ శరీరంపై గాయాలు ఉండటం, బలమైన వస్తువులతో కొట్టినట్టు కనిపించడం వల్ల పలు అనుమానాలు వ్యక్తం అయ్యాయి. గుర్తు తెలియని వ్యక్తులెవరైనా ఆయనను హత్య చేసి, రోడ్డు ప్రమాదంగా సృష్టించే ప్రయత్నం చేసి ఉండొచ్చంటూ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై ఆందోళనలు వ్యక్తం అయ్యాయి.పాస్టర్ ప్రవీణ్ మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే అటు క్రైస్తవ సంఘాలు, పాస్టర్లు కూడా పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగారు అప్పట్లో. దీనిపై రాష్ట్ర



ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరిపించాల్సిన అవసరం ఉందంటూ డిమాండ్ చేశారు. పాస్టర్ ప్రవీణ్ మృతి ఉదంతం.. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయనడానికి నిలువెత్తు నిదర్శనమంటూ విమర్శించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, మంత్రి నారా లోకేష్.. పాస్టర్ ప్రవీణ్ మృతిపై దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ పరిణామాలన్నింటిపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించింది. ప్రవీణ్‌ది రోడ్డుప్రమాదమేనంటూ పోలీసులు నిర్ధారించారు. ప్రవీణ్ పగడాల రోడ్డు ప్రమాదంలో మరణించలేదని, అయనది హత్యేనంటూ పలువురు క్రైస్తవ సంఘాల ప్రతినిధులు ఆరోపించారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ మండలం కొంతమూరు-దివాన్ చెరువు రోడ్డులో పెద్ద ఎత్తున కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు.అమలాపురం లోక్‌సభ మాజీ సభ్యుడు జీవీ హర్షకుమార్ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం సాయంత్రం వేలాది మంది క్రైస్తవులు ప్రవీణ్ మరణించిన స్థలానికి ర్యాలీగా చేరుకున్నారు. ఆయన ఫొటోకు నివాళి అర్పించారు. హర్షకుమార్, ఆయన కుమారుడు జీవీ శ్రీరాజ్‌తో పాటు ఏపీ, తెలంగాణకు చెందిన పలు క్రైస్తవ సంఘాల ప్రతినిధులు ఇందులో పాల్గొన్నారు.కొవ్వొత్తులతో ర్యాలీ చేస్తుండగా వారిని పోలీసులు అడ్డుకున్నారు. హర్షకుమార్‌తో పాటు పలువురు నాయకులను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టును అడ్డుకోవడానికి ప్రయత్నించారు. పోలీసులను ప్రతిఘటించారు. వారితో వాగ్వివాదానికి దిగారు.

## తిరుమలలో భక్తులు ఆ పనులు మానుకోవాలి



**తిరుమల:** తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. శ్రీవారిని దర్శించుకోవడానికి దేశం నలుమూలల నుంచి వచ్చే భక్తులతో క్రిక్కిరిసిపోతోంది. శుక్రవారం నాడు 58,519 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 30,360 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు.ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.27 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయాయి. ట్రావెలర్స్ బంగళా వరకు క్యూలైన్ ఏర్పడింది. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 24 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లు, క్యూ లైన్‌లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది, శ్రీవారి సేవకులు అన్నప్రసాదాలు, మజ్జిగ, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు.కాగా- పవిత్ర పుణ్య క్షేత్రమైన తిరుమలలో భక్తులు తాము ప్రయాణం చేసే వాహనాల నుండి రోడ్లపై చెత్తను విసరడం మానుకోవాలని టీటీడీ అదనపు కార్యనిర్వహణాధికారి సీహెచ్ వెంకయ్య చౌదరి విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ తిరుమలలో భాగంగా శనివారం ఉదయం మొదటి ఘాట్ రోడ్‌లోని కుంకాల పాయింట్ వద్ద ఆయన సిబ్బందితో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలలో ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉన్నప్పటికీ వాహనదారులు ప్లాస్టిక్ కవర్లు, తిను బండారాలు, వాటర్ బాటిళ్లను తీసుకొచ్చి రోడ్ల పక్కన విసిరి వేస్తోన్నారని చెప్పారు. దీంతో కొంతకాలంగా పెద్ద ఎత్తున చెత్త పోగయ్యిందని తెలిపారు. స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమలలో భాగంగా మొదటి ఘాట్ రోడ్డులో ఈ చెత్తను తొలగించాలని నిర్ణయించామని చెప్పారు.ఈ కార్యక్రమంలో 400 మంది టీటీడీ సిబ్బందితో పాటు పోలీసులు, తిరుమల స్థానికులు స్వచ్ఛందంగా వచ్చి ఈ కార్యక్రమంలో భాగమయ్యారని చెప్పారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం

**-వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**
**-ఫీనిక్స్ ఫౌండేషన్ మరియు శంకర కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో**



**/చేర్యాల, జనగామ:**ఉచిత కంటి వైద్య శిభిరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరం అనేది చాలా గొప్ప కార్యక్రమం గతంలో కెసిఆర్ ఎర్రవెల్లి గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించి చాలామంది వయసుతో సంబంధం లేకుండా కంటి సమస్యలతో బాధపడుతున్న విషయం తెలుసుకొని కంటి వెలుగు కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించారు ఈ కార్యక్రమం భారతదేశంలోనే కాదు ప్రపంచంలోనే అతిపెద్ద కళ్ళను స్క్రీనింగ్ చేసిన కార్యక్రమం కంటి వెలుగు అని అన్నారు అరవై ఏళ్లు పైబడిన వారు తమ జీవితం సాఫీగా ముందుకు సాగాలంటే వారి పని వారు చేసుకోవాలంటే కళ్ళు బాగుండాలి వారందరికీ ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ చేయించాలని బొంగు రాజేందర్ రెడ్డి చాలా చక్కని కార్యక్రమం నిర్వహిస్తున్నారు . ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మండలం నుండి రెండు వందల యాభై, మందికి డాక్టర్లు కంటి పరీక్షలు నిర్వహించారు వారికీ కావలసిన మాత్రలు అందించారు అందులో ఎనబయ్ ఐదు, మందికి ఆపరేషన్లు అవసరమని డాక్టర్లు పరీక్షించి చెప్పారు వారికిని దగ్గరుండి హైదరాబాద్ తీసుకువెళ్లి ఆపరేషన్ చేయించే బాధ్యత మన బొంగు రాజేందర్ రెడ్డి తీసుకుంటున్నారు ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న వారికి మీ తరఫున నా తరఫున మరియు వారికి సహకరిస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ప్రజలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఏపీ సీఎం జన్మదిన సందర్భంగా ఆలయంలో అర్చన చేయించిన రెడ్డివారి గురవారెడ్డి...





**ఏర్పేడు మండలం..:** ఆదివారం జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్ నిర్మాణ కర్త నవ్యాంధ్ర నిర్మాత అమరావతి సృష్టికర్త అయినటువంటి జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాన్యశ్రీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన సందర్భంగా శ్రీకాళహస్తి లోని సూర్య భగవాన్ ఆలయం నందు ఆదివారం వారి అత్యంత ప్రసిద్ధమైన రోజు ఆయన సందర్భంగా ఈరోజు పెద్దలు నారా చంద్రబాబునాయుడు పేరుమీద ప్రత్యేక అభిషేకము ప్రత్యేక పూజా కార్యక్రమాలను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి రెడ్డి వారి గురవారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించి అనంతరం శ్రీకాళహస్తిలో ప్రసిద్ధి చెందినటువంటి ఈశ్వర ఆలయం నందు రాష్ట్ర అధికార రెడ్డి వారి గురవారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా నారా చంద్రబాబునాయుడు పేరుమీద ప్రత్యేకంగా పూజా కార్యక్రమాన్ని నిర్వహించి మృత్యుంజయ పద్మ చంద్రబాబు నాయుడు అన్ని విధాల శ్రేయస్సు కలగాలని ఈ జన్మదినం వారికి మంచి జరగాలని రాష్ట్రానికి వారి ద్వారా మంచి జరగాలని కోరుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురవారెడ్డి తో పాటు రాష్ట్ర కార్యదర్శులు గాలి చలపతి నాయుడు గుమ్మడిపూడి దశరదాచారి సీనియర్ నాయకులు పేట బాలాజీ రెడ్డి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు పార్లమెంటు యువత అధికార ప్రతినిధి రాఘవులు యాదవ్ మండల బీసీ సెల్ అధ్యక్షులు మునయ్య పట్టణ కార్యనిర్వక కార్యదర్శి వజ్రం కిషోర్ పార్టీ నాయకులు చంద్ర రెడ్డి సోమశేఖర్ యాదవ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని ఆ యొక్క శ్రీకాళహస్తీశ్వరుడు జ్ఞాన ప్రసూన నంబ ఆశీస్సులు సూర్య భగవానుని దీవెనలు చంద్రబాబు నాయుడు ఉండాలని మనసారా కోరుకున్నారు

## సత్తుపల్లి డిస్పెన్సరీని ఏరియా హాస్పిటల్ గా ఆధునికరించాలి


**బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్..**



**సత్తుపల్లి ఏప్రిల్ 20:**సింగరేణి స్థానిక సత్తుపల్లి పట్టణంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు సింగరేణి జె.వి.ఆర్ డిస్పెన్సరీని సందర్శించిన బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్, ఐ.ఎన్.టి.యు.సి నాయకులు. డిస్పెన్సరీ ఉద్యోగులతో వలు సమస్యలపై చర్చించారు. డిస్పెన్సరీని అన్ని వసతులతో కూడిన ఏరియా హాస్పిటల్ గా ఆధునికరించాలని తీగల క్రాంతి కుమార్ డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ సత్తుపల్లిలో బొగ్గు ఉత్పత్తి ప్రారంభించి సుమారు 20 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఉద్యోగులకు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారు. 2014 లో సత్తుపల్లిలో సింగరేణి యాజమాన్యం డిస్పెన్సరీని ఏర్పాటు చేశారు. డిస్పెన్సరీలో అనేక సమస్యల వల్ల ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని ముఖ్యంగా డిస్పెన్సరీలో మరియు సంజీవని అంబులెన్స్ లో కార్డియాక్ మానిటర్ ఏర్పాటు చేయాలని , డిస్పెన్సరీ కి వచ్చే ఉద్యోగులకు వెయిటింగ్ రూమ్ , డిస్పెన్సరీ స్టాఫ్ బైక్ షెడ్ , మ్యాన్ పవర్ , స్టాఫ్ నర్స్,స్వానెంజర్ లను ఏర్పాటు చేయాలని కోరారు. సత్తుపల్లిలో సింగరేణి సంస్థ అనుబంధ ప్రైవేట్ ఓబీ కంపెనీలలో సుమారు 3500 మంది కార్మికులు వారి కుటుంబ సభ్యులు నివసిస్తున్నారు.సింగరేణి సంస్థకే తలమానికంగా సత్తుపల్లి నుండి సుమారు 15 మిలియన్ టన్నులకు ఉత్పత్తి మరియు రవాణా చేస్తున్న సందర్భంగా ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు.సంబంధిత సింగరేణి యాజమాన్యం , అధికారులు స్పందించి డిస్పెన్సరిని అన్ని వసతులతో ఆధునికరించి , ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి ) , నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ సి.హెచ్.పి ) కోటేశ్వరరావు ( ఇంచార్జ్ ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ ఓసి ) ఐ.ఎన్.టి.యు.సి కమిటీ నాయకులు పొట్టి కిరణ్ , రషీద్ , అశోక్ , సతీష్ , ప్రమీల ఇతర ముఖ్య నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు అని తెలియజేశారు.

## యదేచ్ఛగా తరలిపోతున్న..పట్టించుకునే అధికారులే కరువయ్యారు...

**ఇసుకను తోడేస్తున్నారు**
**రాత్రి పగలు తేడా లేకుండా**
**జెసిబి లతో తెల్ల బంగారాన్ని తోడేస్తున్నారు.**





**శ్రీకాళహస్తి నియోజకవర్గం:** రాష్ట్ర ప్రభుత్వం ఇసుక ఫ్రీ అని చెప్పడంతో అడ్డు అదుపు లేకుండా తరలిస్తున్నారు. నిరుపేదలు ఇల్లు నిర్మించుకోవడానికి ఇసుకను అధిక డబ్బుల తో కొనలేకపోతున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ఇసుక ఫ్రీ పాలసీని తీసుకొచ్చారు. ఇదే అదునుగా చూస్తున్న శ్రీకాళహస్తి నియోజకవర్గం లో తెలుగు తమ్ముళ్లు రాత్రి పగలు తేడా లేకుండా జెసిబి లతో టిప్పర్లు, ట్రాక్టర్లకు నింపి తరలిస్తున్నారు. ఒక్క కాళహస్తి నియోజకవర్గమే కాదండోయ్ పక్కన ఉన్న సత్యవేడు నియోజకవర్గం లో కూడా ఇదే తంత జరుగుతుందని సమాచారం. కూలీలతో ట్రాక్టర్లకు ఇసుకను నింపుకొని తన సొంత నియోజకవర్గంలో గృహాలు నిర్మించుకున్న వారికి ఇసుకను తోలాలి. అలాకాకుండా ఏకంగా జెసిబి లు హిటాచీలు పెట్టి తరలిస్తుంటే సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంలో నిజంగా ఈ ఇసుకాసుల వెనక ఓ బడా నాయకుడు ఉన్నాడనే సందేహాలు మెండుగా ఉన్నాయి. అని ఆరోపణలు వెల్లవెత్తుతున్నాయి. శ్రీకాళహస్తి మండలంలోని మునిలపేడు బ్రిడ్జి దగ్గర నుంచి సుబ్బానాయుడు కండ్రి వరకు ప్రతిరోజు జెసిబి తో ఇసుకను తోడుస్తు స్థానిక బడా నాయకులు పేర్లు చెప్పుకుంటున్నారు.

## సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న...

## ఎమ్మెల్యే పులివర్తి నాని...







**తిరుపతి జిల్లా:**చంద్రగిరి నియోజకవర్గంలో ఘనంగా టిడిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు. భాకరాపేటలో ఎస్.వి ఆటో యూనియన్ డ్రైవర్ల నిర్వహించిన చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే. యర్రావారిపాలెం మండలం ఉదయమాణిక్యం గ్రామంలో నిర్వహించిన నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే ఘన స్వాగతం పలికిన కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు మహిళలు.ముందుగా ఉదయమాణిక్యం గ్రామంలోని శివాలయంలో చంద్రబాబు నాయుడు పేరిట జరిగిన ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే పులివర్తి నాని , కూటమి నాయకులు.భారీ కేక్ ను కట్ చేసి నాయకులకు, కార్యకర్తలు ,మహిళలకు పంచి పెట్టిన ఎమ్మెల్యే పులివర్తి నాని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా రాష్ట్ర ముఖ్యమంత్రి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం అభినందనీయం అని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గాన్ని ప్రత్యేకంగా చూస్తూ ఎమ్మెల్యేగా నేను ఏ అభివృద్ధి కార్యక్రమం గుర్చి అడిగినా లేదు అనకుండా అనుమతులను మంజూరు చేస్తున్నారని కొనియాడారు. చంద్రగిరి నియోజకవర్గం పైన ఆయనకు ఉన్నటువంటి ప్రేమ అటువంటిదని అన్నారు. యర్రావారిపాల్యం మండలం ఉదయమాణిక్యం గ్రామంలోని శివాలయంలో చంద్రబాబు నాయుడు పేరిట ప్రత్యేక పూజలు లు నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం చంద్రబాబు నాయుడు జన్మదిన పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుదీర్ఘంగా 40 ఏళ్లకు పైగా రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఇబ్బందులు, రాష్ట్ర ప్రజల కోసం ,వారి అభివృద్ధి కోసం నిరంతరం ఆలోచించే మహోన్నత వ్యక్తి మన నారా చంద్రబాబునాయుడు అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని నిరంతరం రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో వివిధ సంస్థల ప్రతినిధులతో మాట్లాడు తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టిస్తూ ఉద్యోగ భృతి కల్పిస్తూ ముందు చూపుతో వెళ్తున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజన్ 2047 ను పెట్టి దేశంలోనే ఆంధ్ర రాష్ట్రాన్ని మొదటి స్థానంలో ఉంచడానికి ఒక ప్రయత్నం చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలో అత్యాధునిక సాంకేతిక"తను పి-4 విధానాన్ని ప్రవేశపెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

## సియోను చర్చిలో ఘనంగా ఈస్టర్ వేడుకలు



**మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 20:**చేగుంట మండలం పొలంపల్లి సియోను చర్చిలో దైవజనులు పాస్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా ఈస్టర్ వేడుకలు నిర్వహించారు. దేవాలయంలో ఫాదర్ రాజశేఖర్ ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ వాక్యాన్ని బోధిస్తూ నేడు ఏసు క్రీస్తు సమాధి నుంచి సజీవుడై పునరుత్థానం చెందిన దినం అని, హింస ద్వేషాలు మరణాన్ని ఇస్తాయి, ప్రేమా, క్షమాపణలు జీవితానికి నూతనత్వాన్ని ఇస్తాయని, ఇది నిరూపించడానికె సమాధి నుంచి సజీవుడై తిరిగి వచ్చాడు క్రీస్తు అని అన్నారు. అనంతరం చర్చిలో ఈస్టర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు, ఈ కార్యక్రమంలో బ్లెస్సీ సీయోను, ప్రార్థన మందిరం సంఘ పెద్ద బోయోజ్, పీటర్, లాజర్, ఇస్మాక్, జోసెఫ్, యాకూబ్, ఆకుల నరేష్, పౌలు,నేహెమ్య, బన్నీ, విష్ణు, తేజ, విన్ను, అభి, జై, నిస్సి, రూధీర్, యూదా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ం

## తిరుమలగిరి మండల పద్మశాలి నూతన కార్యవర్గ ఎన్నిక





**తిరుమలగిరి:** తేదీ 19 4 2025 శనివారం తిరుమలగిరి పట్టణపద్మశాలి సంఘ భవనం వద్ద పద్మశాలి నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది నూతనఅధ్యక్షుడు తుమ్మ చంద్రమౌళి ఉపాధ్యక్షులుగా మూడ వెంకన్న యెల్ల మల్లయ్య పొన్నం విజయ్ కుమార్ ప్రధానకార్యదర్శి చింతకింది సోమనారాయణ సహాయ కార్యదర్శులుగా బేతు ప్రవీణ్ గంజి ప్రవీణ్ కోశాధికారిగా మద్దూరి శేషగిరి కార్యవర్గ సభ్యులుగా జెల్ల కొండయ్య మెతుకు ఉపేందర్ వెంకటేశ్వర్లు మిరియాల సోమేష్ దోర్నాల రామకృష్ణ సోమేష్ వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవ దం జరిగింది ఈ కార్యక్రమంలో కుల సంఘం పెద్దలు సభ్యులు పాల్గొనడం జరిగింది

## ఈస్టర్ పండుగ వేడుకలు

**-చాప్ల గ్రామంలో ఘనంగా ఈస్టర్ పండుగ వేడుకలు**
**-పాల్గొన్న వారు రితిన్స్ అకాడమీ డైరెక్టర్ ప్రకాష్**



**నారాయణఖేడ్:**నారాయణఖేడ్ నియోజకవర్గం చాప్ల గ్రామంలో ఘనంగా ఈస్టర్ పండుగ వేడుకలు నిర్వహించారు. యేసు క్రీస్తు వారు మానవాళి పాప పరిహారం నిమిత్తం సిలువ వేయబడి తిరిగి మూడవ రోజు నాడు తిరిగి లేచాడు అని క్రైస్తవులు ఈస్టర్ పండగను ఘనంగా జరుపుకున్నారు. ఆయన శుక్రవారం నాడు సిలువ వేయబడి శనివారం నాడు సమాధిలో ఉంచబడి ఆదివారం ఉదయం ముద్దున్నర గంటల సమయం లో సమాధిలో నుండి తిరిగి పునరుతానుడై లేపబడెను అందు నిమిత్తం ఈస్టర్ పండగను నిర్వహించు కొంటారు. ఈ పండుగ కార్యక్రమంలో సంఘకాపరి జేమ్స్ , డైరెక్టర్ ప్రకాష్, యంగ్ ఇండియన్ యూత్ అసోసియేషన్ వారు , సంఘపెద్దలు, యువకులు , మరియు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకల్లో అన్నం, నీళ్ల బాటిల్ పంచిన సంద్రుగు శ్రీకాంత్












**మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 19:** దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు చేగుంట లో ఘనంగా నిర్వహించారు, కాంగ్రెస్ నాయకులు, కార్య కర్తలు తూప్రాన్ టోల్ ప్లాజా నుండి వందల సంఖ్యలో కార్లలో చేగుంట బస్టాండ్ దగ్గరి కి వచ్చి అనంతరం అక్కడనుండి ర్యాలీగా గాంధీ చౌరస్తా వరకు వెళ్లారు, గాంధీ చౌరస్తా లో కేక్ కట్ చేసి అనంతరం చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సంద్రుగు శ్రీకాంత్ పోలీ పోరా (అన్నం ),నీళ్ల బాటిల్స్ లను, బాటసారులకు, అందించడం జరిగిం ది,ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, సంద్రుగు శ్రీకాంత్,మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్,జనరల్ సెక్రటరీ మొజామిల్, ఓబీసీ అధ్యక్షులు ఆంజనేయులు, ఎస్సి సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సిములు, ఎస్టీ సెల్ అధ్యక్షులు ఫకీర్ నాయక్,బాలిరెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్,దుబ్బాక యూత్ అధ్యక్షులు సయ్యద్ ఉస్మానుద్దీన్, సాయికుమార్ గౌడ్, యూత్ అధ్యక్షులు మోహన్ నాయక్, శ్రీకాంత్, రాంపూర్ సర్పంచ్ కాషాబోయిన భాస్కర్, అయిత పరంజ్యోతి, వెంగల్ రావు, ప్రవీణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి..



**ఏర్పేడు మండలం..**శ్రీకాళహస్తి నియోజకవర్గం,ఏర్పేడు మండలం,రాజులపాలెం గ్రామానికి చెందిన మస్తాన్ నాయుడు కుమార్తె గీతికా సాయి మరియు గౌతం వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఏర్పేడు మండల అధ్యక్షులు కూనాటి రమణయ్య యాదవ్.ఈ కార్యక్రమంలో కిరణ్ నాయుడు, సురేష్ నాయుడు, మాజీ దేవస్థానం బోర్డు మెంబర్ మున్నా రాయల్,నియోజకవర్గ యువత అధ్యక్షుడు శ్రీవారి సురేష్,రాజేష్, సూర్య రెడ్డి,కేసీఆర్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎవరైతే ఆకలికి,ఓపిక తట్టుకుంటారో వారే భగవత్ ధ్యానం చేస్తారు

### :-లాడేగావ్ ప్రవచన కార్యక్రమంలో పూజ్య శ్రీ డాక్టర్ బసవలింగ అవధూత



**జుక్కల్: ఏప్రిల్ 20,** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం లాడేగావ్ గ్రామంలో శనివారం రాత్రి ప్రవచన కార్యక్రమంలో భాగంగా పూజ్య శ్రీ డాక్టర్ బసవలింగ అవధూత మహారాజ్ (మల్లయ్య గిరి %ఽ% దేగల్ మడి ఆశ్రమ పీఠాధిపతి) గ్రామం చిల్లపల్లి, కుప్పనగర్ మండలం ఝరాసంగం జిల్లా సంగారెడ్డి వారిని మహిళలు నిండు కాలేశములతో డప్పు చెప్పుచప్పుళ్ళ మధ్య ఘన స్వాగతం పలికారు. ప్రవచన కార్యక్రమంలో అక్క మాదేవి గురించి చెప్తు..అక్కమహాదేవి మహాభక్తురాలే కాదు... గొప్ప రచయిత్రి కూడా. కన్నడలో ఆమె 400లకు పైగా వచనాలు రాసినట్లు గుర్తించారు. ప్రతి వచనంలోనూ 'చెన్న మల్లికార్జునా!' అనే మకుటం కనిపించడం వల్లే అవి అక్కమహాదేవి రాసిన వచనాలుగా భావిస్తున్నారు. ఆమె వచనాలలో శివుని పట్ల ఆరాధన, ఈ ప్రకృతి పట్ల నమ్మకం, ఐహిక సుఖాల పట్ల వైరాగ్యం స్పష్టంగా కనిపిస్తాయి. వీటిలో ఆధ్యాత్మిక రహస్యాలను చెప్పే గూఢార్థాలు కూడా ఉన్నాయని నమ్ముతారు. కన్నడలో ఈమెని తొలి రచయిత్రిగా భావించేవారూ లేకపోలేదు. అక్కమహాదేవి రాసిన వచనాలను తెలుగులోకి కూడా అనువదించారు. దొరికితే తప్పకుండా చదవండి. అందులో అరుదైన ఆణిముత్యాలు ఎన్నో కనిపిస్తాయి. మచ్చుకి ఒక వచనం ఇదిగో.... మట్టి పెల్లలవలె కరిగికరిగి, ఇసుకదిబ్బలవలె జరిగి కలలో కలవరపడి నేను వెరగొందిగి అవములో నిప్పువలె చుట్టిచుట్టి కందితిని ఆపదలో ఆప్తులనెవరిని కాన వెదకి కానని తనువును, కలసిన కూడని సుఖమును నాకు కరుణించుమో చెన్నమల్లికార్జునా..అక్కమహాదేవి. ఈ పేరు వినగానే శ్రీశైలంలో ఆమె పేరు మీదుగా ఉన్న ఒక గుహ గుర్తుకువస్తుంది. విశాలమైన ఆ గుహలో ఆమె సుదీర్ఘకాలం తపస్సు చేసుకుందని చెబుతారు. కానీ అక్కమహాదేవి కేవలం ఒక భక్తురాలు మాత్రమే కాదు. సమాజాన్ని ధిక్కరించిన ఒక విప్లవకారిణి. భక్తి ఉద్యమానికి కొత్త ఊపు ఇచ్చిన రచయిత్రి. ఆ పరమేశ్వరుని తన భర్తగా భావించిన భక్తురాలు. అక్క అన్న పేరు నిజానికి ఒక బిరుదు మాత్రమే. ఈ భక్తురాలి అసలు పేరు మహాదేవి. శివభక్తులైన ఆమె తల్లిదండ్రులు ఆమెను సాక్షాత్తూ ఆ పార్వతీదేవి అవతారంగా భావించారు. అందుకనే ఆమెకు మహాదేవి అన్న పేరు పెట్టారు. నిజంగానే పార్వతీదేవి పుట్టిందా అన్నట్లు మహాదేవి మొహం తేజస్సుతో వెలిగిపోతూ ఉండేదట. దానికి తోడు నిత్యం శివపంచాక్షరి మంత్రాన్ని జపిస్తూ తనదైన లోకంలో ఉండేదట. మహాదేవి పుట్టిన ఊరు కర్ణాటకలోని ఉడుతడి అనే చిన్న గ్రామం. ఒకసారి ఆ రాజ్యాన్ని ఏలే కౌశికుడు అనే రాజు గ్రామపర్యటనకు వెళ్లాడు. అక్కడ అందరితో పాటుగా రాజుగారి ఊరేగింపును చూస్తూ నిల్చొన్న మహాదేవిని చూసి రాజు మనసు పారేసుకున్నాడు. వివాహం చేసుకుంటే ఆమెనే చేసుకోవాలని నిశ్చయించుకున్నాడు. కానీ మహాదేవి మనసు అప్పటికే పరమేశ్వరుని మీద లగ్నమైపోయింది.అలాగని రాజుగారి మాట కాదంటే తన కుటుంబానికి కష్టాలు తప్పవు. అందుకని మహాదేవిఒక మూడు షరతులతో రాజుగారిని వివాహం చేసుకోవడానికి ఒప్పుకున్నదట. ఆ పరమేశ్వరుని తనకు తోచిన రీతిలో, తోచినంతసేపు ధ్యానించుకోవచ్చునన్నది ఆ షరతులలో ఒకటి. అక్కమహాదేవి షరతులకు లోబడి రాజుగారు ఆమెను వివాహం చేసుకున్నారు. కానీ అనతికాలంలోనే ఆమె షరతులను అతిక్రమించాడు. దాంతో ఆమె కట్టుబట్టలతో రాజమందిరం నుంచి బయటకు వచ్చేశారు. తర్వాత కర్ణాటకలో వీరశైవానికి కేంద్రంగా ఉన్న కళ్యాణ్కు చేరుకున్నారు. అప్పటికే అక్కడ బసవేశ్వరుడు, అల్లమ ప్రభువు వంటి ప్రముఖులు ప్రజలందరినీ భక్తిబాటలో నడిపిస్తున్నారు. అలాంటి పండితులందరూ ప్రవచనాలు చేసేందుకు, తమ వాదనలు వినిపించేందుకు అక్కడ అనుభవ మండపం పేరుతో ఒక వేదిక ఉండేది. మహాదేవి ఆ అనుభవ మండపాన్ని చేరుకుని... శివుని మీద తనకి ఉన్న అభిప్రాయాలు, అనుభూతులను పంచుకున్నారు. మహాదేవి వాదనాపటిమను, పాండిత్యాన్ని చూసి ఆశ్చర్యపోయిన పెద్దలంతా ఆమెకు 'అక్క' అన్న బిరుదుని అందించారు. అలా మహాదేవి కాస్తా అక్కమహాదేవిగా మారింది. ఎవరైతే ఆకలికి తట్టుకుంటారో,ఎవరికైతే ఓపిక ఉంటాదో వారు భగవత్ ధ్యానం చేస్తారు. భగవంతునికి ధ్యానం ఎవరైతే చేస్తారో వారికి పుణ్యం లభిస్తుంది. తల్లితండ్రులతో ప్రేమ తో ఉండండి. వారికీ పిడికెడంత అన్నం పెట్టండి. అనంతరం భక్తులందరికి అన్నప్రసాదం వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ప్రవచన కార్యక్రమంలో లాడేగావ్ గ్రామస్తులు చుట్టూ ప్రక్కన ఉన్న గ్రామ భక్తులు వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# బెజ్జూర్ మండలంలో పురుగుల మందు తాగి సుంకరి లక్ష్మి మృతి



**బెజ్జూర్:ఏప్రిల్ 20,**
కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలకేంద్రానికి చెందిన సుంకరి లక్ష్మి వయసు 58సం "లు కుటుంబ కలహాల కారణంగా నిన్న రాత్రి 8-30నిమిషాలకు (గంటలకు)పురుగుల మందు తాగగా, కుటుంబ సభ్యులు 108అంబులెన్సు ద్వారా కాగజ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మార్గ మధ్యలో చనిపోయినట్లుడాక్టర్లు ధ్రువీకరించారు. ఇట్టి విషయంపై మృతురాలి భర్త సుంకరి పురుషోత్తం పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామనిఎస్సై కొట్టె ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# మీనాక్షి నటరాజన్ కి ఇప్పటికైనా జ్ఞానోదయం కలిగింది.

### కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అంతా ఆర్ఎస్ఎస్ బాటలో నడ వాలని చెప్పినందుకు ధన్యవాదాలు.



**వర్ధన్నపేట ప్రతినిధి: ఏప్రిల్ 20,** వరంగల్ జిల్లా బిజెపి అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి.వర్ధన్నపేట. నేషనల్ హెరాల్డ్ కేసులో ఇరుక్కున్న కాంగ్రెస్ అగ్ర నాయకులు అయిన సోనియా గాంధీ రాహుల్ గాంధీ లను ఈ డి విచారిస్తున్న సమయంలో ఈ డిని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ఎలాగైతే పనిచేస్తున్నారో ఆ విధంగా పనిచేయాలని కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునివ్వడం ఆర్ఎస్ఎస్ గొప్పతనాన్ని ఆర్ఎస్ఎస్ కార్యకర్తల పనితనాన్ని ఆమె ఒప్పుకున్నట్టు అయిందని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి మహేందర్ రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ జిల్లా మండల అధ్యక్షులు కిందిస్థాయి నాయకులు కార్యకర్తలను వేసవికాలంలో ఆర్ఎస్ఎస్ నిర్వహించబోయే ప్రాథమిక శిక్ష వర్గ కార్యక్రమానికి పంపిస్తే వారందరికీ దేశం కోసం - ధర్మం కోసం ఎలా పని చేయాలో ఆర్ఎస్ఎస్ ప్రచారకర్తలు వారికి నేర్పిస్తారని ఆ విధంగానైనా దేశం కోసం, ధర్మం కోసం ఏ విధంగా పనిచేయాలని కాంగ్రెస్ కార్యకర్తలు నేర్చుకుంటారని, దీని వల్ల దేశానికి ఎంతో లబ్ధి చేకూరుతుందని ఆయన అన్నారు. ఆర్ఎస్ఎస్ నిర్వహించే శిక్షణ తరగతుల్లో పాల్గొనడం వల్ల తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ కార్యకర్తల్లో ఈ విధంగానైనా దేశభక్తి పెరిగి కొంతమంది దేశాన్ని నాశనం చేయాలనే ఆలోచనతో ఉన్న వారిని సమాజం నుంచి దూరం పెట్టి,దేశభక్తి ఉన్నవారిని దేశభక్తులుగా మార్చి దేశం కోసం పనిచేసే విధంగా మార్చడానికి వీలు కలుగుతుందని, ఇటువంటి మార్పు తేవడం కోసం కృషి చేస్తున్న మీనాక్షి నటరాజన్ ఇప్ప టికైనా కార్యకర్తలు అందరిని శిక్షణ కోసం పం పాలని,వీలైతే మీనాక్షి నటరాజన్ కూడా శిక్ష వర్గ లో పాల్గొని తనతో పాటు కాంగ్రెస్ అగ్ర నాయకులను పాలుపంచుకునే విధంగా పని చేసి వారిలో దేశభక్తి పెంపొందించడానికి పా టుపడాలనిమీనాక్షినటరాజన్‌కిహితవుపలికారు

# మండలంలో పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**చెన్నారావుపేట: 20 ఏప్రిల్**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలంలోని పలువురని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదివారం పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మండలంలోని ఝల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తొగరు చెన్నారెడ్డి తల్లి తొగరు విజయమ్మ, అమీనాబాద్ గ్రామానికి చెందిన కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కర్దూరి సంపత్ రెడ్డి తల్లి సంవత్సరీకం, తిమ్మారాయినిపహాడ్ గ్రామానికి చెందిన దాసరి బాలజోజి దిన కార్యక్రమానికి హాజరైన వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు.పుల్లయ్యబోడు గ్రామానికి చెందిన భూక్యా జ్యోతి-వెంకన్న కుమారుడు భూక్యా అనిల్ గత వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించగా కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం ఝల్లి గ్రామానికి చెందిన పింగిలి రజినీకార్ రెడ్డి కుమారుడు పింగిలి అశ్వంత్ రెడ్డి గుండె సమస్యతో బాధపడుతూ గత కొద్ది రోజుల క్రితం మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, టీపీసీసీ సభ్యులు పెండెం రామనంద్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, మంద యాకయ్య గౌడ్, సిద్ధన రమేష్, తప్పేట రమేష్, బండి హరీష్, మండల నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అట్టహాసంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

### -జనసేన పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ ఆధ్వర్యంలో డాక్టర్. బి.ఆర్.



**అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట : ఏప్రిల్ 20,**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు కొత్తపేటలో నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ ఆధ్వర్యంలో అట్టహాసంగా జరిగాయి. కొత్తపేట సత్య చంద్ర థియేటర్ వద్ద జరిగిన చంద్రబాబు జన్మదిన వేడుకలు సందర్భంగా భారీ కేకును బండారు శ్రీనివాస్ కట్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందని ఇదే వరవడితో రానున్న రోజుల్లో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందేలా ఆయన కృషి చేస్తారని బండారు శ్రీనివాస్ అన్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా కేకులు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన ఝాన్సీ



**వర్ధన్నపేట ప్రతినిధి : ఏప్రిల్ 20 ,**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం,సూర్య తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మూనావత్ శంకర్-వాలి దంపతుల కుమారుడు మునవత్ రాజేష్ నాయక్-రేణుక లవివాహ మహెూత్సవ వేడుకల్లో పాల్గొన్ని నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్రెడ్డి వెంట బ్లాక్ అధ్యక్షులు, హమ్యా నాయక్,మండల అధ్యక్షులు,గ్రామపార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు..

# జేఈఈ మెయిన్స్ లో రాణించిన గిరిజన ఆణిముత్యం.



**గార్ల :ఏప్రిల్ 20** ఇటీవల విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో ఆల్ ఇండియా 1882 వ ర్యాంకు సాధించి సత్తా చాటిన గిరిజన ఆణిముత్యం మన మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం పుల్లూరు గ్రామపంచాయతీ సూర్య తండా గ్రామానికి చెందిన గుగులోత్ కృష్ణ శాంతబాయిల కుమారుడు పాల్ జాషువా ఖమ్మం కృష్ణవేణి కళాశాలలో చదివి ఈ ఘనతను సాధించాడు.అహర్నిశలు కష్టపడి చదివి తల్లితండ్రుల ప్రోత్సాహకాలతో ,ఈ లక్ష్యాన్ని అధిరోహించ గలిగానని, భవిష్యత్తులో ఇదేవిధంగా చదివి సివిల్ సర్వీస్ లలో ఉద్యోగ సాధనే తన లక్ష్యమని పాల్ జాషువా తెలిపారు. తమ కుమారుడు జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకును సాధించినందుకు తమకు ఎంతో ఆనందకరంగా ఉన్నదని, తన కుమారుడి వలె ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదివి మంచి స్థాయి కి ఎదగాలని పాల్ జాషువా తల్లిదండ్రులు కృష్ణ, శాంతబాయి ఆనందం వ్యక్తం చేశారు

# ప్రజలకు గులాబీ జెండా ఎల్లప్పుడూ అండగా ఉంటుంది, రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



### -బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బాల్నే వెంకన్న.

**చెన్నారావుపేట: 20 ఏప్రిల్ :** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలంలోని పలు గ్రామాల్లో ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని గ్రామాల్లో వాల్ పోస్టర్ బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండలంలోని ఖాదర్ పేట, గొల్లపల్లి, గొల్లభామ తండ, సూర్యాపేట తండలో సన్నాహక సమావేశాన్ని నిర్వహించి, వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు.గులాబీ జాతరకు భారీగా ప్రజలు తరలి రావాలని, ప్రతి పల్లెలో పార్టీ జెండా ఎగరాలి బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బాల్నే వెంకన్న పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ:తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, ప్రయోజనాల కోసమే కేసీఆర్ పార్టీని స్థాపించారని తెలిపారు.ఈ నెల 27న ప్రతి గ్రామ గ్రామాల్లో గులాబీ జెండా ఎగురవేసి సభకు బయలుదేరాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అశోక్, మండల నాయకులు మాజీ సర్పంచ్ అనుముల కుమారస్వామి, సొసైటీ వైస్ చైర్మన్ మల్లయ్య, మాజీ సర్పంచ్లు విజయరామరాజు, గుగులోతు లాలు నాయక్, మండల నాయకులు నామిడ్ల సురేష్, చింత మహేందర్, శరలు, రెడ్యా నాయక్, వీరన్న, సొసైటీ డైరెక్టర్లు, గ్రామ కమిటీ నాయకులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# కొల్లి ఈశ్వరరావును పరామర్శించిన మాజీ డిప్యూటీ సీఎం పిడిక రాజన్న దొర



**పార్వతీపురం మన్యం జిల్లా,సాలూరు,ఏప్రిల్ 20,**
సాలూరు వైసీపీ నాయకులు కొల్లి వెంకట రమణ తనయుడు కొల్లి ఈశ్వరరావుకి ఆరోగ్యం బాగోలేదు అని తెలిసి మాజీ డిప్యూటీ సిఎం రాజన్న దొర ఇంటికి వెళ్లి ఆరోగ్యం గురించి పరామర్శ చేశారు. బ్రెయిన్ లో రక్తం గడ్డ కట్టినట్టు తెలుసుకొని అన్నీ విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు మాజీ ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్న దొర తో పాటు పట్టణ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.


# రంగనాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు.

### మొక్కులు చెల్లించుకున్న సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు దంపతులు.



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా: ఏప్రిల్ 20,**
బెజ్జూర్ మండల కేంద్రంలో ఆదివారం రోజున రంగనాయక స్వామి, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, శివ పార్వతులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు దంపతులు, సిర్పూర్ మాజీ శాసన సభ్యురాలు పాల్వాయి రాజ్యలక్ష్మి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..మండల కేంద్రంలోని పురాతన ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్లానింగ్ కమిటీ బోర్డు మెంబర్ కోండ్ర మనోహర్ గౌడ్, మాజీ సర్పంచ్లు మోహన్, వసీ ఉల్లఖన్, రాకేష్, మెస్రం రాజారాం, సింగిల్ విండో డైరెక్టర్ తేలే బాపు, సామల తిరుపతి, మాజీ ఉప సర్పంచ్లు సంతోష్, తిరుపతి, మహేష్, బెనికి శ్యామ్ సుందర్,తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్ లో రాణించిన గిరిజన ఆణిముత్యం.



**గార్ల :ఏప్రిల్ 20** ఇటీవల విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో ఆల్ ఇండియా 1882 వ ర్యాంకు సాధించి సత్తా చాటిన గిరిజన ఆణిముత్యం మన మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం పుల్లూరు గ్రామపంచాయతీ సూర్య తండా గ్రామానికి చెందిన గుగులోత్ కృష్ణ శాంతబాయిల కుమారుడు పాల్ జాషువా ఖమ్మం కృష్ణవేణి కళాశాలలో చదివి ఈ ఘనతను సాధించాడు.అహర్నిశలు కష్టపడ చదివి తల్లితండ్రుల ప్రోత్సాహకాలతో, ఈ లక్ష్యాన్ని అధిరోహించ గలిగానని, భవిష్యత్తులో ఇదేవిధంగా చదివి సివిల్ సర్వీస్ లలో ఉద్యోగ సాధనే తన లక్ష్యమని పాల్ జాషువా తెలిపారు. తమ కుమారుడు జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకును సాధించినందుకు తమకు ఎంతో ఆనందకరంగా ఉన్నదని, తన కుమారుడి వలె ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదివి మంచి స్థాయికి ఎదగాలని పాల్ జాషువా తల్లిదండ్రులు కృష్ణ, శాంతబాయి ఆనందం వ్యక్తం చేశారు.

# పెద్ద తుప్పర మల్లన్న కళ్యాణ మహోత్సవంలో వెల్లివిరిసిన ఆధ్యాత్మికత

. రాజేంద్రనగర్ శంషాబాద్ మండలం
ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 20 :** పెద్ద తుప్పర మల్లన్న కళ్యాణ మహోత్సవంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివెరిసిందని శంషాబాద్ మండల మాజీ ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని పెద్ద తుప్పర గ్రామంలో ఆదివారం మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవంలో మాజీ ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్ పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఘనంగా సన్మానించారు. తదనంతరం మాజీ ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఏటా పెద్ద తుప్పర గ్రామంలో మల్లన్న కళ్యాణ మహోత్సవ వేడుకలు ఎంత వైభవంగా జరుగుతుంటాయని గ్రామస్తులందరూ భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారని వారన్నారు, మండల్ పార్టీ అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి గౌస్ పాషా, గ్రామ అధ్యక్షుడు మైల విద్యాచరణ్ , సెగు అశోక్ , బిక్యా నాయక్ , మాజీ-వార్డు సభ్యుడు టి దాసు , ఉపాధ్యక్షుడు జయం రాజు, అంకం రాములు ,అంకం కుమార్ , అంకం రవి , గోవింద్ , అంకం ప్రవీణ్, గ్రామస్థులు నాయకులు తధితరులు పాల్గొన్నారు.

# విరశైవ జంగమ స్మశాన వాటిక స్థలం అన్యాక్రాంతం

**న్యాయం చేయాలంటున్నా విరశైవ జంగమ సంఘమ్**
**జిల్లేడు చౌదర్ గూడ లో వెలుగు చూసిన వైనం**





**షాద్ నగర్ ఏప్రిల్ 20:**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం జిల్లేడు చౌదర్ గూడ మండలం తుంపల్లి గ్రామపంచాయతీ శివారులో గల సర్వే నెంబర్ 161 లో 35 గుంటలు సుమారు 200 ఏండ్ల క్రితం నుండి విరశైవ జంగమ సమాధుల కొరకు కేటాయించారు. అట్టి భూమిని జంగమ సంఘమ్ వారు సమాధుల కొరకు వినయోగిం చుకుంటున్నారు. ఈ సందర్భంగా కొన్ని రోజుల క్రితం విరశైవ జంగమ సంఘమ్ కు చెందిన శివపూజ శాంత లింగం, శివాపూజ ప్రభాకర్, మఠం రాజశేఖర్ సదరు భూమిని సర్వే చేయిస్తే అక్కడ 20 గుంటలు భూమి మాత్రమే మిగిలి ఉంది. మిగతా భూమి ఎక్కడ పోయింది అని వారు స్థానిక తహసీల్దార్ కార్యాలయం కు వెళ్లి ఇట్టి భూమి సర్వే నెంబర్ 161 లో ఉండాల్సిన 35 గుంటలు బదులు 20 గుంటలే మిగిలి ఉందని దానిని మళ్ళీ సర్వే చేయించి మా పూర్వికుల నుండి ఉన్న 35 గుంటలు మాకు ఇప్పించి న్యాయం చేయాలనీ దరఖాస్తు పెట్టుకున్నారు. దరఖాస్తు పెట్టి 2 నెలలు కావస్తున్న ఇప్పటివరకు స్థానిక అధికారుల నుండి ఎలాంటి స్పందన లేదని వారు వాపోయారు. అధికారులు వెంటనే స్పందించి ఇట్టి భూమిని టీ పాన్ ప్రకారం సర్వే చేయించి మాకు సత్వరమే న్యాయం చేయాలంటు వారు కోరుతున్నారు.

# బుధుడి డబుల్ సంచారంతో మే నెలలో వీరింట ధనలక్ష్మీ తాండవం

వేద జ్యోతిష్య శాస్త్రంలో బుధ గ్రహానికి ఉండే ప్రత్యేకత అంతా ఇంతా కాదు. తెలివితేటలకు, వ్యాపారాలకు, తర్కానికి సూచికగా బుధుడిని భావిస్తారు. అటువంటి బుధుడు జాతకంలో శుభ స్థానంలో ఉంటే ఆ రాశుల వారికి అదృష్టం కలిసి వస్తుంది. ఒక రాశి నుంచి మరొక రాశికి కాలానుగుణంగా నిర్దిష్ట సమయంలో సంచారం చేసే బుధుడు అన్ని రాశుల వారి పైన శుభ మరియు అశుభ ప్రభావాలను ఏర్పరుస్తాడు.మేష, వృషభ రాశులలో బుధ సంచారంజ్ఞాన గ్రహమైన బుధుడు మే 7వ తేదీన మేషరాశిలో సంచారం మొదలు పెడతాడు. ఆపై మే 23వ తేదీన బుధుడు వృషభ రాశిలో సంచారం చేస్తాడు. మేష మరియు వృషభ రాశిలో బుధుడు డబల్ సంచారం కారణంగా కొన్ని రాశుల వారికి అదృష్టం కలిసి వస్తుంది. మరి ఆ రాశులు ఏమిటో ప్రస్తుతం తెలుసుకుందాం.మేషరాశి జాతకులకు బుధ సంచారం చాలా శుభప్రదంగా




ఉంటుంది. మేషరాశిలో బుధుడు సంపద గృహంలో సంచరిస్తాడు మేషరాశి జాతకులు ఈ సమయంలో ఉన్నతాధికారుల మద్దతు పొందుతారు. వర్తక వ్యాపారాలు చేసేవారికి లాభాలు వస్తాయి. ఈ సమయంలో ఏ పని చేసినా మేషరాశి జాత కులకు కలిసొస్తుంది. విద్యా ర్థులకు ఇది అనుకూలమైన సమయం. ఉద్యోగులకు ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లు వచ్చే అవకాశం ఉంది. ఊహించని ప్రయోజనాలు కలుగుతాయి. మేషరాశి జాతకులు ఆర్థికంగాను బలోపేతం అవుతారు.కర్కాటక రాశికర్కాటక రాశి జాతకులకు బుధ సంచారం ప్రయోజనాలను తీసుకువస్తుంది. కర్కాటక రాశిలో బుధ సంచారం పదవ ఇంట్లో జరుగుతుండడంతో, ఇది కర్కాటక రాశి వారికి అనుకూలమైన ఫలితాలను ఇస్తుంది. వర్తక వ్యాపారాలు చేసేవారు ఈ సమయంలో విజయాలను పొందుతారు. కర్కాటక రాశి వారి ఆదాయ స్థాయిలు పెరుగుతాయి. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయి. వ్యాపారాలలో నూతన ఒప్పందాల నుండి డబ్బు సంపాదించవచ్చు. ఉద్యోగులు తమ ఉద్యోగాలను మార్చుకోవచ్చు.సింహ రాశి జాతకులకు బుధ సంచారం వారి వ్యాపార గృహంలో జరుగుతుండడం వల్ల జీవితంలో మీరు గొప్ప ఫలితాలను పొందుతారు. సింహ రాశి వారి అదృష్టం ఈ సమయంలో ప్రకాశిస్తుంది.సింహరాశి జాతకుల ప్రేమ జీవితంలో వచ్చే సమస్యలు పూర్తిగా తొలగిపోతాయి. ఉద్యోగ పరంగాను సింహరాశి జాతకులు విశేషమైన ప్రయోజనాలను పొందుతారు.

# మహబూబాబాద్ బాలికల ఆశ్రమ పాఠశాల హాస్టల్ వార్డెన్ అనితను సస్పెండ్ చేయాలి

**ఆశ్రమ పాఠశాలలో పోలీసు కానిస్టేబుల్ ల ఇస్తారాజ్యాన్ని అరికట్టాలి**
**లేనియెడల జిల్లా డిడి కార్యాలయాన్ని ముట్టడి చేస్తాం**
**బోడ రమేష్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు**
**మహబూబాబాద్ తేజావత్ వాసు నాయక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**



**మహబూబాబాద్ :**మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నెహ్రూ సెంటర్లో మహబూబాబాద్ జిల్లా కమిటీ అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ మాట్లాడుతు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో ఆఫీస్ వద్ద గల బాలికల ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న అమ్మాయిని కానిస్టేబుల్ పేరును వాడుకొని అమ్మాయిని హాస్టల్ నుండి బయటకు తీసుకెళ్లడంలో నిర్లక్ష్యం వహించిన హాస్టల్ వార్డెన్ అనిత ను 24 గంటల లోపల సస్పెండ్ చేయాలని మహబూబాబాద్ ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. గతంలో కూడా గుర్తుతెలియని వ్యక్తులు హాస్టల్లో ప్రవేశించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఈ విషయాన్ని ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా కమిటీ పిఓ ఏటూరునాగారం మరియు పిఓ భద్రాచలం గారి దృష్టికి తీసుకువెళ్లిన కూడా హాస్టల్ వార్డెన్ అనిత పై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. చర్యలు తీసుకోకపోగా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వార్డెన్ అనితను రక్షించడానికి ప్రయత్నం చేశారు. గతంలో కూడా అదే వసతి గృహంలో పోలీసులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. ఒక కానిస్టేబుల్ అన్ని తానై వార్డెన్గా వ్యవహరించి వసతి గృహానికి కోడిగుడ్లు, చికెన్, మటన్, స్నాక్స్ వంటి వస్తువులను తానే స్వయంగా హాస్టల్ కు అందించేవాడు. ఇకనైనా జిల్లా అధికారులు కళ్ళు తెరిచి, లంచాల మాయలో పడకుండా సదరు వార్డెన్ అనిత పై చర్యలు తీసుకొని 24 గంటల లోపల సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వసతి గృహాలలో పోలీసు కానిస్టేబుల్ ల అరాచకాలను అరికట్టి వారిపై కూడా చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. లేనియెడల జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల అధ్యక్షుడు అజ్మీర బాలు నాయక్, సిరోలు మండల అధ్యక్షులు జైల్ సింగ్ నాయక్, మరిపెడ మండల అధ్యక్షులు సురేష్ నాయక్, ధరావత్ రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం కుట్రలను ప్రజలు తిప్పి కొట్టేరోజు వచ్చింది

**నమస్తే భారత్ ప్రతినిధి రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం**
**రాజ్యాంగ సవరణ ప్రయత్నాల వల్ల రిజర్వేషన్లకు ముప్పు వాటిల్లుతుంది**
**కుబేరుల కొమ్ముకాసేందుకే రాజ్యాంగ సవరణ నాటకం**
**రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జల్ పల్లి నరేందర్**

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 20:** కేంద్రం కుట్రలను ప్రజలు తిప్పుకొట్టే రోజు వచ్చిందని రాజ్యాంగ సవరణ ప్రయత్నాల వల్ల రిజర్వేషన్లకు ముప్పు వాటిలో ప్రమాదం ఉందని రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జల్పల్లి నరేందర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని ఆదివారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్ తో కలసిశంషాబాద్ మండల అధ్యక్షుడు శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలోశంషాబాద్ మండలంలో కాచారం గ్రామం నుండి రాయనగూడ, ననాజీపూర్ గ్రామం వరకు కాంగ్రెస్ నాయకులతో కలిసి పాదయాత్ర చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.బిజెపి కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ పేరిట చేస్తున్న ప్రయత్నాలు రిజర్వేషన్లకు ముప్పు తీసుకురావడమే లక్ష్యంగా కనిపిస్తున్నాయని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో శ్రమకోర్చి రచించిన రాజ్యాంగం వల్లనే ఇప్పటికీ బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. పెద్ద పెద్ద కుబేరుల కాసేందుకే రాజ్యాంగ సవరణకు కేంద్రం ప్రయత్నిస్తోందని వీటిని తిప్పి



కొట్టే బాధ్యత ప్రతి ఒక్క పౌరునిపై ఉందని పిలుపునిచ్చారు. ఇందుకోసం ఏఐసీసీ అగ్రనేత చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ యాత్రకు ప్రజలు, ముఖ్యంగా అనగారిన వర్గాలు మద్దతు ఇవ్వాలని కోరారు. కుబేరుల నుండి నల్లధనం వెలికి తీస్తామని హామీ ఇచ్చిన బిజెపి మాట నిలుపుకోలేదని, వారికి నల్లధనాన్ని వైట్ మనీ గా చేసుకునే ఛాన్స్ ఇచ్చారని చెప్పారు. అలాగే జన్ దన్ బ్యాంకు ఖాతాలల్లో డబ్బులు జమ చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి నయా పైసా వేయలేదని పేర్కొన్నారు. కులాలు, మతాల మధ్య విభేదాలు సృష్టించి పబ్బం గడుపుకోవడమే బిజెపి విధానమని చెప్పారు. కోట్లల్లో ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన నరేంద్ర మోడీ ఈ దిశగా కనీసం ఆలోచనలు కూడా చేయడం లేదని అన్నారు. గతంలో కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చి ఎంతోమంది పేదల కడుపులు నింపుతున్నదని అన్నారు. రాష్ట్రంలో నిధుల కొరత ఉన్నప్పటికీ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు. స్వతంత్రం వచ్చినప్పటి నుండి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పేరుగాంచిన భారతదేశంలో రాజ్యాంగాన్ని మార్చేందుకు కేంద్రం కుట్రలు పన్నుతోందని విమర్శించారు. కేంద్రం కుట్రలను ప్రజలకు వివరించి చెప్పేందుకు వారిని చైతన్యవంతులుగా చేసేందుకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ గ్రామ గ్రామాన పాదయాత్ర చేపట్టాలని నిర్దేశించారని చెప్పారు.ఈ కార్యక్రమంలో చంద్రారెడ్డి, నిరటి రాజు ముదిరాజ్, మాజీ సర్పంచ్ లు దర్గా సత్తయ్య, మైలరం బిక్షపతి, జగన్నాథం ఇస్తరి, సింహ రెడ్డి, నానాజీపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామస్వామి, సుకుమార్ గారు, సుధాకర్ యాదవ్ , సులోచన , మండల్ ఉపాధ్యక్షులు బంగారం కుమార్, సలీం, బాబన్న, గణేష్, ఎస్సి సెల్ అధ్యక్షులు నందు, రాజు గౌడ్ జంగన్న ఉపసర్పంచ్ నర్సింహా, కాంగ్రెస్ నాయకులు పాండు, జగదీష్, యాదవ్, వినోద్, చింటూ, శివ, అభిషేక్, పృధ్వి, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ, నాయకులు మండల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆకాల వర్షం అన్నదాతకు తీరని నష్టం

**-నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల డిమాండ్**
**-తలకొండపల్లి,వెల్జాల్, జూలపల్లి, అంతారం, బదనాపూర్,చంద్రదన,రాంపూర్ గ్రామాలలో తీవ్ర నష్టం**

**నమస్తే భారత్ ఎప్రిల్ 20. తలకొండపల్లి :**తలకొండపల్లి మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో గాలి వాన బీభత్సంతో తీవ్రంగా నష్టపోయిన రైతులు.భారీ వర్షాల ప్రభావంతో నష్టపోయిన రైతులు - మామిడి, ధాన్యం, మొక్కజొన్న వంటి పంటలు పూర్తిగా దెబ్బతిని లక్షలాది రూపాయల నష్టం, ప్రభుత్వం స్పందించి నష్టపరిహారాన్ని చెల్లించాలని విజ్ఞప్తి.అకాల వర్షాలతో తీవ్ర నష్టం - ప్రభుత్వం ఆదుకోవాలంటున్న అన్నదాతలు....భారీ వర్షాల ప్రభావంతో నష్టపోయిన రైతులు- మామిడి, వరి ధాన్యం, మొక్కజొన్న వంటి పంటలు పూర్తిగా దెబ్బతిని లక్షలాది రూపాయల నష్టం, ప్రభుత్వం స్పందించి పరిహారాన్ని కల్పించాలని విజ్ఞప్తి.అకాల వర్షాలతో రైతన్నలకు తీవ్ర నష్టం వాటిల్లింది. తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో 50,000/- రూపాయలు ఖర్చుపెట్టి ఆవుల కోసం షెడ్డు వేసిన బొడ్డుపల్లి రవి అనే రైతు ఆవుల షెడ్డు గాలివాన బీభత్సానికి పూర్తిగా కూలిపోవడం జరిగింది. ఆ సమయంలో ఆవుల షెడ్డు కింద ఆవు దూడ ఉండడం ఆవు దూడ పై ఒక్కసారిగా ఆవుల షెడ్ ఆవు దూడపై పడడంతో తీవ్ర



గాయాలతో ఆ ఆవుధుడను రైతు బయటకు తీశాడు.గాలి వాన బీభత్సానికి కరెంట్ స్తంభాలు భారీ వృక్షాలు నీలమట్టమయ్యాయి. మరో రైతు 4 ఎకరాల మామిడి తోట మామిడి కాయలు కోసే సమయానికి గాలివాన బీభత్సానికి బొడ్డుపల్లి శ్రీను రైతు యొక్క మామిడి తోట గాలివాన బీభత్సానికి మామిడికాయలు నేల జారడం జరిగింది.గడ్డం వెంకటయ్య రైతు యొక్క ఆవుల షెడ్డు గాలివాన రావడంతో కూలిపోవడం జరిగింది.వివిధ గ్రామాలలో అధికంగా రైతులు నష్టపోయారు.మామిడి, ధాన్యం,మొక్కజొన్న, పంటలు పూర్తిగా దెబ్బతిని, లక్షలాది రూపాయల నష్టం వాటిల్లింది.అకాల వర్షాలకు నష్టపోయిన రైతన్నలు: గాలి వాన బీభత్సం వల్ల



మామిడి పండ్లు నేలరాలి పోయాయని రైతులు వాపోయారు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు. వడగండ్ల వాన,ఈదురు గాలులకు మామిడి,మొక్కజొన్న, వరి పంటలు పూర్తిగా నష్టపోవడం జరిగింది. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# డయాబెటిస్ పేషెంట్స్ వేసవిలో ఈ పండ్లు తింటే మంచిది

డయాబెటిస్ పేషెంట్లు మన సమాజంలో రోజురోజుకు పెరిగిపోతున్నారు. అనారోగ్యకరమైన జీవనశైలి, ఆహారపు అలవాట్లు, విపరీతమైన పని ఒత్తిడి కారణంగా చాలామంది డయాబెటిస్ బారిన పడుతున్నారు. ఇక డయాబెటిస్ బారిన పడినవారు ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోకపోతే మరిన్ని అనారోగ్య సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది.డయాబెటిస్ బాధితులకు ఈ పండ్లతో మేలు

డయాబెటిస్ పేషంట్స్ పండ్లు తినడం మంచిదే కానీ అన్ని రకాల పండ్లను తినకూడదు. ఒకవేళ పండ్లను తిన్నా కూడా పరిమిత మోతాదులోనే తినాలి. ఇక వేసవి కాలంలో కొన్ని రకాల పండ్లు తినడం డయాబెటిస్ బాధితులకు మేలు చేస్తుంది. మరి ఆ పండ్లు ఏమిటో ప్రస్తుతం తెలుసుకుందాం.

డయాబెటిస్ పేషంట్స్ జామపండు ఎక్కువగా తినడం మంచిది. జామ పండులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. అంతేకాదు దీనిలో గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. జామ పండు రక్తంలోని చక్కెరను నియంత్రించి ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. డయాబెటిస్ ను కంట్రోల్ చేస్తుంది.

పుచ్చకాయజివేసవి కాలంలో మన శరీరం డీహైడ్రేట్ అవుతుంది. శరీరంలో నీటి శాతాన్ని పెంచుకోవడం కోసం పుచ్చకాయ మంచి ఆహారంగా చెప్పవచ్చు. పుచ్చకాయలో నీటి శాతం ఎక్కువగా ఉండడంతో పాటు పోషకాలు ఎక్కువగా ఉంటాయి. దీనిలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. అయినా



పుచ్చకాయను పరిమిత మోతాదులోనే డయాబెటిస్ పేషెంట్స్ తినాలి.యాపిల్ పండుయాపిల్ పండులో కూడా ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది మనకు ఎక్కువ ఆకలి కాకుండా నిరోధిస్తుంది. చక్కెర శోషణ ను తగ్గిస్తుంది. మన ఇన్సులిన్ ఆక్టివిటీ ని మెరుగుపరుస్తుంది. కనుక యాపిల్ పండును ఆహారంలో భాగంగా చేసుకుంటే మంచిది. ఇది మనకు ఎంతో మేలు చేస్తుంది.బొప్పాయి పండులో రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే గొప్ప గుణాలు ఉన్నాయి. బొప్పాయి పండులో కూడా ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉండటం వల్ల, ఇది మన ఆకలిని నియంత్రి బరువు తగ్గడానికి దోహదం చేస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించి బొప్పాయి డయాబెటిస్ ను కంట్రోల్లో ఉంచుతుంది.

## వేలాదిగా రజతోత్సవ సభకు తరులుదాం

**బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గోపాల్**



**మద్దూరు, (ఏప్రిల్ 20) :** వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో ఈనెల 27న నిర్వహించబోయే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు మద్దూరు మండలం నుండి వేలాదిగా తరలి వెళ్దామని మండల అధ్యక్షులు వంచర్ల గోపాల్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం మద్దూరు మండల కేంద్రంలోని షా గార్డెన్ లో గోడపత్రిక విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లి రాములు, బాలచందర్, మహేందర్, ఎం నరసింహ, నారాయణ, విట్టల్ అనంతరెడ్డి, బాల్ రెడ్డి, సురేష్ రావ్, భాస్కర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**/మద్దూరు, (ఏప్రిల్ 20) :**కొత్తపల్లి మండలంలోని నిడ్జింత జిల్లా పరిషత్ పాఠశాలలో ఆదివారం 2011 –2012 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఆరు నుంచి పదో తరగతి వరకు చదివిన విద్యార్థులు 14 ఏళ్ల తర్వాత మళ్ళీ తాము చదువుకున్న పాఠశాలలో కలుసుకుని ఒకరికొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు . తాము చదివిన పాఠశాల, పరిసరాలను చూసి భావోద్వేగానికి గురయ్యారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో ఈరోజు వివిధ స్థాయిల్లో ఉన్నామని తెలిపారు. ఈ సదర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా తమ మిత్రుడు రామక్రిష్ణ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో చంద్రబాబుది చెరగని ముద్ర సామాజిక వేత్త బిజ్వార్ మహేష్ గౌడ్




**నారాయణపేట్ జిల్లా :**తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో చంద్రబాబుది చెరగని ముద్ర అని సామాజిక వేత్త బిజ్వార్ మహేష్ గౌడ్ అన్నారు. ఆదివారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఏపీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన సందర్భంగా ఆయన నివాసంలో సామాజికవేత్త బిజ్వార్ మహేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ చంద్రబాబు అంటేనే దార్శినికతకు మారుపేరని, దూర దృష్టితో అనేక సంవత్సరాల ముందుకు వెళ్లి ఆలోచిస్తారని,అందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటారని అన్నారు. ముఖ్యంగా ప్రజలకు అవసరమైన కార్యకలాపాలు రూపొందిస్తారన్నది ఆయనకున్న పేరు అని మహేశ్?గౌడ్?తెలిపారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో 1995,1999, 2014 2024 ఇలా సంవత్సరాలు గడిచి పోతుండొచ్చు కానీ ఎప్పటికప్పుడు ఎలా ఆలోచించాలో అలా తనకు తాను మార్చుకుంటారని తెలిపారు. పాఠాలు నేర్చుకుంటూనే పాలనకు మెరుగులు దిద్ది విప్లవాత్మక నిర్ణయాలతో తెలుగు నేలను పరిపుష్టి చేసిన రాజకీయ పాలన దురంధురుడని మహేశ్‌గౌడ్ కొనియాడారు. చంద్రబాబు గురించి ఇక్కడి ప్రజలే కాదు, ఆయన చేసిన అభివృద్ధే పరోక్షంగా చెబుతుందని అన్నారు. చంౖ దబబు హయాంలో హైటెక్?సిటీ ఏర్పాటుతో పాటు అంతర్జాతీయ స్థాయిలో మౌళిక వసతుల కల్పన, అంతర్జాతీయ కంపెనీలను తెలంగాణకు రప్పించి యువతకు ఉపాధిని కల్పించారని మహేశ్ గౌడ్ అన్నారు. తెలుగు వారి ప్రతిష్టను ప్రపంచంలో ఎన్ టిఆర్ నిలబెడితే..చంద్రబాబు దానిని శక్తివంతంగా కొత్తకొత్త ఆలోచనలతో నిలబెడుతున్నారన్నారు. ప్రజల వద్దకు పాలన తీసుకువచ్చిన ఘనత చంద్రబాబుదేనన్నారు. ఆయన వందేళ్లు ఆయురారోగ్యాలతో బ్రతికి ప్రజలకు సేవ చేయాలని మనసారా కోరుకుంటున్నట్లు మహేశ్ గౌడ్ తెలిపారు.

## భక్తి శ్రద్ధాలతో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టపణ



**ఉట్కూర్ మండలం :**ఉట్కూర్ మండలం చిన్నపొర్ల గ్రామం లో వాల్మీకి మహర్షి దేవాలయం మరియు విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం చాలా ఘనంగా భక్తి శ్రద్ధాలతో విగ్రహ ప్రతిష్టపన జరిగింది. ఈ కార్యక్రమం లో వివిధ గ్రామాలనుంచి వాల్మీకి బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని, అర్చకుల మంత్రోచరణాల భక్తి పర్వశాల మధ్య వాల్మీకి మహర్షి విగ్రహాని ప్రతిష్టించారు. ఈ కార్యక్రమం వివిధ పార్టీల నాయకులు,వాల్మీకి పెద్దలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శవ రాజకీయాలు చేస్తున్న బి.ఆర్.ఎస్ బీజేపీ పార్టీ నాయకులు

**రాజకీయ లబ్ధికోసం కావాలనే సీతక్క ని టార్గెట్ చేస్తు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు**

**పసిపాప చనిపోతే వాళ్ళ తల్లితండ్రులను ఓదార్చాల్సిందిపోయి రాజకీయం చేయడం దారుణం**

**ములుగు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇసార్ ఖాన్**



**ములుగు బ్యూరో :**భూ భారతి కార్యక్రమానికి వచ్చిన మంత్రుల పర్యటనను భంగం కలిగించాలని బీజేపీ, బి.ఆర్.ఎస్ నాయకుల భూములు ఎక్కడ పోతాయానో భయంతో పిచ్చి ప్రయత్నాలు చేస్తున్నారని ములుగు యూత్ కాంగ్రెస్ అధ్య క్షుడు ఇసార్ ఖాన్ అన్నారు. నిజానిజాలు తెలియకుండా వారి రాజకీయ లబ్ధి కోసం చిన్నారు కుటుంబాన్ని రెచ్చగొట్టి కావాలని రోడ్డు మీద ధర్నాకు దింపడం సిగ్గుచేటు అన్నారు.– చిన్నారి తండ్రి జరిగిన విషయం మంత్రి సీతక్కకి తెలియజేయగా. సీతక్క జరిగిన సంఘటన గురించి తెలుసుకొని దానికి కారణమైన వారి మీద కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటి వేసి చిన్నారి మరణానికి కారకులైన వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు .– సీతక్క గారు చిన్నారి కుటుంబానికి అండగా ఉంటారు– ఇప్పటికే సీతక్క కుమారుడు సూర్య కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నారి కుటుంబాన్ని పరామర్శించారు. మరణించిన చిన్నారి కుటుంబానికి అం డగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందన్నారు. చిన్నపాప మీద చేస్తున్న చిల్లర రాజకీయాలు మా నుకుంటే మంచిదన్నారు. ఇప్పటికైనా ఈలాంటి నీచ రాజకీయాలు చేయటం మనుకుంటే మ ంచిదని అన్నారు ఉల్లేరావు శ్రావణ్ కుమార్ యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ పాల్గొన్నారు

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు ఎఎస్ఐ అంజీలయ్య



**నారాయణపేట్ జిల్లా :**జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎఎస్ ఐ అంజీలయ్య ఆధ్వర్యంలో అదివారం సాయంత్రం నారాయణపేట పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీ లు నిర్వహించడం జరిగింది పలు వాహనదారులకు బ్రీత్ అనలైజర్ తో డ్రంకన్ కండిషన్ తనిఖీ చేసి 04 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణ ఎఎస్ ఐ ఆంజిలయ్య మాట్లాడుతూ. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే అవకాశం ఉంటుందని తెలిపారు. కావున వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదు అని వాహనదారులకు సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి జరిమానా తో పాటు జైల్ శిక్ష విధించడం జరుగుతుందని,
మద్యం సేవించిన కేసులు పునరావృత్తం అయితే వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని దాంతోపాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం జరు గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మార్గంలో నడవాలి ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ నాయక్

**శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవలు బంజారా బోగ్ బండారా కార్యక్రమాంలో**

**పాల్గొన్న ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్**



**మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ , ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. మాంసం,మందును వదిలి సేవాలాల్ బాటలోనే నడవాలని సూచించారు. బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ అని బంజార నేతలు ఈ సందర్భంగా గుర్తు చేశారు. డోర్నకల్ నియోజకవర్గం ప్రజలకు సేవలాల్ ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. సమాజ ఐక్యమత్యాన్ని చాటుదాం– అభివృద్ధికై పాటుపడుదాం. సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో నవ సమ సమాజాన్ని సాపిద్దాం –సేవా అభివృద్ధికై పాటుపడుదాం ఎమ్మెల్యే అన్నారు. సమాజ ధర్మ పరిరక్షణ కోసం సేవాలాల్ మహారాజ్ కృషిని ఆదర్శగా తీసుకుందాం. సేవాలాల్ చూపించిన బాటలో ప్రయాణిద్దాం– బంజారా సంస్కృతి సాంప్రదాయాలని,
భాషను కాపాడుకుందాం అని ఈ సందర్భంగా తెలియజేశారు. సేవాలాల్ మహారాజ్ ఆశయాలకై. సేవాఅంకితభావంతో–సేవా చేద్దాం. మన తండాల హక్కుల పరిరక్షణకై – మనమే కథానాయకులు అవుతాం. తండా పంచాయతీ ఎన్నికల్లో తండాలని ఏకిగ్రీయం చేసుకుందాం– అభివృద్ధికి పాటుపడదాం అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గిరిజన సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ జిన్నా లచ్చయ్యను పరామర్శించిన నేతలు



**మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం నవ తెలంగాణ సీనియర్ జర్నలిస్టు జిన్నా ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగ ఆయనను అబ్బాయి పాలెం గ్రామంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, శనివారం పరామర్శించారు. లచ్చయ్య ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని ఆయన కోరారు. వారి వెంట ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి, గ్రామపంచాయతీ సిబ్బంది అల్వాల యాదగిరి, జినక వెంకన్న, గ్రామస్తులు జినక ఉపేందర్, జినక ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు

## వృత్తి విద్యలతో ఉపాధి అవకాశాలు

### రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కె.వై నాయక్



**తొర్రూరు :**నేటి పరిస్థితులకు అనుగుణంగా యువతకు ఉపయోగపడే వృత్తి విద్యా కోర్సులు నేర్చుకోవాలని, వాటితో ఉపాధి అవకాశాలు పొందవచ్చని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కేవై నాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండల శివారు వెలికట్ట గ్రామ పరిధిలోని పాలకేంద్రం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శారద ఐటిఐ కళాశాలలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ప్రారంభించారు. కళాశాల కరస్పాండెంట్ జాటోత్ శారద రమేష్ తో కలిసి కేవై నాయక్ మాట్లాడారు. ఐటీఐ చదివిన వారికి దశ మారడంతోపాటు నూతన కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి అవకాశా లు మెరుగు కానున్నాయన్నారు. ఉపాధి లక్ష్యంగా తీర్చిదిద్దిన నూతన కోర్సులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి. సాంప్రదాయ కోర్సులు స్థానంలో వృత్తి విద్య కోర్సులు చదివితే ఎవరి కాళ్లపై వారు నిలబడే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం వృత్తివిద్య కోర్సులకు ప్రాధాన్యమిస్తుందని తెలిపారు. నేటి పరిస్థితులకు అనుగుణంగా ఐటిఐలో కొత్త కోర్సులు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ జాటోతు శారద రమేష్ మాట్లాడుతూ. ఐటీఐ (పారిశ్రామిక శిక్షణ సంస్థ)లో చేరితే తక్కువ సమయంలో ఉపాధి పొందే అవకాశాలు ఎక్కువగా ఉన్నా యన్నారు. పాలిటెక్నిక్, వృత్తి విద్యా కోర్సులు అందుబాటులోకి వచ్చినా ఐటీఐకి ఏ మాత్రం డిమాండ్ తగ్గలేదన్నారు. గత ద శాబ్దం కాలంగా ఐటీఐలో చేరేందుకు విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారన్నారు. ఐటీఐ పూర్తయిన తర్వాత నేరుగా పా లిటెక్నిక్ డిప్లమో రెండో సంవత్సరంలో చేరే అవకాశం కూడా ఉందన్నారు. ఐటీఐ పాసైతే వివిధ సంస్థల్లో, పరిశ్రమ ల్లో ఉద్యోగాలు పొందే వీలుంది. ఈ కారణంగా ఐటీఐ చదివేందుకు యువత ఆసక్తి చూపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ బాబు,మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వసుమర్తి సీతారాములు, పట్టణ అధ్యక్షులు బిందు శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, పిఎసిఎస్ డైరెక్టర్ టికు నాయక్, నాయకులు దామోదర్ రెడ్డి, స్థానికులు రామచంద్రనాయక్, హపావత్ సురేష్, జాటోత్ రాజారాం, తుకారం, హేమా నాయక్, వివిధ కళాశాల ప్రిన్సిపాల్ లు, కళాశాల మేనేజ్మెంట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## నవ యువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ

**వృత్తి నైపుణ్య శిక్షణను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి**

**యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి**



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 20:** వృత్తి నైపుణ్య శిక్షణను ప్రతి ఒక్కరు సద్వినియం చేసుకోవాలని నవయుగ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్‌లో నవ యువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంప్యూటర్ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం మైలర్ దేవ్‌పల్లి డివిజన్‌లోని భావన ఋషి కాలనీ, శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ భవనంలో మే 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు కొనసాగనుంది. ఈ శిక్షణా కార్యక్రమంలో రిజిస్ట్రేషన్లు ప్రారంభించగా, విద్యార్థులు, విద్యార్థినులతో పాటు హోమ్ మేకర్స్ కూడా ఉత్సాహంగా పాల్గొంటున్నారని అన్నారు. శిక్షణలో బేసిక్ కంప్యూటర్ కోర్సు, టైపింగ్ రైటింగ్, సి లాంగ్వేజ్ లాంటి అంశాలు బోధించనున్నారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ, యువతకు ఉపయోగపడే ప్రాజెక్టులపై తమ క్లబ్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. అలాగే, క్లబ్ సాంస్కృతిక కార్యదర్శి గోంత్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ, సాంకేతిక విజ్ఞానం ఈ రోజుల్లో ఎంతో అవసరం కావడంతో ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని విని యోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం సామల యాదయ్య, కొంకటి ఆంజనేయులు, చిరంజీవి , ఇప్ప రమేష్, విద్యార్థులు, హోమ్ మేకర్ లు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్





**నిర్మల్ :** జిల్లావ్యాప్తంగా మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలల్లో 6, 7, 8, 9 వ తరగతుల్లో ఏర్పడిన విద్యార్థుల ఖాళీలను భర్తీ చేసేందుకై ఆదివారం జిల్లాలోని నాలుగు పరీక్ష కేంద్రాల్లో ప్రవేశ పరీక్షను ఏర్పాటు చేశారు. నిర్మల్ లోని జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో ఏర్పాటుచేసిన గురుకుల ప్రవేశ పరీక్ష కేంద్రాన్ని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రంలో గల వసతులను ఆయన పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో సరైన లైటింగ్, మరుగ ుదొడ్లు, త్రాగునీరు, తదితర వసతులు సక్రమంగా ఉన్నాయో లేదో ఆయన పరిశీలించారు. ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారుకాగా ఈ పరీక్షకు సంబంధించి మొత్తం 808 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 721 మంది విద్యార్థులు హాజరైనట్లు అధికారులు తెలిపారు. ఈ పరీక్ష కేంద్ర తనిఖీలో డిఈఓ పి. రామారావు, జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, డిసిఓ గీత, పర్యవేక్షకులు రమణారెడ్డి, సిఎస్ దశరథ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 14 ఏళ్ల వైభవ్ ఐపీఎల్ ఎంట్రీ అదిరిపోలా అతడి బ్యాక్ గ్రౌండ్ ఇదీ

ఐపీఎల్ 2025 సీజన్‌లో ఓ అద్భుతమైన దృశ్యం ఆవిష్కృతమైంది. కేవలం 14 ఏళ్ల వయసులోనే బీహార్‌కు చెందిన యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్ బరిలోకి దిగి తొలి మ్యాచ్‌లోనే తన మెరుపులతో అందరి దృష్టిని ఆకర్షించాడు. అండర్-19 ప్రపంచ కప్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబర్చిన వైభవ్ ను రాజస్థాన్ రాయల్స్ వేలంలో ఏకంగా 1.1 కోట్లకు సొంతం చేసుకుంది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న అతడి తొలి మ్యాచ్ లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగింది. ఈ మ్యాచ్‌లో ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్‌గా బరిలోకి దిగిన వైభవ్.. తొలి బంతికే సిక్సర్ బాది స్టేడియాన్ని హోరెత్తించాడు. సీనియర్ బౌలర్ శార్దూల్ ఠాకూర్ వేసిన స్వింగ్ బంతిని వైభవ్ కాస్త వెనక్కి తగ్గి కవర్స్ మీదుగా భారీ షాట్‌తో స్టాండ్స్‌లోకి పంపాడు. ఈ ఒక్క సిక్సర్‌తోనే వైభవ్ కేవలం ఆటగాడిగానే కాకుండా, ధైర్యంగా ఆడే సత్తా ఉన్న కుర్రాడిగా తన ముద్ర వేశాడు. అంతేకాదు, ఐపీఎల్ చరిత్రలో అతి పిన్న వయసులో అరంగేట్రం చేసిన క్రికెటర్‌గానూ రికార్డు సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో వైభవ్ మొత్తం 20 బంతులు ఎదుర్కొని 2 ఫోర్లు, 3 సిక్సర్లతో 34 పరుగులు చేశాడు. అయితే, మార్‌క్రమ్ వేసిన బంతికి షాట్ ఆడే ప్రయత్నంలో ముందుకు వచ్చిన వైభవ్ కీపర్ రిషబ్ పంత్‌కు స్టంపౌట్ అయ్యాడు. పెవిలియన్ కు వెళ్తూ కంటతడి పెట్టిన వైభవ్ ను చూసి ప్రేక్షకులు సైతం భావోద్వేగానికి గురయ్యారు. రాజస్థాన్ బౌలింగ్ అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన సమయంలో యశస్వి జైస్వాల్ (74), రియాన్ పరాగ్ (39) మంచి ఆరంభాన్నిచ్చినా, చివర్లో లఖ్‌నవూ బౌలర్ అవేశ్ ఖాన్ అద్భుత బౌలింగ్‌తో రాజస్థాన్‌ను 2 పరుగుల తేడాతో ఓడించాడు. లఖ్‌నవూ తొలుత 180 పరుగులు చేయగా, రాజస్థాన్ 178 పరుగులకే పరిమితమైంది. ఈ మ్యాచ్‌లో ఫలితం ఎలా ఉన్నా అందరి దృష్టిని ఆకర్షించిన ఆటగాడు మాత్రం వైభవ్ సూర్యవంశినే. కోచ్ రాహుల్ ద్రావిడ్‌తో పాటు పలువురు క్రికెట్ దిగ్గజాలు అతడి ఆటతీరును ప్రశంసిస్తున్నారు. ఇదే జోరును వైభవ్ కొనసాగిస్తే, భారత క్రికెట్‌కు మరో యువ సంచలనం దొరికినట్లేనని చెప్పడంలో సందేహం లేదు. వచ్చే గురువారం ఆర్సీబీతో జరిగే మ్యాచ్‌లోనూ అతడికి చోటు దక్కే అవకాశాలు మెండుగా ఉన్నాయి.



-18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ సరికొత్త రికార్డు..18 ఎడిషన్ల ఐపీఎల్ చరిత్రలో ఎన్నో రికార్డులు నమోదయ్యాయి. ఇప్పుడు ఈ జాబితాలో 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ కూడా చేరాడు. రాజస్థాన్ కెప్టెన్ సంజు శాంసన్ గాయపడటంతో అతడి స్థానంలో వైభవ్ కు అవకాశం లభించింది. 14 సంవత్సరాల 23 రోజుల వయసులో ఐపీఎల్ అరంగేట్రం చేసిన వైభవ్ అత్యంత పిన్న వయసులో ఈ ఘనత సాధించిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. గతంలో ప్రయాస్ రాయ్ బర్మన్ (16 సంవత్సరాల 157 రోజులు), ముజీబ్ రెహ్మాన్ (17 సంవత్సరాల 11 రోజులు), రియాన్ పరాగ్ (17 సంవత్సరాల 152 రోజులు), ప్రదీప్ సాంగ్ వాన్ (17 సంవత్సరాల 179 రోజులు) ఈ జాబితాలో ఉన్నారు.

-తొలి బంతికి సిక్సర్ కొట్టింది వీళ్లే..ఐపీఎల్‌లో తాము ఎదుర్కొన్న తొలి బంతికే సిక్సర్ బాదిన ఆటగాళ్ల జాబితాలో వైభవ్ సూర్యవంశీ కూడా చేరాడు. రాబ్ క్వినే, కేవన్ కూపర్, ఆండ్రూ రస్సెల్, కార్లోస్ బ్రాత్‌వైట్, అనికేత్ చౌదరి, జావోన్ సీయర్ లెస్, సిద్దేశ్ లాడ్, మహేష్ తీక్షణ, సమీర్ రిజ్వి వంటి ఆటగాళ్లు గతంలో ఈ ఘనత సాధించారు. అయితే, ఈ జాబితాలో వైభవ్ అత్యంత చిన్న వయస్కుడిగా నిలవడం విశేషం.-వైభవ్ తండ్రి కష్టానికి ప్రతిఫలం!ఐపీఎల్ కేవలం ధనిక లీగ్ మాత్రమే కాదు, ఎంతోమంది యువ ఆటగాళ్లకు తమ ప్రతిభను నిరూపించుకునే వేదిక. బీహార్‌లోని ఓ చిన్న గ్రామం నుంచి వచ్చిన వైభవ్ ఈ వేదికపై తనదైన ముద్ర వేస్తున్నాడు. అతడి తండ్రి ఒక సాధారణ విలేకరి. కొడుకులోని క్రికెట్ పట్ల ఉన్న ప్రేమను గుర్తించి అతడిని ప్రోత్సహించాడు. స్వయంగా తొలి గురువుగా మారి శిక్షణ ఇచ్చాడు. తనకున్న కొద్దిపాటి స్థలంలోనే కొడుకు కోసం క్రికెట్ మైదానం ఏర్పాటు చేశాడు. అక్కడే ఓనమాలు నేర్చుకున్న వైభవ్ అంచెలంచెలుగా ఎదుగుతూ రంజీ జట్టులో స్థానం సంపాదించాడు. ఆ తర్వాత ఐపీఎల్ వేలంలో రాజస్థాన్, ఢిల్లీ జట్లు పోటీపడేలా చేశాడు. చివరకు 1.1 కోట్ల భారీ ధరకు రాజస్థాన్ జట్టు అతడిని సొంతం చేసుకుంది.కేవలం 30 లక్షల బేస్ ప్రైస్‌తో వేలంలోకి వచ్చిన వైభవ్ దూకుడు ఆటతీరుతో అనతికాలంలోనే అందరి దృష్టిని ఆకర్షించాడు. శార్దూల్ ఠాకూర్ వంటి సీనియర్ బౌలర్ బౌలింగ్‌లో తొలి బంతికే సిక్సర్ కొట్టడం అతడి ధైర్యానికి, ప్రతిభకు నిదర్శనం.

# బాదేసిన బట్లర్ పడగొట్టిన ప్రసిద్ధ్



**అహ్మదాబాద్:** బట్లర్ (54 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్స్‌లతో 97 నాటౌట్) భారీ అర్ధ శతకంతోపాటు ప్రసిద్ధ్ కృష్ణ (4-0-41-4) బంతితో విజృంభించడంతో.. గుజరాత్ టైటాన్స్ మళ్లీ టాప్‌లేపింది. శనివారం జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ 7 వికెట్ల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఓడించింది. తొలుత ఢిల్లీ 20 ఓవర్లలో 203/8 స్కోరు చేసింది. అక్షర్ (39), అశుతోష్ శర్మ (37), స్టబ్స్ (31), కరుణ్ నాయర్ (31) ఫర్వాలేదనిపించారు. ఛేదనలో గుజరాత్ 19.2 ఓవర్లలో 3 వికెట్లకు 204 పరుగులు చేసి గెలిచింది. సాయి సుదర్శన్ (36), రూథర్‌ఫోర్డ్ (43) అదరగొట్టారు. కుల్దీప్, ముకేశ్ చెరో వికెట్ దక్కించుకొన్నారు. మూడు పరుగుల తేడాతో శతకం చేజార్చుకున్న బట్లర్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు.అలవోకగా..: ఛేదనలో బట్లర్ జోరుకు ఢిల్లీ బౌలింగ్ బేజారైంది. ఓపెనర్ గిల్ (7) స్వల్ప స్కోరుకే అవుటయ్యాడు. కానీ, మరో ఓపెనర్ సుదర్శన్‌తో కలిసి రెండో వికెట్‌కు 60 పరుగులు జోడించిన బట్లర్.. రూథర్‌ఫోర్డ్‌తో కలిసి మూడో వికెట్‌కు 119 పరుగుల భాగస్వామ్యంతో జట్టును గెలుపు బాటలో నిలిపాడు. కానీ, శతకం మాత్రం పూర్తి చేసుకోలేక పోయాడు. రూథర్‌ఫోర్డ్‌ను ముకేశ్ వెనక్కిపంపాడు. చివరి ఓవర్‌లో విజయానికి 10 పరుగులు కావాల్సి ఉండగా.. స్టార్క్ గత మ్యాచ్ తరహాలో మరోసారి మ్యాజిక్ చేస్తాడేమోనని భావించారు. కానీ, 6,4 బాదిన రాహుల్ తెవాటియా (11 నాటౌట్).. మరో 4 బంతులు మిగిలుండగానే జట్టును గెలిపించాడు.కట్టడి చేసిన బౌలర్లు..: ప్రధాన బ్యాటర్లకు శు భారంభాలు దక్కినా.. వాటిని భారీస్కోర్లుగా మలచలేకపోవడం ఢిల్లీని దెబ్బతీసింది. ప్రసిద్ధ్ కృష్ణతో పాటు మిగతా బౌలర్లు సమష్టిగా రాణించడంతో.. ఢిల్లీ 203 పరుగులకు పరిమితమైంది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన క్యాపిటల్స్‌కు ఓపెనర్ అభిషేక్ పోరెల్ (18).. తొలి ఓవర్‌లోనే 16 పరుగులతో దూకుడైన ఆరంభాన్నిచ్చాడు. కానీ, ఆ తర్వాతి ఓవర్‌లోనే అర్షద్ బౌలింగ్‌లో అవుటయ్యాడు. అనంతరం రాహుల్ (28).. ఓపెనర్‌గా వచ్చిన నాయర్‌తో కలిసి రెండో వికెట్‌కు వేగంగా 35 పరుగులు జోడించాడు. అయితే, రాహుల్‌ను కృష్ణ ఎల్బీగా వెనక్కిపంపాడు. మరోవైపు నాయర్ కొన్ని అద్భుత షాట్లతో అలరించినా.. కృష్ణ బౌలింగ్‌లో అవుటయ్యాడు. దీంతో ఢిల్లీ 9 ఓవర్లలో 93/3తో ఇబ్బందుల్లో పడింది. ఈ దశలో అక్షర్, స్టబ్స్ నాలుగో వికెట్‌కు 53 పరుగులు జోడించడంతో.. స్కోరు బోర్డు దూసుకెళ్లింది. అయితే, స్టబ్స్‌ను సిరాజ్ పెవిలియన్ చేర్చాడు. 17వ ఓవర్‌లో అక్షర్, నిగమ్ (0)ను కృష్ణ వరుస బంతుల్లో అవుట్ చేయడంతో.. డెత్ ఓవర్లలో ఢిల్లీ డీలాపడింది. అశుతోష్ చివరి వరకు క్రీజులో ఉన్నా.. గుజరాత్ బౌలర్లు భారీ షాట్లు ఆడకుండా అతడిని కట్టడి చేశారు.స్కోరుబోర్డుఢిల్లీ: పోరెల్ (సి) సిరాజ్ (బి) అర్షద్ 18, కరుణ్ నాయర్ (సి) అర్షద్ (బి) ప్రసిద్ధ్ 31, రాహుల్ (ఎల్బీ) ప్రసిద్ధ్ 28, అక్షర్ (సి) బట్లర్ (బి) ప్రసిద్ధ్ 39, స్టబ్స్ (సి) ప్రసిద్ధ్ (బి) సిరాజ్ 31, అశుతోష్ (సి/సబ్) లోమ్రోర్ (బి) కిశోర్ 37, విప్రజ్ (సి) బట్లర్ (బి) ప్రసిద్ధ్ 0, ఫెరీరా (సి) కిశోర్ (బి) ఇషాంత్ 1, స్టార్క్ (నాటౌట్) 2, కుల్దీప్ (నాటౌట్) 4బీ ఎక్స్‌ట్రాలు: 12బీ మొత్తం: 20 ఓవర్లలో 203/8బీ వికెట్ల పతనం: 1-23, 2-58, 3-93, 4-146, 5-173, 6-173, 7-191, 8-199బీ బౌలింగ్: సిరాజ్ 4-0-47-1, అర్షద్ 4-0-46-1, ప్రసిద్ధ్ కృష్ణ 4-0-41-4, రషీద్ 4-0-38-0, ఇషాంత్ 3-0-19-1, సాయి కిశోర్ 1-0-9-1.గుజరాత్: సాయి సుదర్శన్ (సి) స్టబ్స్ (బి) 204/3బీ వికెట్ల పతనం:

# రాజస్థాన్ రాయల్స్‌కు మరోసారి ఆఖరి ఓవర్‌లోనే భంగపాటు ఎదురైంది

**జైపూర్:** రాజస్థాన్ రాయల్స్‌కు మరోసారి ఆఖరి ఓవర్‌లోనే భంగపాటు ఎదురైంది. గత మ్యాచ్‌లో ఢిల్లీ చేతిలో 9 పరుగులను సాధించలేక సూపర్ ఓవర్‌కు వెళ్లి ఓడగా.. ఈసారీ లఖ్‌నవూపై 9 పరుగులు చేయలేక చతికిలపడింది. ఫలితంగా శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో 2 పరుగుల తేడాతో ఆర్ఆర్ ఓటమి పాలైంది. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్', పేసర్ అవేశ్ ఖాన్ (3/37) చివరి ఓవర్‌లో లఖ్‌నవూను గట్టెక్కించాడు. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన లఖ్‌నవూ 20 ఓవర్లలో 5 వికెట్లకు 180 పరుగులు చేసింది. మార్‌క్రమ్ (66), బదోని (50), సమద్ (30 నాటౌట్) రాణించారు. హసరంగకు రెండు వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో రాజస్థాన్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 178 పరుగులు చేసి ఓడింది. జైస్వాల్ (74) అదరగొట్టగా.. పరాగ్ (39), వైభవ్ (34) ఫర్వాలేదనిపించారు.చివర్లో తడబాటు: ఛేదనలో రాజస్థాన్ ఇన్నింగ్స్ వేగంగా ఆరంభమైంది. ఓపెనర్‌గా వచ్చిన 14 ఏళ్ల వైభవ్ అరంగేట్ర మ్యాచ్‌లో అదుర్స్ అనిపించాడు. తొలి ఓవర్‌లో తానెదుర్కొన్న మొదటి బంతినే



సిక్సర్‌గా మలిచాడు. ఆ వెంటనే అవేశ్ ఓవర్‌లోనూ 6,4తో జోరు చూపాడు. అటు జైస్వాల్ మరింత దూకుడుతో బౌండరీలు రాబట్టడంతో పవర్‌ప్లేలో జట్టు 61 పరుగులు సాధించింది. 31 బంతుల్లో జైస్వాల్ హ్యాట్రిక్ హాఫ్ సెంచరీ పూర్తి చేయగా, మార్‌క్రమ్ ఓవర్‌లో వైభవ్ స్టంపయ్యాడు. దీంతో తొలి వికెట్‌కు 84 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఆ వెంటనే రాణా (8) శార్దూల్‌కు చిక్కాడు. 18వ ఓవర్‌లో జైస్వాల్, పరాగ్‌లను అవేశ్ అవుట్ చేశాడు. ఇక 12 బంతుల్లో 20 రన్స్ కావాల్సిన వేళ కాస్త ఒత్తిడి నెలకొన్నా, హెట్‌మయెర్ (12) రెండు ఫోర్లతో ఆరు బంతుల్లో 9 రన్స్ అవసరమయ్యాయి. కానీ చివరి ఓవర్‌లో హైడ్రామా నెలకొంది. మూడో బంతికి హెట్‌మయెర్‌ను అవుట్ చేసిన అవేశ్ ఆరు పరుగులే ఇవ్వడంతో లఖ్‌నవూ సంబరాల్లో మునిగింది.ఆఖరి ఓవర్‌లో హల్‌చల్: వికెట్ పొడిగా ఉండడంతో టాస్ గెలిచిన లఖ్‌నవూ బ్యాటింగ్ ఎంచుకుంది. మార్‌క్రమ్, బదోని నిలదొక్కుకున్నా ఆశించిన వేగం కనిపించలేదు. కానీ అబ్దుల్ సమద్ పుణ్యమా అని జట్టు సవాల్ విసిరే స్కోరందుకుంది. ఓపెనర్ మార్ష్ (4), పూరన్ (11) పవర్‌ప్లేలోనే వెనుదిరగ్గా.. కెప్టెన్ పంత్ (3) ఊపు గత మ్యాచ్‌కే పరిమితమైంది. స్పిన్నర్ హసరంగ అతడిని ఎనిమిదో ఓవర్‌లో దెబ్బతీశాడు. అయితే 54/3 స్కోరుతో కష్టాల్లో పడిన జట్టుకు ఓపెనర్ మార్‌క్రమ్ అండగా నిలిచాడు. అటు బదోని కూడా అతడికి సహకరించాడు.

# బ్యాంక్ అకౌంట్లో డబ్బులుంటే ఐటీ నోటీసులు వస్తాయా..

నేటి డిజిటల్ బ్యాంకింగ్ యుగంలో, ప్రతి ఒక్కరూ తమ డబ్బును బ్యాంకులో సురక్షితంగా ఉంచుకోవాలని కోరుకుంటారు. ప్రభుత్వాలు పథకాల మొత్తాన్ని నేరుగా బ్యాంక్ అకౌంట్ లోకి పంపిస్తుండడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వారికి కూడా బ్యాంక్ అకౌంట్ ఉండే పరిస్థితి వచ్చింది. ప్రస్తుత నివేదికల ప్రకారం, భారతదేశంలో దాదాపు 80% మంది బ్యాంకింగ్ సేవలను ఉపయోగిస్తున్నారు. మరీ ముఖ్యంగా నరేంద్ర మోదీ ప్రధాని అయిన తర్వాత జన్ ధన్ యోజన వంటి పథకాలతో ప్రతీ ఒక్కరికీ బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి వచ్చాయి.




సేవింగ్స్ బ్యాంక్ ఖాతా అనేది మీ డబ్బును సురక్షితంగా ఉంచుకోవడమే కాకుండా, దానిపై వడ్డీని కూడా పొందే మార్గం. అయితే ఫిక్స్డ్ డిపాజిట్స్ తో పోల్చితే సేవింగ్స్ అకౌంట్ లో తక్కువ వడ్డీ లభిస్తుంది.అయితే సేవింగ్స్ అకౌంట్ కి సంబంధించి కొన్ని నియమాలు ఉన్నాయని మీకు తెలుసా.? సేవింగ్స్ ఖాతాలో ఎంత డబ్బు ఉండొచ్చు.? అసలు నిబంధనలు ఏం చెబుతున్నాయి.? లాంటి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం. సేవింగ్స్ బ్యాంక్ ఖాతాలో మీరు ఎంత డబ్బు అయినా ఉంచవచ్చు. మీకు నచ్చినంత డబ్బును మీ ఖాతాలో జమ చేసుకోవచ్చు. ఇందుకు పరిమితి అంటూ ఏం లేదు. అయితే, పెద్ద మొత్తంలో డబ్బు జమ చేసేటప్పుడు మీరు కొన్ని నియమాలను పాటించాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. బ్యాంక్ ఖాతాలో పెద్ద మొత్తంలో డబ్బు జమ అయితే, ఆదాయపు పన్ను శాఖ దర్యాప్తు చేసే అవకాశాలు ఉంటాయి. కాబట్టి మీరు ఒక ఆర్థిక సంవత్సరంలో మీ సేవింగ్స్ ఖాతాలో ?10 లక్షల కంటే ఎక్కువ జమ చేస్తే, మీరు తెలియజేయాలి. ఈ డబ్బు ఎక్కడి నుండి వచ్చిందో కూడా మీరు స్పష్టం చేయాల్సి ఉంటుది. అంతలోపు అయితే ఎలాంటి వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉండదు. ఒకవేళ ఆదాయపు పన్ను శాఖకు సంతృప్తికరమైన సమాధానం ఇవ్వకపోతే, మీపై చర్య తీసుకునే అవకాశాలు ఉంటాయి. ఈ సమయంలో, ఆదాయపు పన్ను శాఖ 60% వరకు పన్ను, 25% సర్ఛార్జ్ తో పాటు 4% అమ్మకపు పన్నును కూడా వసూలు చేయవచ్చు. దీనితో పాటు జరిమానా కూడా విధించవచ్చు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, సేవింగ్స్ ఖాతాలో పెద్ద మొత్తంలో డబ్బును ఉంచుకోవడం మంచిది కాదు. ఈ డబ్బును పెట్టుబడి పెట్టవచ్చు. మ్యూచువల్ ఫండ్స్, షేర్ మార్కెట్ లేదా బంగారంలో పెట్టుబడి పెట్టొచ్చు. అదే విధంగా రియల్ ఎస్టేట్ వంటి రంగాల్లో కూడా పెట్టుబడులు పెట్టొచ్చు. అయితే ఎలాంటి రిస్క్ తీసుకోకూడదనుకునే వారు బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయడం కూడా సురక్షితమైన ఎంపికగా చెప్పొచ్చు. దీని వలన మీ డబ్బు సురక్షితంగా ఉండటమే కాకుండా, మీరు వడ్డీ రూపంలో మంచి రాబడిని కూడా పొందుతారు.

# కేకేఆర్ చెంతకు అభిషేక్ నాయర్



**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ జట్టు మాజీ సహాయ కోచ్ అభిషేక్ నాయర్ తిరిగి కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టులో చేరాడు. టీమిండియా ఇటీవలి వరుస వైఫల్యాల నేపథ్యంలో సహాయక సిబ్బందిపై బీసీసీఐ ఆగ్రహంగాఉంది. దీంతో నాయర్ సహా పలువురిపై వేటు వేసింది. అలాగే సీనియర్ ఆటగాళ్లతోనూ నాయర్‌కు అంతగా సఖ్యత లేదనే కథనాలు వినిపించాయి. అయితే బీసీసీఐ వేటు వేయడమే ఆలస్యం కేకేఆర్ అభిషేక్‌ను తమ సహాయక బృందంలో చేర్చుకుంది. శనివారమే తను జట్టులో చేరాడు. గతేడాది కోల్‌కతాకు గంభీర్ మెంటార్‌గా ఉన్నప్పుడు నాయర్ అసిస్టెంట్ కోచ్‌గా వ్యవహరించాడు.

## డోపింగ్ ప్రకంపనలు ఏడుగురు అథ్లెట్లు ముగ్గురు కోచ్‌లపై బ్యాన్

డోపింగ్ ఆరోపణలతో ఏడుగురు అథ్లెట్లు, ముగ్గురు కోచ్‌లపై నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ (నాడా) సస్పెన్షన్ వేటు వేసింది. జూనియర్ జాతీయ జట్టు చీఫ్ కోచ్ రమేష్ నాగ్‌పురితోపాటు ఇద్దరు అదనపు కోచ్‌లు కరంవీర్ సింగ్, రాకేష్‌లకు జరిమానా విధించింది నాడా. సస్పెన్షన్‌కు గురైన క్రీడాకారుల్లో పరాస్ సింఘాల్, పూజా రాణి, నలుబోతు



షణ్ముగ శ్రీనివాసులు, చెలిమి ప్రతుష, శుభం మహారా, కిరణ్, జ్యోతి ఉన్నారు.యాంటీ డోపింగ్ సెల్ ఏర్పాటుడోపింగ్ పరీక్షలకు సహకరించలేదనే ఆరోపణలతో ఈ ఏడుగురు క్రీడాకారులను నాడా సస్పెండ్ చేసింది. డోపింగ్ ఆరోపణలపై భారత అథ్లెటిక్స్ సమాఖ్య వేగంగా స్పందించింది. డోపింగ్ ఆరోపణలపై కోచ్‌లు వివరణ ఇవ్వాలని లేని పక్షంలో వారిపై నిషేధం విధిస్తామని హెచ్చరించింది. డోపింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న శిక్షణా కేంద్రాలను పర్యవేక్షించడానికి యాంటీ డోపింగ్ సెల్‌ను కూడా ఏర్పాటు చేసింది నాడా.బ్యాగ్రౌండ్ ఇదే..నాడా సస్పెండ్ చేసిన ఏడు మంది అథ్లెట్లు వాళ్ల కేటగిరీల్లో బాగా సక్సెస్ అయినవారే. 19 ఏళ్ల సింఘాల్ ఖేలో ఇండియా యూత్ ఒలింపిక్స్-2024 గేమ్స్‌లో మెడల్ కొట్టాడు. పురుషుల 2000 మీటర్ల స్టీపుల్‌చేజ్‌లో హరియాణా తరపున బరిలోకి దిగి విజేతగా నిలిచాడు.

## టాస్ నెగ్గిన ఆర్సీబీ.. ఫస్ట్ బ్యాటింగ్ ఎవరిదంటే



పాయింట్స్ టేబుల్‌ను షేక్ చేసే మరో మ్యాచ్ మొదలైపోయింది. తాడోపేడో తేల్చుకునేందుకు బరిలోకి దిగాయి పంజాబ్ కింగ్స్-రాయల్ చాలెంజర్స్ బెంగళూరు. మహారాజా యదవీంద్ర సింగ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికగా ఈ మ్యాచ్ షురూ అయింది. టాస్ నెగ్గిన ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటిదార్ తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు. ప్లేయింగ్ 11లో చేంజెస్ ఇవే..కీలక మ్యాచ్ కావడంతో బెంగళూరు తమ ప్లేయింగ్ ఎలెవన్‌లో 2 కీలక మార్పులు చేసింది. గత మ్యాచ్‌లో ఆడిన బ్యాటింగ్ ఆల్‌రౌండర్ లియామ్ లివింగ్‌స్టన్ స్థానంలో రొమారియో షెఫర్డ్‌ను రీప్లేస్ చేసింది ఆర్సీబీ. మిగతా వారంతా లాస్ట్ మ్యాచ్‌లో ఆడినవారే. పడిక్కల్, రసిఖ్ దార్, భండగే, బేతెల్, స్వప్నిల్‌లో ఒకర్ని ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్‌గా ఎంచుకునే అవకాశం ఉంది. అటు పంజాబ్ కింగ్స్ తుదిజట్టులో ఎలాంటి మార్పులు చేయలేదు. అయ్యర్ సేన ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్‌గా ఎవర్ని ఎంచుకుంటుందో చూడాలి.

## కేవలం రూ.26కే 28 రోజుల వరకు డేటా వాడుకోవచ్చు..




రిలయన్స్ జియో తన వినియోగదారుల కోసం ఎన్నో రకాల రీఛార్జ్ ప్లాన్స్ అందిస్తోంది. అందులో ఎక్కువ వ్యాలిడిటీ, తక్కువ ఖర్చుతో ఉండే ఎన్నో ప్లాన్స్ ఉన్నాయి. ముఖ్యంగా పోటీ టెలికాం కంపెనీలైన ఎయిర్‌టెల్, బీఎస్ఎన్ఎల్, వోడాఫోన్-ఐడియా తదితర కంపెనీలకు పోటీగా ఎప్పటికప్పుడు రీఛార్జ్ ప్లాన్స్ తీసుకొస్తోంది. పోటీ కంపెనీలు ఇవ్వని ఓ సూపర్ రీఛార్జ్ ప్లాన్ ని జియో అందిస్తోంది. ఇది కేవలం రూ.26కే ఏకంగా 28 రోజుల వ్యాలిడిటీని కలిగి ఉంది.రిలయన్స్ జియో 26 రూపాయల ప్లాన్‌లో వినియోగదారులకు హైస్పీడ్ డేటాను అందిస్తుంది. ఇక్కడ గుర్తు పెట్టుకోవాల్సిన విషయం ఏమిటంటే.. ఇది డేటా ప్లాన్. ఇదే ధరతో పోటీ కంపీలైన ఎయిర్ టెల్, బీఎస్ఎన్ఎల్, వోడాఫోన్-ఐడియా కూడా డేటా ప్లాన్స్ అందిస్తున్నాయి. కాని జియో ఇచ్చేంత వ్యాలిడిటీ ఇవ్వడం లేదు. ఈ రీఛార్జ్ ప్లాన్ లో ఇదే ప్రత్యేకత.

## దగ్గర ఎన్ని లక్షల కోట్ల బంగారం ఉందో తెలుసా

శుక్రవారం విడుదల చేసిన డేటా ప్రకారం, గత సంవత్సరంలో కేంద్ర బ్యాంకు బంగారం నిల్వల విలువ మూడు రెట్లు పెరిగింది, ఇది ఈ కాలంలో బంగారం కొనుగోళ్లలో గణనీయమైన పెరుగుదలను ప్రతిబింబిస్తుంది. తాజా డేటా ప్రకారం, ఏప్రిల్ 11తో ముగిసిన వారంలో బంగారం నిల్వల విలువ 11,986 కోట్లు



పెరిగింది. ఆ తేదీ నాటికి, బంగారం నిల్వల మొత్తం విలువ 6,88,496 కోట్లు.పెరుగుతున్న ఆర్థిక, భౌగోళిక రాజకీయ అనిశ్చితి నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు బంగారం కొనుగోళ్లను పెంచుతున్న తరుణంలో ఈ పెరుగుదల వచ్చింది. అస్థిర సమయాల్లో బంగారం సురక్షిత పెట్టుబడిగా పరిగణిస్తారు. దీని ఫలితంగా కేంద్ర బ్యాంకులు తమ నిల్వలకు దీనిని రక్షణాత్మక చర్యగా జోడిస్తున్నాయి.

## ఇకపై నెలలో రెండుసార్లు క్రెడిట్ స్కోర్..



ఇటీవల స్కోర్‌కు సంబంధించిన నియమాల్లో ఆరు ముఖ్యమైన మార్పులను ప్రకటించింది, ఇవి జనవరి త్వరలోనే అమలులోకి వస్తాయి. ఈ కొత్త మార్గదర్శకాల లక్ష్యం క్రెడిట్ రిపోర్టింగ్‌ను మరింత పారదర్శకంగా, కచ్చితమైనదిగా, సులభతరంగా చేయడం. అతి ముఖ్యమైన మార్పులలో ఒకటి క్రెడిట్ స్కోర్ ఇప్పుడు నెలకు రెండుసార్లు నవీకరించబడుతుంది.ప్రతి నెల 15వ తేదీ, నెలాఖరులో ఋణగ్రహీతలు తమ స్కోర్‌లను చెక్ చేసుకోవచ్చు. స్కోరు తక్కువగా ఉంటే క్రెడిట్ స్థాయిని మెరుగుపరచుకునేలా వెంటనే చర్యలు తీసుకోవచ్చు.రుణ గ్రహీతలు ఏదైనా బ్యాంకులో, ఆర్థిక సంస్థలో రుణానికి దరఖాస్తు చేసినప్పుడు కొన్నిసార్లు రుణం ఆమోదం పొందదు. ఆ సంస్థలు ఆ విషయాన్ని నిర్దిష్టంగా చెప్పకుండా రుణం మంజూరు కాలేదు అని మాత్రమే చెబుతుంటాయి. ఇకపై అలా చెల్లదు. రుణ దాతలు రుణం ఎందుకు తిరస్కరణకు తప్పకుండా చెప్పాలి.

# రాజ్ తో పెళ్ళికి రెడీ అవుతున్న సమంత

**తిరుమల, శ్రీకాళహస్తిలో ప్రత్యేక పూజలు..**



కొంతకాలంగా సమంత.. రాజ్ నిడిమోరుతో డేటింగ్ లో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో వీరిద్దరూ జంటగా కూడా కనిపించారు.సమంత నిర్మాతగా యాక్టివ్ అవుతోంది. సమంత తన సొంత బ్యానర్ త్రిలాల మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ లో నిర్మించిన చిత్రం శుభం. ఈ చిత్రం మే 9న రిలీజ్ కి రెడీ అవుతోంది. దీనితో సమంత కూడా ప్రచార కార్యక్రమాలకు రెడీ అవుతున్నారు. సమంత పర్సనల్ లైఫ్ గురించి సోషల్ మీడియాలో ప్రస్తుతం వార్తలు ఎక్కువవుతున్నాయి. నాగ చైతన్యతో విడిపోయాక సమంత సింగిల్ గా ఉంటున్నారు. అయితే కొంతకాలంగా సమంత.. రాజ్ నిడిమోరుతో డేటింగ్ లో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో వీరిద్దరూ జంటగా కూడా కనిపించారు. రాజ్ నిడిమోరు గురించి పరిచయం అవసరం లేదు. ఫ్యామిలీ మ్యాన్ సిరీస్ దర్శకుల్లో రాజ్ ఒకరు. ఫ్యామిలీ మ్యాన్ 2లో సమంత విలన్ గా నటించింది. ఈ వెబ్ సిరీస్ తో సమంతకి పాన్ ఇండియా గుర్తింపు దక్కింది. అదే విధంగా హనీ బనీ వెబ్ సిరీస్ లో కూడా నటించింది. మొదటి మంచి ఫ్రెండ్స్ గా ఉన్న సమంత, రాజ్ కొంతకాలం క్రితం ప్రేమలో పడ్డట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పుడు వీళ్ళిద్దరూ పెళ్ళికి రెడీ అవుతున్నట్లు బలంగా వార్తలు వినిపిస్తున్నాయి. ఈ రూమర్స్ కి బలం చేకూరుస్తూ సమంత, రాజ్ శనివారం రోజు తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం సమంత, రాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలుస్తోంది. అదే విధంగా శ్రీకాళహస్తికి వెళ్లి అక్కడ కూడా ప్రత్యేక పూజలు చేశారట. ఇదంతా తమ పెళ్లి కోసమే అని ప్రచారం జరుగుతోంది. మేలో సమంత, రాజ్ నిడిమోరు పెళ్లి పీటలు ఎక్కబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే సమంత కానీ, రాజ్ కానీ తమ రిలేషన్ ని అఫీషియల్ గా ప్రకటించలేదు. సమంత, రాజ్ తిరుమలని సందర్శించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సమంత.. నాగ చైతన్యతో విడిపోయాక చాలా సమస్యలు ఎదుర్కొంది. మయోసైటిస్ కారణంగా చాలా రోజులు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంది. మరోవైపు నాగ చైతన్యతో విడిపోవడంతో సోషల్ మీడియాలో ట్రోలింగ్ ఎదుర్కొంది. ఇప్పుడు సమంత వస్తున్నాయి.

# ఆర్ఆర్ఆర్ లో రాంచరణ్ సీన్ ని మించేలా జక్కన్న ప్లాన్ 3000 మందితో పడవల్లో మహేష్ బాబు ఫైట్



దర్శకధీరుడు రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు కాంబినేషన్ లో 29 చిత్రం తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రాన్ని రాజమౌళి పాన్ వరల్డ్ చిత్రంగా మలిచే ప్రయత్నం చేస్తున్నారు. ఆర్ఆర్ఆర్ చిత్రంతో ఆస్కార్ సాధించి తెలుగు సినిమా గురించి హాలీవుడ్ వాళ్ళు కూడా మాట్లాడుకునేలా చేసిన జక్కన్న ఈ సారి.. మహేష్ మూవీని హాలీవుడ్ లో కూడా రిలీజ్ చేసే ప్లానింగ్ చేస్తున్నారు. 1000 కోట్ల బడ్జెట్ లో ఈ చిత్రం తెరకెక్కుతోంది. రాజమౌళి ఈ చిత్రం కోసం గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రాని రంగంలోకి దించారు. మలయాళీ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ చిత్రంలో విలన్ గా నటిస్తున్నారు. చాలా పకడ్బందీగా రాజమౌళి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఇప్పటికే చిత్ర యూనిట్ హైదరాబాద్ లో ఒక షెడ్యూల్, ఒరిస్సాలో మరో షెడ్యూల్ షూటింగ్ పూర్తి చేశారు. ఇప్పుడు మళ్ళీ హైదరాబాద్ లో మరో షెడ్యూల్ కి రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. ఈ కొత్త షెడ్యూల్ గురించి మైండ్ బ్లోయింగ్ విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ సన్నివేశంలో నీటిలో సాగే యాక్షన్ సీన్ అని తెలుస్తోంది. ఈ సీన్ లో మహేష్ బాబు, ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ తో పాటు 3 వేల మంది జూనియర్ ఆర్టిస్టులు పాల్గొంటారట. వందలాది బోట్స్ లో 3 వేల మందితో మహేష్ బాబు పోరాటం చేస్తాడని అంటున్నారు. ఊహించుకుంటుంటేనే ఎగ్జైట్మెంట్ పెరిగిపోతోంది. ఈ సీన్ ని రాజమౌళి ఎలా చిత్రీకరిస్తారు అనేది ఆసక్తిగా మారింది. ఆర్ఆర్ఆర్ చిత్రంలో రాంచరణ్ ఎంట్రీ సీన్ కోసం వేలమంది జూనియర్ ఆర్టిస్టులు వర్క్ చేశారు. ఆ సన్నివేశంలో రాంచరణ్ పెర్ఫార్మెన్స్ కి ప్రశంసలు దక్కాయి. అంతకి మించేలా మహేష్ బాబు పోరాటం 3 వేలమందితో ఉండబోతోందా అనే అంచనాలు ఆల్రెడీ మొదలయ్యాయి. దీనికోసం హైదరాబాద్ లో భారీ సెట్ నిర్మిస్తున్నారట. ఈ సన్నివేశంలో విజువల్ ఎఫెక్ట్స్ పాత్ర భారీగా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. ఈ సన్నివేశం చిత్రీకరణ దాదాపు 30 రోజుల పైనే ఉంటుందని అంటున్నారు. అంటే %యూవీదీ% 29 చిత్రంలో ఈ సన్నివేశం ఎంత కీలకం కానుందో అర్థం అవుతోంది. ఈ సన్నివేశం కోసం మహేష్, ప్రియాంక, పృథ్వీరాజ్ ప్రత్యేకంగా శిక్షణ తీసుకుంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. 3 వేలమంది జూనియర్ ఆర్టిస్ట్ లు కూడా సమాచారం.

# తల్లి కాబోతున్న కీర్తి సురేశ్..పెళ్లైన నాలుగు నెలలకే గుడ్ న్యూస్

హీరోయిన్ కీర్తి సురేశ్ ఇటీవల కాలంలో ఎక్కువగా వార్తల్లో నిలుస్తున్నారు.అతి తక్కువ కాలంలోనే స్టార్ హీరోయిన్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు కీర్తి సురేశ్. తెలుగు, తమిళ భాషల్లో టాప్ హీరోల సరసన నటిస్తూ స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలుగుతున్నారామె. ముఖ్యంగా 'మహానటి' సినిమాతో కీర్తి సురేశ్ క్రేజ్ ఒక్కసారిగా మారిపోయింది. ఈ సినిమాలో కీర్తి సురేశ్ నటనకు విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు దక్కాయి.కీర్తి సురేశ్ ఎలాంటి పాత్రనైనా అవలీలగా పోషించగలదనే గుర్తింపు దక్కించుకున్నారు.ఇటీవల కాలంలో కీర్తి సురేశ్‌కు పెద్దగా హిట్లు లేకపోయినప్పటికీ బాగానే కెరీర్‌ను ముందుకు సాగిస్తున్నారు. గతంలో కీర్తి సురేశ్ ఎలాంటి ఎక్స్‌పోజింగ్ , రొమాంటిక్ సీన్స్ చేయలేదు. స్టార్ హీరోయిన్‌గా మెలగాలంటే దానికి టాలెంట్, అదృష్టం కలిసి ఉంటే చాలని చెప్పిన కీర్తి సురేశ్ తనకంటూ ఒక మంచి స్థానాన్ని క్రియేట్ చేసుకుంది.నేటి తరంలో పద్దతిగా కనిపిస్తే అవకాశాలు రావని గ్రహించిన కీర్తి సురేశ్, ఈ రూల్స్‌ను బ్రేక్ చేస్తోంది. ఈ ముద్దుగుమ్మ రొమాంటిక్ సీన్స్ చేయడానికి సైతం గ్రీన్ సిగ్నల్ ఇస్తోంది. ఇక గతేడాది బాలీవుడ్ ఎంట్రీ కూడా ఇచ్చింది.కీర్తి సురేశ్ బాలీవుడ్ హీరో వరుణ్ ధావన్‌తో 'బేబీ జాన్" అనే హిందీ సినిమాలో హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమాలో ఓ రేంజ్‌లో అందాలను ఆరబోసింది. అయినప్పటికీ బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా ఫ్లాప్‌గా నిలిచింది. ఇక గతేడాది కీర్తి సురేశ్ పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. 15 ఏళ్ల తన ప్రేమను పరిచయం చేస్తూ మహానటి సర్ ప్రైజ్ ఇచ్చింది.కాలేజ్ డేస్ నుంచే లవ్ స్టోరీ నడిపించిన కీర్తి తాను సినిమాల్లోకి వచ్చి స్టార్ హీరోయిన్ అయినా కూడా ఆ ప్రేమను కొనసాగించింది. తమ ప్రేమను పెళ్లిగా మార్చుకుంది కీర్తి సురేశ్. తన ప్రియుడు ఆంటోనినే కీర్తి సురేశ్ వివాహం చేసుకుంది. పెళ్లి తర్వాత కీర్తి ఫుల్ జోష్‌లో కనిపిస్తోంది. వరుస సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా మారింది. ఇదే సమయంలో సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన అప్డేట్స్ ఇస్తుంటుంది.పెళ్లి తర్వాత వరుస ఫొటో షూట్స్‌తో మతి పోగొడుతోంది. అయితే కీర్తి సురేశ్ తాజాగా షేర్ చేసిన ఫొటోషూట్ ఆమె పొట్ట దగ్గర కాస్తా ఎత్తుగా కనిపించింది. దీంతో ఆమె గర్భవతి అయిందంటూ కామెంట్స్ చేస్తున్నారు.దీంతో ఈ ముద్దుగుమ్మ ప్రెగ్నెంటా ఏంటీ అని కొందరు కామెంట్స్ చేస్తుంటే ,చెబుతున్నారు.




# అమీర్-పావని వివాహం విషాదం నుంచి బయటపడి రెండో పెళ్లి చేసుకున్న బుల్లితెర నటి



అమీర్ పావని రెడ్డి వివాహం : బిగ్ బాస్ షో ద్వారా చాలా జంటలు ఏర్పడినా, ఆ ప్రేమలు అన్నీ పెళ్లి వరకు వెళ్ళలేదు. మొదటి సీజన్ నుండి ఈ ట్రెండ్ కొనసాగుతున్న తరుణంలో, బిగ్ బాస్ షో 5వ సీజన్‌లో పోటీదారులుగా పాల్గొన్న అమీర్, పావని రెడ్డి ఇప్పుడు పెళ్లి పీటలెక్కారు. వీరిద్దరి వివాహం నేడు ఘనంగా జరిగింది. ఈ వివాహానికి బిగ్ బాస్ ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.పావని విజయ్ టీవీలో రెట్టైవాల్ కురువి వంటి అనేక సీరియళ్లలో నటించారు. సీరియల్‌లో పావని నటన చూసి ఇంప్రెస్ అయిన అమీర్, క్రమంగా ఆమె అభిమానిగా మారిపోయాడు. ఇది కాకుండా విజయ్ టీవీలో డాన్స్ మాస్టర్‌గా పనిచేస్తున్న అమీర్‌కు బిగ్ బాస్ సీజన్ 5 షోలో వైల్డ్ కార్డ్ ఎంట్రీగా వెళ్లే అవకాశం లభించింది. ఆ అవకాశాన్ని ఉపయోగించుకుని లోపలికి వెళ్ళిన అమీర్, అక్కడ పావనికి తన ప్రేమను వ్యక్తం చేశాడు.పావని కన్నీటి కథపావనికి ఇదివరకే వివాహం అయ్యింది. ఆమె తెలుగు సీరియల్‌లో నటించినప్పుడు ప్రదీప్ అనే వ్యక్తిని ప్రేమించి 2017లో అతడిని వివాహం చేసుకుంది. ఈ జంటకు పెళ్లైన కొన్ని నెలల్లోనే ప్రదీప్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ షాక్ నుండి కోలుకోలేక మానసిక ఒత్తిడికి గురయ్యారు పావని. దాని నుండి బయటపడటానికి క్రమంగా షోలలో పాల్గొనడం ప్రారంభించారు. అలా ఆమె పాల్గొన్నదే బిగ్ బాస్ షో.అమీర్‌కి నో చెప్పిన పావనిఅమీర్ ప్రేమను వ్యక్తం చేసినా, పావని అతని ప్రేమకు అంగీకరించలేదు. మొదటి ప్రియుడు ఆత్మహత్య చేసుకున్నందున పెళ్లి వద్దనే నిర్ణయంలో ఉన్నారు పావని. అందువల్ల బిగ్ బాస్ షో ముగిసే వరకు అమీర్ ప్రేమను పావని అంగీకరించలేదు. ఆ తర్వాత ఇద్దరూ జంటగా బిగ్ బాస్ జంటల షోలో పాల్గొన్నారు. ఆ షోలో టైటిల్ కూడా గెలుచుకున్నారు. ఆ తర్వాతే అమీర్ ప్రేమకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు పావని.ప్రేమకు ఓకే చెప్పిన పావనిని పెళ్లి కోసం దాదాపు 3 ఏళ్లు వేచి ఉండమన్నారట అమీర్. అప్పటి వరకు ఇద్దరూ లివింగ్ టుగెదర్‌గా జీవించారు. గత ఏడాదే ఇద్దరూ పెళ్లి చేసుకుంటారని భావించినప్పటికీ, ఈ ఏడాది ఇద్దరూ పెళ్లి తేదీని ప్రకటించారు. ఏప్రిల్ నెలలో పావనిని పెళ్లి చేసుకోబోతున్నట్లు అమీర్ ప్రకటించారు.అమీర్ – పావని వివాహంఅమీర్ – పావని జంట వివాహం నేడు ఘనంగా జరిగింది. అమీర్ ముస్లిం అయినప్పటికీ హిందూ సంప్రదాయం ప్రకారం తాళి కట్టి పావనిని భార్యగా స్వీకరించారు.

# సౌత్ సినిమాలో అక్కడ జూమ్ చేసి చూపిస్తారు, స్టార్ హీరోయిన్ ఆవేదన



నటి మాళవిక మోహన్ హిందీ, కన్నడతో సహా పలు భాషల్లో నటించారు. కన్నడలో 'నాను మత్తు వరలక్ష్మి' సినిమాలో నటించారు. తెలుగు, తమిళం, మలయాళంలో కూడా సినిమాలు చేశారు. ముంబైలో పుట్టి పెరిగిన మాళవిక మోహన్, దక్షిణ భారతంలోనే ఎక్కువ అవకాశాలు పొందారు. తన తొలినాళ్ల అనుభవాలను గుర్తుచేసుకున్నారు.హౌటర్‌ఫ్లై ఇంటర్వ్యూలో మాళవిక మోహన్ దక్షిణ భారత సినిమా దర్శక నిర్మాతల ఆసక్తి గురించి మాట్లాడారు. నాభిపై దృష్టి పెడతారని చెప్పారు.నాభిని జూమ్ చేసి చూపిస్తారని, క్లోజప్ షాట్‌లు తీస్తారని, మాళవిక మోహన్ చెప్పారు.

# కోరుకున్న కారు నెంబరు కోసం బాలయ్య పెట్టిన ఖర్చు ఎంతో తెలుసా



ఏపీ టీడీపీ ఎమ్మెల్యే , నటసింహం నందమూరి బాలకృష్ణ అంటేనే రికార్డులు. చరిత్ర రాయాలన్నా.. తిరగరాయాలన్నా బాలయ్యకే చెందుతుంది. అటు సినిమాలైనా, రాజకీయాలైనా, రియాల్టీ షోలైనా బాలయ్య మార్క్ కచ్చితంగా ఉంటుంది. ఏ రంగమైన తనదైన శైలిలో దూసుకెళ్తున్నారు బాలయ్య. తాజాగా తాను కోరుకున్న కారు నెంబర్ కోసం రికార్డు స్థాయిలో డబ్బు ఖర్చు పెట్టారు.

నందమూరి బాలకృష్ణ టీజీ09 ఎఫ్0001 ఫ్యాన్సీ నంబర్ కోసం రికార్డు ధరను బిడ్ చేశారు. తనకు కావాల్సిన '0001' నంబర్ కోసం ఏకంగా రూ.7.75 లక్షలు ఖర్చుచేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. దీంతో ఫ్యాన్సీ నంబర్ల వేలంలో తెలంగాణ రవాణా శాఖకు ఒకే రోజున రూ.37.15 లక్షల మొత్తం లభించింది. అది కూడా ఖైరతాబాద్ జోన్ పరిధిలో కావటం విశేషం. ఇక టీజీ09 ఎఫ్ 0009 నంబరును కమలాలయ హైసాఫ్ట్ సంస్థ సొంతం చేసుకుంది. ఎఫ్ 0005 నంబరును జెట్టి ఇన్ ఫ్రా ప్రాజెక్ట్స్ రూ.1,49,999 ఖర్చు చేసింది. బాలయ్య ఈ ఫ్యాన్సీ నెంబర్ కోసం ఏకంగా రూ.7.75 లక్షలు ఖర్చు చేసిన విషయం సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో అభిమానులు రకరకాల కామెంట్స్ చేస్తున్నారు. మా బాలయ్య కోరుకున్నది దక్కేంత వరకూ ఎక్కడివరకైనా వెళ్తాడని బాలయ్య శైలిలో డైలాగ్స్ చెబుతున్నారు. అయితే.. గతంలో జూనియర్ ఎన్టీఆర్ 9999 నెంబర్ కోసం.. ఏకంగా రూ. 17 లక్షలు చెల్లించారట.ఇక నందమూరి బాలకృష్ణ వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం ఆయన 'అఖండ 2 – తాండవం' సినిమా చేస్తున్నారు. ఈ మూవీని క్రేజీ డైరెక్టర్ బోయపాటి శ్రీను అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. బ్లాక్ బస్టర్ గా నిలిచిన అఖండకు సీక్వెల్ గా ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ఈ సినిమాలో బాలీవుడ్ హీరోయిన్ విద్యా బాలన్ ఓ కీలక పాత్రలో నటిస్తున్నట్లు సమాచారం. ఈ చిత్రానికి తమన్ మ్యూజిక్ ఇస్తున్నారు. మరోవైపు గోపిచంద్ మలినేని డైరెక్షన్ లోనూ బాలయ్య ఓ సినిమా చేయనున్నట్లు సమాచారం.

# ఐశ్వర్య రాయ్ సల్మాన్ ఖాన్ సీక్రేట్ గా పెళ్లి చేసుకున్నారా సంచలన వార్త వెనుక నిజం ఏంటి



ఐశ్వర్య, సల్మాన్ ల ప్రేమాయణం అప్పట్లో టాక్ ఆఫ్ ది టౌన్ అయ్యింది.. దాదాపు మూడేళ్ళు నడిచిన ఈ ప్రేమకథ చివరికి విఫలమైంది. వీరు ఎందుకు విడిపోయారో ఎవరికి తెలియదు. సల్మాన్ తో ప్రేమాయణం సాగిస్తున్న సమయంలోనే ఐశ్వర్య ఇస్లాం మతం స్వీకరించి సల్మాన్ ని రహస్యంగా వివాహం చేసుకుందనే వార్తలు షాక్ కు గురిచేశాయి.నిఖా వార్తల తర్వాత ముంబైలో ఇద్దరూ కలిసి కనిపించడం, న్యూయార్క్ హనీమూన్ నుంచి తిరిగి వచ్చారనే వార్తలు మరింత సంచలనం రేపాయి. ఐశ్వర్య తల్లిదండ్రులకు ఈ సంబంధం ఇష్టం లేదని. దాంతో గొడవలు జరిగినట్టు రూమర్లు వైరల్ అయ్యాయి.ఇక తన సీక్రెట్ పెళ్లి వార్తలపై స్పందించిన ఐశ్వర్య, నిఖా వార్తలను ఖండించింది. ఇలాంటిదేదైనా జరిగితే ఇండస్ట్రీ అంతా తెలుసుకునేదని చెప్పింది. అవన్నీ గాలివార్తలంటూ కొట్టిపారేసింది. వివాహం లాంటి విషయాన్ని దాచాల్సిన అవసరం లేదని, అలా జరిగితే తానే స్వయంగా ప్రకటిస్తానని, ప్రస్తుతం తన తల్లి అనారోగ్యంతో బాధపడుతున్నందున పెళ్లి గురించి ఆలోచించడం లేదని గతంలో ఐశ్వర్య స్పష్టం చేసింది.1999లో విడుదలైన 'హమ్ దిల్ దే చుకే సనమ్' సినిమా సెట్స్ లో ఐశ్వర్య, సల్మాన్ ల ప్రేమ చిగురించింది. 2002లో వీరిద్దరూ విడిపోయారు. తర్వాత ఐశ్వర్య, వివేక్ ఒబెరాయ్ తో కొంతకాలం ప్రేమలో మునిగింది.చివరికి 2007 ఏప్రిల్ 20న అభిషేక్ బచ్చన్ ని ఐశ్వర్య రాయ్ వివాహం చేసుకుంది.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com